సంపుటి 3, సంచిక 1

జూలై 1-15, 2022

ఉచిత పంపిణీ కోసం

# న్యూ ఇండియా సమాచార్

@NISPIBINDIA ని అనుసరించండి



# నైపుణ్య భారత్ సామర్థ్య భారత్

మన దేశం స్వయం-సమృద్ధం కావడానికి నవోదయం, నవ సంపద

# డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ

## "ఒకే జాతి, ఒకే చట్టం, ఒకే దేశాధినేత, ఒకే చిహ్నం" సూత్రానికి ఆద్యుడు

**జులై 6వ తేదీన డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ 122వ జయంతి సందర్భంగా హృదయ పూర్వక నివాళి**

**డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ భారతీయ జన సంఘ్ వ్యవస్థాపక సభ్యుల్లో ఒకరు. జమ్ము-కశ్మీర్ లో 370వ అధికరణం అమలును వ్యతిరేకించిన ప్రముఖుడు. ఆయన యావత్ జీవితాన్ని భారతదేశ ఐక్యత, సమగ్రత, పురోగతికే అంకితం చేశారు. తన ఉన్నత ఆదర్శాల ద్వారా దేశంలోని కోట్లాది మంది ప్రజల్లో స్ఫూర్తిని నింపారు. అంతే కాదు, గొప్ప పండితుడు, మేథావిగా చెరగని ముద్ర వదిలారు. జీవితం అంతా జాతి నిర్మాణం కోసం అవిశ్రాంతంగా కృషి చేశారు.**

"భారతదేశ గొప్పతనం రాజకీయ వ్యవస్థ, సైనిక శక్తిపై లేదు. ప్రపంచాన్ని నడిపించే అతీత శక్తిపై విశ్వాసం, ఆధ్యాత్మిక ఔన్నత్యం; సత్యం, ఆత్మగౌరవ ఆదర్శాలు, బాధల్లో ఉన్న మానవాళికి సేవలోనే ఇమిడి ఉంది.

– డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ



"డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ జయంతి సందర్భంగా ఆయనకు శిరసు వంచి అభివాదం చేస్తున్నాను. అంకితభావం గల దేశ భక్తుడు. భారతదేశ అభివృద్ధికి అసాధారణ కృషి చేశారు. భారతదేశ ఐక్యతను పెంచేందుకు సాహసోపేతంగా ప్రయత్నించారు. ఆయన ఆలోచనలు, ఆదర్శాలు దేశంలోని కోట్లాది మంది ప్రజలకు బలం అందిస్తాయి.

**- నరేంద్ర మోదీ, ప్రధానమంత్రి**

# న్యూ ఇండియా సమాచార్

సంపుటి 3, సంచిక 01 జూన్ 01-15, 2022

సంపాదకుడు
జైదీప్ భట్నాగర్,
ప్రిన్సిపల్ డైరెక్టర్ జనరల్,
పత్రికా సమాచార కార్యాలయం,
న్యూఢిల్లీ

సీనియర్ కన్సల్టింగ్ ఎడిటర్
సంతోష్ కుమార్

సీనియర్ అసిస్టెంట్ కన్సల్టింగ్ ఎడిటర్
విభార్ శర్మ

అసిస్టెంట్ కన్సల్టింగ్ ఎడిటర్
చందన్ కుమార్ చౌదరి
అఖిలేష్ కుమార్

లాంగ్వేజ్ ఎడిటర్లు
సుమిత్ కుమార్ (ఇంగ్లీష్),
జయ్ ప్రకాశ్ గుప్తా (ఇంగ్లీష్)
అనిల్ పటేల్ (గుజరాతీ)
నదీమ్ అహ్మద్ (ఉర్దూ),
పౌలమి రక్షిత్ (బెంగాలీ)
హరిహర్ పాండా (ఒడియా)

సీనియర్ డిజైనర్
శ్యామ్ శంకర్ తివారి
రవీంద్ర కుమార్ శర్మ

డిజైనర్స్
దివ్యా తల్వార్, అభయ్ గుప్తా




13 భాషల్లో అందుబాటులో ఉన్న
న్యూ ఇండియా సమాచార్ చదవడానికి
ఈ కింది లింక్ క్లిక్ చేయండి
https://newindiasamachar.pib.gov.in/news.aspx

న్యూ ఇండియా సమాచార్ పాత
సంచికలను చదవడానికి ఈ కింది లింక్
క్లిక్ చేయండి:
https://newindiasamachar.pib.gov.in/archive.aspx

Follow @NISPIBIndia on Twitter for regular updates on 'New India Samachar'

# లోపలి పేజీల్లో

## నైపుణ్య అభివృద్ధి కేంద్రంగా ఎదుగుతున్న భారతదేశం



**కవర్ పేజీ కథనం** | నైపుణ్యాభివృద్ధి ఉపాధికి కొత్త మంత్రంగా మారింది. తద్వారా భారత యువత జాతి అభివృద్ధి, పురోగతికి తమంత తాముగా ద్వారాలు తెరుస్తున్నారు. 14-25

"మా అమ్మ జీవిత యానం గురించి చెప్పాలంటే యావత్ భారతదేశానికి చెందిన మాతృశక్తి అకుంఠిత దీక్ష, త్యాగాలు, సేవలే ప్రస్తావించాలి". | 45-56



భిన్నత్వంలో ఏకత్వం మంత్రం ద్వారానే భారతదేశం స్వాతంత్ర్యం సాధించింది.

'ఆజాదీ కా అమృత్ మహోత్సవ్' సిరీస్ లో భాగంగా ఈ సంచికలో సుమంత్ మెహతా, సుశీలా చెయిన్ త్రెహాన్, అమరేంద్ర నాథ్ ఛటర్జీ, అలేఖ్ పాత్రా జీవిత చరిత్రలు చదవండి. | 41-44

## డిజిటల్ ఇండియా

స్వయం-సమృద్ధి దిశగా భారత సంకల్ప చిహ్నం

గత 7 సంవత్సరాలుగా టెక్నాలజీ ద్వారా పారదర్శకత, ఇన్నోవేషన్ డిజిటల్ ఇండియాకు ప్రోత్సాహంగా నిలిచాయి. | 34-36

## సంక్షిప్త వార్తలు | 4-5


**విక్రమ్ బాత్రా: కార్గిల్ సింహం**
కెప్టెన్ విక్రమ్ బాత్రా కార్గిల్ యుద్ధ కథ | 6

**రాజ్యాంగం, సంస్కారం మేలి కలయిక**
తన పూర్వీకుల గ్రామంలో ప్రధానమంత్రి శ్రీ మోదీకి అభివాదం చేసి ఆహ్వానిస్తున్న రాష్ట్రపతి |7-9

**కొత్తం సంకల్పాలు, కొత్త ఆకాంక్షలు**
యుపి ఇన్వెస్టర్ సదస్సు 3.0 | 10

**అంతరిక్ష రంగంలో భారీ విజేతగా ప్రైవేటు రంగం పాత్ర**
గుజరాత్ ను సందర్శించనున్న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ | 11-13

**పర్యావరణ పరిరక్షణ: ఒక ఉదాహరణగా ఎదుగుతున్న భారతదేశం** | 26-27

**రుణాలు పొందేందుకు సింగిల్ విండో**
జన్ సమర్థ్ పోర్టల్ | 28

**ప్రపంచ బయోటెక్ హబ్ గా మారాలన్న భారత లక్ష్యం**
బయోటెక్ స్టార్ట్-అప్ ఎక్స్ పో-2022లో ప్రధానమంత్రి ప్రసంగం | 29

**చేయి చేయి కలిపి సాగుతున్న అభివృద్ధి, వారసత్వ సంపద**
శ్రీశాంత్ తుకారాం మహరాజ్ రాతి దేవాలయం ప్రారంభం | 30–31

**రక్షణ రంగంలో కొత్త ఉపాధి అవకాశాలకు "అగ్నిపథ్"**
మంత్రిమండలి సమావేశంలో కీలక నిర్ణయం | 32-33

**'ఒకే జాతి, ఒకే పన్ను'**
5 సంవత్సరాలు పూర్తి చేసుకున్న 'వస్తు సేవల పన్ను' | 37-38

**మానవతా దూతలు**
డాక్టర్స్ డే సందర్భంగా "జీవిత రక్షకులకు" అభివాదం | 39-40



**ప్రచురణ, ముద్రణ సత్యేంద్ర ప్రకాష్,** ప్రిన్సిపల్ డైరెక్టర్ జనరల్, బిఒసి బ్యూరో ఆఫ్ ఔట్ రీచ్ & కమ్యూనికేషన్ తరఫున **ముద్రణ** ఇన్ఫినిటీ అడ్వర్టైజింగ్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్, ఎఫ్‌బీడీ–వన్ కార్పొరేట్ పార్క్, 10వ ఫ్లోర్, న్యూఢిల్లీ–ఫరిదాబాద్ బోర్డర్, ఎన్‌హెచ్–1, ఫరిదాబాద్–121003.

**కమ్యూనికేషన్ చిరునామా, ఈ–మెయిల్ :** రూమ్ నెంబర్ –278, బ్యూరో ఆఫ్ ఔట్ రీచ్ & కమ్యూనికేషన్, 2వ ఫ్లోర్, సూచనా భవన్, న్యూఢిల్లీ-110003 response-nis@pib.gov.in, **ఆర్ఎన్ఐ దరఖాస్తు నంబర్ :** DELTEL/2020/78829

# సంపాదకీయం

నమస్కారం,

మహాభారతంలోని ఒక శ్లోకం ఇలా అంటోంది.

విశ్వకర్మ నమస్తేస్తు, విశ్వాత్మా విశ్వ సంభవః||

'ప్రపంచంలో ప్రతి ఒక్కటీ సుసాధ్యం చేసే వాడైన విశ్వకర్మకు నమస్కారం' అని దాని భావం. నైపుణ్యాలు లేనిదే సమాజ మనుగడ అసాధ్యం కావడం వల్లనే ఆయనను విశ్వకర్మ అని పిలిచారు. కాని, మన సామాజిక విద్యా వ్యవస్థలో ఈ నైపుణ్యాల అభివృద్ధి క్రమంగా బలహీనపడుతూ రావడం దురదృష్టకరం. దాని సారాన్ని గుర్తించిన ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ 2014 నుంచి 'స్వయం-సమృద్ధ భారత్' కలతో ముందుకు సాగుతున్నారు. అది నేడు ప్రతీ ఒక్క భారతీయుని సంకల్పం అయింది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ విజనరీ సారథ్యంలో ప్రారంభమైన 'కౌశల్ భారత్' కార్యక్రమం దేశ యువతను సమర్థవంతం, సాధికారం చేస్తోంది. ఉద్యోగార్థులు ఉపాధి కల్పనాపరులుగా మారేందుకు ప్రోత్సహిస్తోంది.

ఆ ఫలితంగానే భారతదేశం మహమ్మారి విజృంభణ సమయంలో కూడా ప్రపంచంలోని ఏ ఇతర దేశం కన్నా దీటుగా దాన్ని ఎదుర్కొనగలిగింది. సత్పరిపాలనకు కేంద్ర ప్రభుత్వం టెక్నాలజీని మూలస్తంభం చేసుకుంది. నైపుణ్యాలు, నైపుణ్యాల పునరుద్ధరణ, నైపుణ్యాల ఉత్తేజం మంత్రం ఈ టెక్నాలజీ యుగానికి అత్యంత కీలకంగా మారింది. అలాగే కౌశల్ భారత్ కార్యక్రమం గత ఏడు సంవత్సరాల కాలంలో కోట్లాది మంది యువకులకు కొత్త ఉపాధి అవకాశాలు కల్పించి బాబా సాహెబ్ అంబేద్కర్ కలలు సాకారం చేస్తోంది.

ప్రతీ ప్రతికూలతను అవకాశంగా మార్చుకోగల మానవ వనరుల బలంతోనే నేడు ప్రపంచంలో భారతదేశం మారుతోంది, భారతదేశం పలుకుబడి మారుతోంది. దాని ఫలితంగానే భారతదేశం నేడు ప్రపంచంలో నైపుణ్యాభివృద్ధి కేంద్రంగా పరివర్తన చెందుతోంది. కౌశల్ భారత్ కార్యక్రమం ప్రారంభమై 7 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా ఆ కార్యక్రమం పూర్తి ప్రయాణాన్ని ఈ సంచికలోని ముఖపత్ర కథనం ఆవిష్కరిస్తోంది.


అలాగే గత 5 సంవత్సరాల కాలంలో జి.ఎస్.టి పురోగతి, డిజిటల్ ఇండియా 7 సంవత్సరాల పరిపూర్ణత, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ.. రాష్ట్రపతి పూర్వీకుల గ్రామం పరౌంఖ్ సందర్శన కథనాలు కూడా ఈ సంచికలో చోటు చేసుకున్నాయి. వ్యక్తిత్వ విభాగంలో విక్రమ్ బాత్రాకు చెందిన స్ఫూర్తిదాయకమైన కథ, రక్షణ రంగంలో నియామకాలకు ద్వారాలు తెరుస్తూ కేంద్ర మంత్రి మండలి ఆమోదించిన కొత్త విధానం, అమృత్ మహోత్సవ్, కోవిడ్ పై పోరాటం, ప్రధానమంత్రి ప్రజలకు బహుమతిగా అందించిన పలు అభివృద్ధి పథకాల గురించిన వార్తలు కూడా ఇందులో ఉన్నాయి.

**హిందీ, ఇంగ్లీషు సహా 11 భాషల్లో పత్రికను చదవండి/డౌన్ లోడ్ చేసుకోండి.**

**https://newindiasamachar.pib.gov.in/**

**(జైదీప్ భట్నాగర్)**

# మెయిల్ బాక్స్




జూన్ కొత్త సంచిక (1-15) ముఖపత్ర కథనం ఎంపిక చేసిన 14 రంగాల్లోని విభిన్న పథకాలు భారతదేశ పురోగతికి ఏ విధంగా ఉత్తేజం కల్పించాయన్నది వివరించాయి. స్వామి నారాయణ్ వర్గం వ్యవస్థాపకుడు సహజానంద స్వామి కథ ఈ సంచికలో ప్రధాన ఆకర్షణ.

**చంద్రకాంత ప్రధాన్**
**chandrakantapradhan2014@gmail.com**

గత 8 సంవత్సరాల కాలంలో నరేంద్ర మోదీజీ సారథ్యంలోని కేంద్ర ప్రభుత్వం జాతి ప్రయోజనాలు దృష్టిలో ఉంచుకుని పలు చారిత్రక నిర్ణయాలు తీసుకుంది. వాటి ప్రభావంతో భారతదేశం ఇప్పుడు రికార్డు వేగంతో పేదరికాన్ని నిర్మూలిస్తూ అభివృద్ధిలో కొత్త శిఖరాలు అధిరోహిస్తోంది. న్యూ ఇండియా సమాచార్ సంపాదక వర్గం జూన్ 1-15 సంచికలో ముఖపత్ర కథనంగాను, ఇతర వ్యాసాల ద్వారాను ఈ పత్రికను అందంగా తీర్చిదిద్దింది. వారి అవిశ్రాంత కృషికి అభినందనలు.

**సి.హెచ్. శక్తిసింగ్, అడ్వకేట్, కర్నాల్.**
**shaktisinghadv@gmail.com**

ఇటీవల నేను మీ పత్రిక చూశాను. అది నిజంగా చాలా మంచి పత్రిక. ఇంత అద్భుతమైన పత్రిక తెస్తున్నందుకు మీ అందరికీ అభినందనలు. మీ ప్రతిక అత్యంత సమాచారవంతంగాను, +10 (11, 12 తరగతులు) విద్యార్థులకు అత్యంత ఉపయోగకరంగాను ఉన్నట్టు నేను గమనించాను.

**జస్వంత్. ఎస్. ప్రసాద్**
**jaswantshepherrdprasad@gmail.com**

న్యూ ఇండియా సమాచార్ అసలైన జర్నలిజంకు పునాది. మన ప్రభుత్వం చేస్తున్న అద్భుతమైన పనుల గురించి సవివరంగా అందచేస్తోంది. గత కొద్ది సంవత్సరాలు భారతదేశ చరిత్రలో అత్యంత అసాధారణమైనవి అన్నది వాస్తవం.

**విక్రమ్ అరోరా**
**theonlyvikramarora@gmail.com**

ఎన్ఐఎస్ పక్ష ప్రతిక జూన్ 1-15 సంచికను నేను చదివాను. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దేశ పురోగతికి అద్భుతంగా కృషి చేశారని నాకు అర్థం అయింది. అన్ని అభివృద్ధి పనులు ఆయన వ్యక్తిగతంగా పర్యవేక్షిస్తున్నారు.

**ఎం.పి. చంద్రశేఖర్**
**chandrasekar@mookambikainfo.com**

**@NISPIBIndia** అనుసరించండి


**ఉత్తర ప్రత్యుత్తరాల చిరునామా: రూమ్ నంబర్-278, బ్యూరో ఆఫ్ ఔట్ రీచ్ అండ్ కమ్యూనికేషన్, సెకండ్ ఫ్లోర్, సూచనా భవన్, న్యూఢిల్లీ - 110003**
**e-mail Address: response-nis@pib.gov.in**



## గిన్నిస్ ప్రపంచ రికార్డు: 105 గంటల్లో 75 కిలో మీటర్ల జాతీయ రహదారి నిర్మించిన ఎన్.హెచ్.ఎ.ఐ

“మేం పట్టణాలు, గ్రామాలను అనుసంధానం చేస్తూ కేవలం రోడ్లు, వంతెనలు మాత్రమే నిర్మించము. ఆకాంక్షలతో విజయం, ఆశావాదంతో అవకాశం, ఆశతో ఆనందం కూడా అందిస్తాం” అన్న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ విశ్వాసాన్ని మరింత ముందుకు నడిపిస్తూ భారత జాతీయ రహదారుల సంస్థ (ఎన్.హెచ్.ఏ.ఐ) ప్రపంచంలోనే తొలిసారిగా ఒక విశేషమైన ఘనత సాధించింది. అమరావతి నుంచి అకోలాకు 75 కిలోమీటర్ల నిడివి గల ఒక లేన్ రహదారి నిర్మాణాన్ని 105 గంటల 33 నిముషాల్లో బిటుమిన్ మిశ్రమ కాంక్రీట్ తో పూర్తి చేసి గిన్నిస్ ప్రపంచ రికార్డుల పుస్తకంలో స్థానం సంపాదించుకుంది. జాతీయ రహదారి-53లో భాగంగా అమరావతి-అకోలా మధ్యన ఈ రోడ్డు విస్తరించి ఉంది. కోల్ కతా, రాయపూర్, నాగపూర్, సూరత్ వంటి పెద్ద నగరాలను కలిపే కీలకమైన ఈస్ట్-వెస్ట్ కారిడార్ అది. కన్సల్టింగ్ బృందం సభ్యులు సహా 720 మంది ఈ రోడ్డు నిర్మాణంలో భాగస్వాములయ్యారు. ఈ 75 కిలోమీటర్ల నిడివి గల ఈ బిటుమిన్ మిశ్రమంతో కూడిన కాంక్రీట్ రోడ్డులో 37.5 కిలోమీటర్లు టూ-లేన్ రోడ్డు కూడా ఉంది. జూన్ 3వ తేదీ ఉదయం 7 గంటలకు ప్రారంభమైన ఈ రోడ్డు నిర్మాణం జూన్ 7వ తేదీ సాయంత్రం 5 గంటలకు పూర్తయింది. గతంలో బిటుమిన్ మిశ్రమంతో కూడిన కాంక్రీట్ రోడ్డు నిర్మాణంలో ప్రపంచ రికార్డు 2019 ఫిబ్రవరిలో ఖతర్ లోని దోహా పేరిట ఉంది. అక్కడ 25.275 కిలోమీటర్ల నిడివి గల రోడ్డును 10 రోజుల్లో పూర్తి చేశారు.




### రైతన్నలకు కానుక

## 14 ఖరీఫ్ పంటల ఎం.ఎస్.పి పెంపు

రైతుల ఆదాయాలు రెట్టింపు చేసే లక్ష్యం దిశగా ముందుకు సాగుతూ ప్రభుత్వం వారికి మరో బహుమతి అందచేసింది. జూన్ 8వ తేదీన జరిగిన మంత్రిమండలి ఆర్థిక వ్యవహారాల కమిటీ సమావేశంలో 2022-23 ఖరీఫ్ పంట కాలానికి వివిధ పంటలకు కనీస మద్దతు ధరలు (ఎం.ఎస్.పి) పెంచేందుకు ఆమోద ముద్ర వేశారు. 14 ఖరీఫ్ పంటల ఎం.ఎస్.పి 4 నుంచి 9 శాతం పెరిగింది.

| పంట | 2022-23 సంవత్సరానికి ఎం.ఎస్.పి (క్వింటాలుకు రూపాయల్లో) | ఎం.ఎస్. పి పెంపు రూపాయల్లో |
|---|---|---|
| ధాన్యం (సాధారణం) | 2040 | 100 |
| ధాన్యం (గ్రేడ్ ఎ) | 2060 | 100 |
| జొన్న (హైబ్రిడ్) | 2970 | 232 |
| జొన్న (మల్దండి) | 2990 | 232 |
| చిరుధాన్యం | 2350 | 100 |
| రాగులు | 3578 | 201 |
| మొక్కజొన్నలు | 1962 | 92 |
| కందులు | 6600 | 300 |
| పెసలు | 7755 | 480 |
| మినుములు | 6600 | 300 |
| వేరుశనగ | 5850 | 300 |
| పొద్దుతిరుగుడు | 6400 | 385 |
| సోయాబీన్ (ఎల్లో) | 4300 | 350 |
| నువ్వులు | 7830 | 523 |
| పప్పుధాన్యాలు | 7287 | 357 |
| పత్తి (మీడియం) | 6080 | 354 |
| పత్తి (లాంగ్) | 6380 | 355 |

## భారత్-బంగ్లాదేశ్ మధ్య మూడో రైలు సర్వీసు ప్రారంభం


వ్యూహాత్మక అవసరాల కారణంగా 1971 నుంచి బంగ్లాదేశ్ తో సంబంధాలకు భారత్ ప్రాధాన్యం ఇస్తోంది. ఇటీవల కాలంలో ఈ బంధం మరింత విస్తరించింది. మిథాలీ ఎక్స్ ప్రెస్ ఇప్పుడు ఉభయ దేశాల భావోద్వేగ బంధాన్ని మరో కొత్త ఎత్తుకి చేర్చుతోంది. గత ఏడాది ప్రధానమంత్రి నరేంద్ర మోదీ బంగ్లాదేశ్ పర్యటన సమయంలో ఈ ఎక్స్ ప్రెస్ గురించి ప్రకటన వెలువడింది. న్యూ జల్పాయ్ గురి నుంచి ఢాకా మధ్యన ప్రయాణించే ఈ రైలును జూన్ ఒకటో తేదీన భారత రైల్వే మంత్రి  అశ్వినీ కుమార్, బంగ్లాదేశ్ రైల్వే మంత్రి మహమ్మద్ నూరుల్ ఇస్లాం సుజన్ ఉమ్మడిగా ప్రారంభించారు. కోల్ కతా-ఢాకా మైత్రి ఎక్స్ ప్రెస్, కోల్ కతా-ఖుల్నా బంధన్ ఎక్స్ ప్రెస్ తర్వాత ఉభయ దేశాలను కలిపే మూడో రైలు ఇది. వారానికి రెండు సార్లు ఈ రైలు ప్రయాణిస్తుంది. బంగ్లాదేశ్ లో ఉత్తర బెంగాల్ ప్రాంతాన్ని భారతదేశ ఈశాన్య ప్రాంతంతో ఈ రైలు అనుసంధానం చేస్తుంది. బంగ్లాదేశీలు భారతదేశం మీదుగా నేపాల్ వెళ్లడానికి కూడా ఈ రైలు ఉపయోగపడుతుంది.

## జాతీయ గిరిజన పరిశోధనా సంస్థ ప్రారంభం



ఆర్థిక, సామాజిక సుసంపన్నత ద్వారా సమాజంలోని అన్ని వర్గాలు ప్రయోజనం పొందినప్పుడే దేశ సర్వతోముఖాభివృద్ధి సాధ్యమవుతుంది. గత ఆరు దశాబ్దాలుగా అమలుపరిచిన అభివృద్ధి ప్రాజెక్టుల సంపూర్ణ ప్రయోజనం భారత జనాభాలో 9 శాతం ఉన్న గిరిజన తెగలు, మొత్తం భూభాగంలో 15శాతం భాగానికి అందలేదు. దేశ చరిత్రలో తొలిసారిగా ఇలాంటి వర్గాల స్థితిని మెరుగు పరిచేందుకు ప్రభుత్వం నిర్ణయాత్మక చర్యలు చేపట్టింది. గిరిజన గర్వకారణ దినోత్సవం నుంచి ఏకలవ్య పాఠశాలల వరకు కళలు, నైపుణ్య శిక్షణ వంటి భిన్న విభాగాల్లో పలు ప్రధాన నిర్ణయాలు తీసుకున్నారు. జూన్ 7వ తేదీన కేంద్ర హోమ్ మంత్రి అమిత్ షా ఈ అభివృద్ధి అజెండాను ముందుకు నడిపించే లక్ష్యంలో భాగంగా ఢిల్లీలో ఏర్పాటైన జాతీయ గిరిజన పరిశోధన సంస్థను ప్రారంభించారు. గిరిజనుల ఆందోళనలు, సమస్యలు, వారికి సంబంధించిన విద్య, కార్యనిర్వాహక వర్గ, శాసన వ్యవస్థ వ్యవహారాలన్నింటికీ ఇది కేంద్రీయ స్థానంగా ఉంటుంది. దేశంలో పేరెన్నిక గన్న పరిశోధన సంస్థలు, విశ్వవిద్యాలయాలు, సంస్థలు, విద్యా విభాగాలు, వనరుల కేంద్రాలతో ఇది సహకారం, నెట్ వర్క్ ఏర్పాటు చేసుకుంటుంది. గిరిజన పరిశోధన సంస్థలు, ఎక్సలెన్స్ కేంద్రాలు, పరిశోధన ప్రాజెక్టుల పర్యవేక్షణలో బెంచ్ మార్క్ లు ఇది నెలకొల్పుతుంది.

## రూ.353 కోట్లతో సూరత్ విమానాశ్రయానికి కొత్త రూపం



సూరత్ భారతదేశానికి చెందిన వజ్రాలు, టెక్స్ టైల్ ప్రధాన కేంద్రం. ఈ సుప్రసిద్ధ నగరం విమాన ప్రయాణికులకు అత్యంత అభిమానపాత్రమైనది. ఈ విమానాశ్రయానికి ప్రయాణికుల రద్దీ పెరగడంతో సూరత్ విమానాశ్రయంలో వసతులను రూ.353 కోట్ల పెట్టుబడితో ఎయిర్ పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా విస్తరిస్తోంది. టెర్మినల్ భవనం విస్తరణ, విమానాల పార్కింగ్ ప్రదేశం 5 నుంచి 18 విమానాలకు విస్తరణ, సమాంతర టాక్సీ ట్రాక్ ల నిర్మాణం... ఇవన్నీ విమానాశ్రయ అభివృద్ధి ప్రాజెక్టులో భాగంగా ఉన్నాయి. కొత్తగా విస్తరిస్తున్న ఈ అత్యాధునిక టెర్మినల్ భవనం రద్దీ వేళల్లో 1200 మంది దేశీయ ప్రయాణికులు, 600 మంది అంతర్జాతీయ ప్రయాణికులు సౌకర్యంగా ఉండేందుకు వీలు కల్పిస్తుంది. టెర్మినల్ వార్షిక ప్రయాణికుల సామర్థ్యం 2.6 మిలియన్ కు పెరుగుతుంది. ఈ భవనంలో అత్యాధునిక ప్రయాణికుల వసతులు అందుబాటులో ఉంటాయి. 20 చెక్ ఇన్ డెస్క్ లు, 5 ఏరో బ్రిడ్జిలు, ఇన్-లైన్ బ్యాగేజ్ హ్యాండ్లింగ్ వ్యవస్థ, ఇతర సౌకర్యాలు అందుబాటులోకి వస్తాయి. 475 కార్ల పార్కింగ్ సదుపాయం గల పార్కింగ్ లాట్ కూడా ఈ భవనంలో ఏర్పాటవుతుంది. ప్రపంచ శ్రేణి సౌకర్యాలతో నిర్మించనున్న ఈ టెర్మినల్ భవనం ఈ పారిశ్రామిక నగరానికి కనెక్టివిటీ పెంచడంతో పాటు ప్రాంతీయ సమగ్ర అభివృద్ధిని కూడా వేగవంతం చేస్తుంది.

## ఇక హిందీలో ఐక్యరాజ్యసమితి సమాచారం

1977లో అప్పటి విదేశాంగ మంత్రి హోదాలో అటల్ బిహారీ వాజ్ పేయి ఐక్యరాజ్య సమితి సర్వప్రతినిధి సభలో తొలిసారిగా హిందీలో ప్రసంగించారు. ఆ వారసత్వాన్ని కొనసాగించిన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పలుమార్లు ఐక్యరాజ్య సమితిలో హిందీలో ప్రసంగాలు చేశారు. ఐక్యరాజ్య సమితి సర్వప్రతినిధి సభకు సంబంధించిన సమాచారం హిందీలో కూడా అందించవలసిన ఆవశ్యకతను గుర్తించి ఆ దిశగా భారత ప్రభుత్వం చేసిన ప్రతిపాదనను సమితి తొలిసారి ఆమోదించింది. ఐక్యరాజ్య సమితి కార్యకలాపాలకు సంబంధించిన సమాచారం అధికారిక భాషలోనే కాకుండా హిందీ వంటి ఇతర భాషల్లో కూడా అందించనున్నట్టు సమితి ఆమోదించిన తీర్మానం తెలియచేస్తోంది. అదే సమయంలో ఇక నుంచి యుఎన్ కు సంబంధించిన సందేశాలన్నీ కూడా హిందీలో కూడా పంపడం జరుగుతుంది. ఆ తీర్మానంలో బంగ్లా, ఉర్దూ భాషలను కూడా చేర్చారు. ■



# విక్రమ్ బాత్రా: “కార్గిల్ సింహం”

జననం: 9 సెప్టెంబర్ 1974, మరణం: 7 జూలై 1999

1999 జూన్ 1వ తేదీన విక్రమ్ బాత్రాను ఆయన బెటాలియన్ తో సహా కార్గిల్ యుద్ధానికి పంపారు. ఆ పోరాటంలో అసాధారణ సాహసం, పరాక్రమాన్ని ప్రదర్శించిన విక్రమ్ బాత్రా తన సహచరులతో కలిసి 1999 జూన్ 20వ తేదీన చేరుకోవడానికి అత్యంత క్లిష్టతరం అయిన ప్రాంతానికి చేరి, 5410 శిఖరాన్ని తెల్లవారు ఝామున 3.30 సమయంలోపాకిస్తానీల నుంచి విముక్తం చేశారు. ఆ శిఖరం నుంచి విక్రమ్ బాత్రా రేడియోలో “యే దిల్ మాంగే మోర్” అంటూ చేసిన ప్రసిద్ధ విజయ నాదం ఆయన పలుకుబడి సైన్యంలోనే కాకుడా భారతదేశం అంతటా వ్యాపించేలా ప్రతిధ్వనించింది. కార్గిల్ ప్రాంతంలో ఐదు ప్రధాన శిఖరాలు హస్తగతం చేసుకుని విజయంలో కీలక పాత్ర పోషించిన విక్రమ్ బాత్రా జూలై 7వ తేదీన వీరమరణం పొందారు.

పాకిస్తాన్ నుంచి 5140 శిఖరం స్వాధీనం చేసుకున్న తర్వాత విక్రమ్ బాత్రాకు 4875 శిఖరం స్వాధీనం చేసుకోవాలన్న లక్ష్యాన్ని 1999 జూలై 7వ తేదీన నిర్దేశించారు. ఆ సమయంలో ఆయన ఆరోగ్యం అంత బాగుండలేదు. ఆయనకు గుండెలో నొప్పిగా ఉంది, కళ్లు ఎర్రబడ్డాయి. ఆఫీసర్లు ఆయనను పంపేందుకు నిరాకరించారు, కాని బాత్రా తాను ఆ టాస్క్ పూర్తి చేస్తానని గట్టి పట్టు పట్టారు. చివరి ఊపిరి వరకు పోరాడి ఆ శిఖరాన్ని కూడా విముక్తం చేసిన బాత్రా ఆ ప్రయత్నంలోనే వీరమరణం పొందారు. ఆ సంఘటన జరగడానికి కొద్ది రోజుల ముందే జూన్ 16వ తేదీన ఆయన తన కవల సోదరునికి “ప్రియమైన కుశ్, అమ్మ, నాన్నల విషయంలో జాగ్రత్త తీసుకో, ఇక్కడ ఏమైనా జరగవచ్చు” అంటూ ఒక లేఖ రాశారు. వాస్తవానికి 1999లో కార్గిల్ లోని అనేక శిఖరాలను పాకిస్తాన్ దురాక్రమణ చేసినప్పుడు ఆ శిఖరాలను విముక్తం చేసేందుకు భారత సైన్యం ఆపరేషన్ విజయ్ ప్రారంభించింది. అప్పటికి 24 సంవత్సరాల యువకుడైన కెప్టెన్ విక్రమ్ బాత్రా ఆ యుద్ధంలో కీలక పాత్ర పోషించారు. కార్గిల్ యుద్ధంలో వీరమరణం పొందడానికి ముందు విక్రమ్ బాత్రా పలువురు పాకిస్తానీ సైనికులను దునుమాడి తన సహచరులను కాపాడారు. కెప్టెన్ విక్రమ్ బాత్రా ప్రదర్శించిన అసాధారణ ధైర్య సాహసాలకు గుర్తింపుగా ప్రభుత్వం ఆయనకు మరణానంతరం ప్రతిష్ఠాత్మకమైన పరమ్ వీరచక్ర బహూకరించింది.

**విక్రమ్ బాత్రా బాల్యం నుంచి సైనికుడు కావాలనే అభిరుచి కలిగి ఉన్నారు. 1985లో దూరదర్శన్ లో ప్రసారం అయిన ‘పరమ్ వీర్ చక్ర’ సీరియల్ చూసిన తర్వాత సైన్యంలో చేరాలనే ఆయన సంకల్పం మరింత బలపడింది.**

1974 సెప్టెంబర్ 9వ తేదీన హిమాచల్ ప్రదేశ్ లోని పలంపూర్ లో జన్మించిన విక్రమ్ బాత్రాకు బాల్యం నుంచి సైనికుడు కావాలనే అభిరుచి ఉండేది. 1985లో దూరదర్శన్ లో ప్రసారం అయిన పరమ్ వీర్ చక్ర సీరియల్ చూసిన నాటి నుంచి ఆయన సంకల్పం మరింత పటిష్ఠం అయింది. అందుకే విక్రమ్ సైన్యంలో కెరీర్ ను ఎంచుకుని హాంకాంగ్ షిప్పింగ్ కంపెనీలో మర్చంట్ నేవీ ఉద్యోగానికి ఎంపికయ్యాడు. విక్రమ్ సైన్యంలో రిక్రూట్ అయినప్పుడు అతని స్నేహితుడు “ఇప్పుడు నువ్వు సైనికుడివి, జాగ్రత్తగా ఉండు” అంటూ సలహా ఇచ్చాడు. విక్రమ్ బాత్రా అందుకు సమాధానంగా “భయపడకు. నేను విజయచిహ్నంగా త్రివర్ణ పతాకం ఎగురవేసుకుంటూ వస్తాను లేదా అదే త్రివర్ణ పతాక కప్పిన శరీరంతో వస్తాను. నేను రావడం ఖాయం” అన్నాడు. “అతను సజీవంగా తిరిగి వచ్చినట్టయితే ఖచ్చితంగా సైనిక దళాధిపతి అయి ఉండేవాడు” అని అప్పటి భారత సైనిక దళాధిపతి ప్రశంసించడమే విక్రమ్ బాత్రా సాహసానికి నిదర్శనం. విక్రమ్ బాత్రా సాహసాన్ని, అతని స్వభావాన్ని పరిగణనలోకి తీసుకుని కార్గిల్ యుద్ధ సమయంలో ఆయనకు షేర్ షా అనే కోడ్ పేరు ఇచ్చారు. పాకిస్తాన్ ప్రజలకు ఇప్పటికీ అతని పేరు ఇలాగే తెలుసు. “కార్గిల్ సింహం”గా పేరొందిన విక్రమ్ బాత్రా వీరమరణం అనంతరం 4875 శిఖరానికి బాత్రా టాప్ అనే పేరు పెట్టారు. ■



# రాష్ట్రపతిని ఆయన స్వస్థలంలో కలసిన ప్రధాని

దేశానికి అత్యున్నత రాజ్యాంగ పదవి రాష్ట్రపతి ఎన్నికల తేదీని ప్రకటించారు. ప్రతీ ఐదు సంవత్సరాలకు ఒక సారి జరిగే రాష్ట్రపతి ఎన్నికల ప్రక్రియకు లాంఛనప్రాయంగా ప్రకటన వెలువడేందుకు సరిగ్గా వారం రోజుల ముందు ఉత్తర్ ప్రదేశ్ లోని పరౌంఖ్ గ్రామంలో కనిపించిన అత్యంత ఆకర్షణీయమైన దృశ్యం అందరి దృష్టిని ఆకర్షించింది. ప్రస్తుత రాష్ట్రపతి రామ్ నాథ్ కోవింద్ ప్రొటోకాల్ ను పక్కకు పెట్టి ఆతిథ్యం ఇవ్వడం కోసం స్వయంగా ఎదురువెళ్లి ప్రధానమంత్రికి స్వాగతం పలికారు. రాష్ట్రపతి, ప్రధానమంత్రి తమ ప్రసంగాల్లో రాజ్యాంగ హుందాతనాన్ని, భారతీయ ఆచారాల్లో ప్రత్యేకతను వీక్షకుల కనుల ముందు ప్రదర్శించారు.

సుమారు 50-55 సంవత్సరాల క్రితం నాటి సంఘటన. ఆ గ్రామంలోకి తొలిసారిగా ఒక జాతీయ స్థాయి నాయకుడు వచ్చాడు. ఆ గ్రామంలోని ప్రజల్లో ఎక్కువ మంది తమ గ్రామంలోకి తొలి సారిగా ఒక జీపు రావడం చూశారు. అదే కాన్పూర్ సమీపంలోని పరౌంఖ్ గ్రామం. ఆ వచ్చిన నాయకుడు డాక్టర్ రామ్ మనోహర్ లోహియా. ఇన్నేళ్ల తర్వాత అదే గ్రామంలో మరో అరుదైన దృశ్యం కనిపించింది. దేశ అత్యున్నత రాజ్యాంగ పదవిని అధిష్ఠించిన ఇదే గ్రామానికి చెందిన ఒక నిరాడంబర జీవి, ఆయన ఆహ్వానాన్ని మన్నించి స్వయంగా ప్రధానమంత్రి ఆ గ్రామానికి రావడమే అది. ఈ సంఘటన ఆ గ్రామానికి, చుట్టుపక్కల ప్రాంతాలకు కూడా ఒక వాస్తవిక చారిత్రక సంఘటనగా నిలిచిపోయింది. ఆ ఇద్దరి అనుబంధాన్ని చాటి చెప్పే అత్యంత అసాధారణమైన సంఘటన గురించి పరిశీలిద్దాం.





**"ఉత్తర్ ప్రదేశ్ దేశానికి 9 మంది ప్రధానమంత్రులను అందించింది. కాని చరిత్రలో తొలిసారిగా రాష్ట్రానికి చెందిన ఒక వ్యక్తి రాష్ట్రపతి పదవి అధిష్టించారు. ఆ ఘనత ప్రధానమంత్రికే దక్కుతుంది".**

- నా ఆహ్వానం మేరకు నా పూర్వీకులకు చెందిన ఈ చిన్న గ్రామానికి పర్యటనకు వచ్చారు. మీ ఆప్యాయత, ఔదార్యానికి ఇది మచ్చుతునక.
- ఈ రాష్ట్రంలోని ఒక పేద కుటుంబానికి చెందిన నా వంటి వ్యక్తికి రాష్ట్రపతి బాధ్యతలు అప్పగించేందుకు మీరు చొరవ తీసుకున్న రోజు నుంచే ఉత్తర్ ప్రదేశ్ మీకెంతో రుణపడి ఉంది.
- ఈ రాష్ట్రం దేశానికి 9 మంది ప్రధానమంత్రులను అందించింది. కాని ఒక్క రాష్ట్రపతి కూడా రాలేదు. అలాంటి పరిస్థితిలో ఈ రాష్ట్రానికి చెందిన ఒక వ్యక్తికి దేశ అత్యున్నత రాజ్యాంగ పదవి అధిష్టించే బాధ్యత తొలిసారి అప్పగించడం ఉత్తర్ ప్రదేశ్ కు గర్వకారణం.
- ప్రతీ ఒక్క పౌరుని జీవితాన్ని సులభతరం, ఆనందమయం చేసేందుకు ప్రధానమంత్రి నిరంతరం శ్రమిస్తూ ఉండడం నిజంగా దేశానికి లభించిన మహాభాగ్యంగా నేను భావిస్తున్నాను. భారత మాత సేవ అనే పదానికి ఆయన కొత్త అర్థం కల్పించారు. జాతి సేవ-ప్రజా సంక్షేమం కాన్సెప్ట్ కు ఆయన ఒక కొత్త కోణం ఆవిష్కరించారు.
- భారతీయ సంస్కృతి ఆధారంగా ఒక సమ్మిళిత, సామరస్యపూర్వక సమాజ నిర్మాణానికి; పేదలు, వెనుకబడిన తరగతులు, నిరాదరణకు గురవుతున్న వర్గాల అభ్యున్నతికి బాబాసాహెబ్ తన జీవితం అంతా పోరాటం చేశారు. ఆయన ఆదర్శాలను ప్రధానమంత్రి అమలుపరుస్తున్న తీరు మనందరికీ అసాధారణమైన సంఘటన.
- నేను నా గ్రామానికి వచ్చినప్పుడు ఉద్దేశపూర్వకంగానే ఇక్కడి మట్టిని నా నుదుటిపై ధరించాను. మాతృమూర్తి పట్ల ఇదే తరహా ప్రత్యేక ఆప్యాయత, ఆరాధనా భావం నేను ప్రధానమంత్రి జీవితంలో గమనించాను.
- ప్రధానమంత్రి బలమైన ఆకాంక్ష గురించి నేను ప్రస్తావించాలనుకుంటున్నాను. ఇటీవల జపాన్ పర్యటన సమయంలో అక్కడ నివశిస్తున్న భారతీయ సంతతి ప్రజలనుద్దేశించి ప్రసంగిస్తూ తాను వెన్న మీద కాకుండా ఒక రాతి మీద అనుభవం రాయాలనుకుంటున్నట్టు చెప్పారు.
- ప్రపంచ యవనికపై భారతదేశ శక్తిని పునః ప్రతిష్ఠించాలన్న పట్టుదల కలిగిన ప్రధానమంత్రి స్వభావం అది.
- తన అసాధారణ పౌరుషం, పట్టుదలతో ఆయన జాతికి ఒక ప్రత్యేక గుర్తింపు, గౌరవం తీసుకువచ్చారు. అటువంటి భారతమాత పుత్రుడు మనకి లభించడం దేశవాసులందరికీ గర్వకారణం



**"భారతదేశంలోకి ఒక గ్రామంలో జన్మించిన నిరుపేద కూడా దేశ రాష్ట్రపతి-ప్రధానమంత్రి, గవర్నర్, ముఖ్యమంత్రి పదవులను అధిష్ఠించవచ్చు"**

- ఈ గ్రామం ఒక రాష్ట్రపతి బాల్యాన్ని వీక్షించింది. ఆయన పెరిగే కొద్ది ప్రతీ ఒక్క భారతీయునికి గర్వకారణంగా నిలిచారు. ఐదో తరగతి తర్వాత ఈ గ్రామానికి 5-6 కిలోమీటర్ల దూరంలో ఉన్న మరో గ్రామంలో విద్యాభ్యాసం కోసం పేరు నమోదు చేసుకున్న కాలంలో ఆయన పాదరక్షలు లేకుండా పాఠశాలకు పరుగులు తీసిన ఉదంతం నా దృష్టికి వచ్చింది. ఈ పరుగు ఆరోగ్యం కోసం కాదు. మలమల మాడిపోతున్న ఎండలో పాదాలు మరీ ఎక్కువగా కాలిపోకుండా చూసుకునేందుకు తీసిన పరుగు అది.
- పరౌంఖ్ గ్రామంలో భారతదేశ గ్రామాలకు చెందిన పలు ఆదర్శప్రాయమైన చిత్రాలను నేను చూశాను. నేను మొదట ఈ గ్రామంలో పథారీ మాత ఆశీస్సులు తీసుకునే అవకాశం లభించింది. ఈ గ్రామానికి చెందిన ప్రత్యేక చిహ్నం ఈ ఆలయం. ఈ ప్రాంతానికే కాదు, ఈ దేశ ఆధ్యాత్మిక కాంతి అది. అంతే కాదు, భక్తిభావంతో పాటు దేశభక్తి కూడా మిళితమైన ఆలయం అది అని నేను చెప్పగలను.
- రాష్ట్రపతి తండ్రిగారి ఆలోచనకు నేను అభివాదం చేస్తున్నాను. ఆయన ఊహాత్మక శక్తికి శిరస్సు వంచి నమస్కరిస్తున్నాను. ఆయన తన జీవితంలో ఎన్నో తీర్థయాత్రలు చేశారు. ఎన్నో ప్రదేశాలు సందర్శించారు. కొన్ని సార్లు బద్రీనాథ్, కొన్ని సార్లు కేదార్ నాథ్, కొన్ని సార్లు అయోధ్య, మరికొన్ని సార్లు కాశీ, ఇంకొన్ని సార్లు మధుర.. ఇలా ఎన్నో ప్రదేశాలు తిరిగారు.
- అప్పుడు ఆయన ఆర్థిక స్థితి అంత గొప్పగా ఏమీ లేదు. యాత్రల సమయంలో గ్రామంలోని ప్రజలందరి కోసం ప్రసాదం అయినా తీసుకురాలేనంత పేదరికం ఆయనది. కాని ఆయన తీర్థయాత్రా స్థలాల నుంచి కొన్ని రాళ్లు ఏరుకుని తెచ్చే వారు. ఆ రాళ్లన్నింటినీ ఒక చెట్టు కింద వేసే వారు. అలా ఇక్కడ పేరుకున్న రాళ్లన్నీ హిందుస్తాన్ లోని ప్రతీ ఒక్క ప్రాంతం నుంచి ఆయన తెచ్చినవే. వాటినే గ్రామస్థులు ఇప్పుడు ఒక దేవాలయంగా పూజిస్తున్నారు.
- పరౌంఖ్ గ్రామం నుంచి రాష్ట్రపతి పొందిన సంస్కారాన్ని నేడు ప్రపంచం యావత్తు చూస్తోంది. ఒక పక్క రాజ్యాంగం, మరో పక్క సంస్కృతి కలబోత సంఘటన ఈ రోజు నా అనుభవంలోకి వచ్చింది. రాష్ట్రపతి తన పదవికి గల ప్రొటోకాల్స్ అన్నింటినీ పక్కన పెట్టి నన్ను ఆశ్చర్యపరిచారు.
- హెలీపాడ్ లో స్వాగతం పలికేందుకు ఆయన స్వయంగా వచ్చారు. హుందాతనం, సీనియారిటీకి మారుపేరైన పదవిలో ఉన్న ఎవరి మార్గదర్శకంలో అయితే మనం పని చేస్తున్నామో అలాంటి వ్యక్తి అన్ని మెట్లు దిగి రావడం నాకు సిగ్గు అనిపించింది. అదే విషయం రాష్ట్రపతితో ప్రస్తావిస్తూ ఈ రోజు మీరు నాకు చాలా అన్యాయం చేశారని నేనంటే నేను రాజ్యాంగ నిబంధనలు పాటిస్తాను, కాని కొన్ని సార్లు సంస్కృతికి దాని బలం దానికుంటుందంటూ ఆయన తడుముకోకుండా సమాధానం ఇచ్చారు. ■



# కొత్త ప్రాధాన్యాలు కొత్త సంకల్పం

కోవిడ్ కారణంగా ప్రపంచం యావత్తు స్తంభించిపోయినా భారతదేశం ఆగిపోలేదు. ముందుకు పురోగమిస్తూ స్వయం-సమృద్ధి సాధించాలని సంకల్పించింది. ఈ సంకల్పం అసాధారణమైన విజయాన్ని అందించింది. కోవిడ్ కాలంలో దేశం ఎన్నో తొలి ఘనతలు సాధించింది: తొలిసారిగా ఎగుమతులు రూ.30 లక్షల కోట్లు దాటాయి, దేశ చరిత్రలో తొలిసారిగా 84 బిలియన్ డాలర్ల విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు వచ్చాయి. 70 వేలకు పైగా రిజిస్టర్డ్ స్టార్ట్-అప్ లలో 100 యునికార్న్ లు అవతరించాయి. ప్రపంచంలోనే అమిత వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థగా, ప్రపంచంలో మూడో పెద్ద ఇంధన వినియోగదారుగా దేశం నిలిచింది. అవన్నీ చూసుకుంటూ నిలిచిపోయే సమయం మాత్రం ఇది కాదు. అందుకు భిన్నంగా మనం మరింత వేగంగా ముందుకు సాగాలి. లక్నోలో జరిగిన ఉత్తర్ ప్రదేశ్ ఇన్వెస్టర్ల సదస్సు సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తొలి దశలో రూ.80,000 కోట్లకు పైగా విలువ గల 1406 కొత్త ప్రాజెక్టులకు జూన్ 3వ తేదీన శంకుస్థాపన చేసి నవభారత సంకల్పాన్ని పునరుద్ఘాటించారు.

దేశంలో జనాభాపరంగా అతి పెద్ద రాష్ట్రం అయిన ఉత్తర్ ప్రదేశ్ సుదీర్ఘ, ఉజ్వల సాంస్కృతిక చరిత్ర కూడా కలిగి ఉంది. ఈ రాష్ట్రానికి ఇప్పటికే యమునా ఎక్స్ ప్రెస్ వే, పూర్వాంచల్ ఎక్స్ ప్రెస్ వే, లక్నో-ఆగ్రా ఎక్స్ ప్రెస్ వే ఉన్నాయి. బుందేల్ ఖండ్ ఎక్స్ ప్రెస్ వే పూర్తి కావడానికి సిద్ధంగా ఉంది. తాజాగా గంగా ఎక్స్ ప్రెస్ వేకు శంకుస్థాపన జరిగింది. ప్రస్తుతం రాష్ట్రంలో 9 విమానాశ్రయాలు పని చేస్తుండగా మరో 5 నిర్మాణంలో ఉన్నాయి. వీటికి తోడు మరో 7 విమానాశ్రయాలకు ప్రతిపాదనలు సిద్ధం అయ్యాయి. దేశంలోని రెండు రక్షణ కారిడార్లలో ఒకటి ఉత్తర్ ప్రదేశ్ లో ఉంది. రెండు కొత్త అభివృద్ధి మైలురాళ్లు చేరేందుకు రాష్ట్రం సుదీర్ఘ కాలం నుంచి కృషి చేస్తోంది. జూన్ 3వ తేదీన యుపి ఇన్వెస్టర్ల సదస్సు సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 80 వేల కోట్లకు పైగా విలువ గల 1406 ప్రాజెక్టులకు శంకుస్థాపన చేసిన సందర్భంగా మాట్లాడుతూ, "దేశ జనాభాలో ఐదింట ఒక వంతు ఉత్తర్ ప్రదేశ్ లోనే ఉన్నారు. అంటే ఉత్తర్ ప్రదేశ్ లో ఒక వ్యక్తి లాభపడితే దేశంలోని ప్రతీ ఆరుగురిలో ఒకరికి లాభదాయకం అవుతుంది. 21వ శతాబ్దిలో భారతదేశ వృద్ధి కథనాన్ని యుపి మరింత వేగవంతం చేస్తుందని నేను విశ్వసిస్తున్నాను" అన్నారు.

### ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రసంగంలోని పది ప్రధానాంశాలు:

- విశ్వసనీయమైన భాగస్వామిగా ప్రపంచం ఆశిస్తున్న స్థాయిలో ఎదిగే సామర్థ్యం ప్రజాస్వామిక భారతదేశానికి మాత్రమే ఉంది. నేడు ప్రపంచం యావత్తు భారతదేశ సామర్థ్యాన్ని గుర్తిస్తోంది.
- దేశం శక్తివంతమైన తయారీ కేంద్రంగా ఎదగడానికి; శక్తివంతమైన, భిన్నత్వంతో కూడిన విలువలు, సరఫరా వ్యవస్థగా ఎదిగేందుకు ప్రతీ ఒక్కరి కృషి అవసరం.
- మేం స్థిరమైన విధానాలు, సమన్వయం, వ్యాపార సౌలభ్యత ప్రాధాన్యతను ప్రకటిస్తున్నాం. వేలాది ఉల్లంఘనలు, కాలం చెల్లిపోయిన చట్టాలను రద్దు చేశాం. నిర్దిష్టమైన, అద్భుతంగా రూపకల్పన చేసిన మా విధానాల ఫలితమే ఇది. జి.ఎస్.టిగా విఖ్యాతి పొందిన 'ఒకే జాతి-ఒకే పన్ను'; 'ఒకే జాతి-ఒకే గ్రిడ్', 'ఒకే జాతి-ఒకే మొబిలిటీ కార్డు', 'ఒకే జాతి-ఒకే రేషన్ కార్డు'...ఇలా ఎన్నో ప్రవేశపెట్టాం.
- 2014 సంవత్సరం నాటికి దేశంలో 6 కోట్ల మంది బ్రాడ్ బ్యాండ్ వినియోగదారులున్నారు. ఇప్పుడు వారి సంఖ్య 78 కోట్లు దాటిపోయింది. 2014 సంవత్సరంలో 1 జిబి డేటా ధర రూ.200 కాగా ఇప్పుడది రూ.11-12కి దిగివచ్చింది.
- ఇంత తక్కువ డేటా ధరలున్న ప్రపంచంలోని కొద్ది దేశాల్లో భారతదేశం ఒకటి. 2014 నాటికి దేశంలో 11 లక్షల కిలోమీటర్ల ఆప్టికల్ ఫైబర్ ఉండగా ఇప్పుడు దేశంలో వేసిన ఆప్టికల్ ఫైబర్ నిడివి 28 లక్షల కిలోమీటర్లు దాటింది. ■



# అంతరిక్ష రంగంలో అతి పెద్ద విజేత కానున్న ప్రైవేటు రంగం

మానవాళి భవిష్యత్తు, పురోగతిపై భారీ ప్రభావం చూపే రెండే రంగాలు అంతరిక్షం, నీరు. వీలైనంత త్వరగా భారతదేశం ఈ రెండు అవకాశాలను అందిపుచ్చుకోవాలి. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ విజన్ కు దీటుగా అంతరిక్ష రంగాన్ని ప్రైవేటు పెట్టుబడులకు తెరిచారు. ఇస్రోకు చెందిన సదుపాయాలు, టెక్నాలజీలు ప్రైవేటు రంగానికి అందుబాటులోకి రావడానికి వీలుగా ప్రధానమంత్రి జూన్ 10వ తేదీన భోపాల్, అహ్మదాబాద్ ప్రధాన కేంద్రాలుగా ఇన్-స్పేస్ ను ప్రారంభించారు. గుజరాత్ సందర్శన సమయంలో నవ్ సారిలో ఎఎం నాయక్ హెల్త్ కేర్ కాంప్లెక్స్, నిరాలీ మల్టీ హాస్పిటల్ సహా రూ.3050 కోట్ల విలువ గల పలు అభివృద్ధి ప్రాజెక్టులను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రారంభించారు.

భారతదేశంలో అపారమైన అవకాశాలున్నాయి. కాని పరిమిత ప్రయత్నాలతో ఈ అపార్ అవకాశాలు వినియోగంలోకి రావడం అసాధ్యం. 21వ శతాబ్దిలో భారతదేశ అభివృద్ధికి ప్రధాన మూలస్తంభంగా నిలవనున్న అంతరిక్ష రంగానికి కూడా ఇదే వర్తిస్తుంది. అంతరిక్ష రంగంలోని ఈ అపార అవకాశాలు వినియోగించుకునే దిశగా కొత్త ప్రారంభానికి శ్రీకారం చుట్టారు. భోపాల్, అహ్మదాబాద్ లో ప్రారంభించిన ఇండియన్ నేషనల్ స్పేస్ ప్రమోషన్ అండ్ ఆథరైజేషన్ (ఇన్-స్పేస్) ఈ దిశగా ఒక కీలక ముందడుగు. జూన్ 10వ తేదీన దీన్ని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రారంభిస్తూ "21వ శతాబ్ది ఆధునిక భారత నిర్మాణంలో నేడు అద్భుతమైన ఒక కొత్త అధ్యాయం ప్రారంభమయింది. అంతరిక్ష రంగంలో వ్యాపార సౌలభ్యతను మెరుగుపరచడం కోసం మేం త్వరలో ఒక విధానం ఆవిష్కరించనున్నాం" అన్నారు.

2020 జూన్ లో ఈ ప్రాజెక్టును కేంద్ర మంత్రిమండలి ఆమోదించింది. భారత ప్రభుత్వ అంతరిక్ష శాఖకు చెందిన స్వతంత్ర నోడల్ ఏజెన్సీ ఇది. భోపాల్ లో ఈ సంస్థ కార్యాలయం ప్రారంభించిన సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మాట్లాడుతూ "దీర్ఘకాలంగా అంతరిక్ష రంగంలో ఒక సరఫరాదారుగా మాత్రమే ప్రైవేటు రంగాన్ని చూశారు. కాని ఇప్పుడు ప్రైవేటు రంగం పాత్ర సరఫరాదారుకే పరిమితం కాదు, అంతరిక్ష రంగంలో ఒక పెద్ద శక్తిగా ఆ రంగం కీలక పాత్ర పోషించనుంది.

# అంతరిక్ష రంగంలో విస్తరిస్తున్న భారత సామర్థ్యాలు

## ప్రపంచ రికార్డు

ఒకే అంతరిక్ష వాహక నౌక నుంచి రికార్డు సంఖ్యలో 104 ఉపగ్రహాల ప్రయోగం జరిగింది. అలాగే ఒకే అంతరిక్ష వాహక నౌక నుంచి 3 ఆర్బిట్ మిషన్లు పంపడం కూడా ఒక రికార్డు.

## ఉపగ్రహాలు

అమిత వేగవంతమైన కమ్యూనికేషన్ సేవలు పెంచడానికి అత్యంత అధునాతనమైన జిశాట్-11, జిశాట్-29 ఉపగ్రహాలు ప్రయోగించడం జరిగింది.

గత 8 సంవత్సరాల కాలంలో రికార్డు సంఖ్యలో అంతరిక్ష ప్రయోగాలు జరిగాయి. 2014 సంవత్సరానికి ముందు ఏడాదికి సగటున 1.7 అంతరిక్ష యాత్రలు జరగ్గా 2014 తర్వాత ఆ సంఖ్య ఏడాదికి 5.4కి పెరిగింది.

## ఐఆర్ఎన్ఎస్ఎస్-1జి

భారతదేశానికి స్వంత ఉపగ్రహ నావిగేషన్ వ్యవస్థ అభివృద్ధి చేసుకునే సామర్థ్యం అందించింది.


అంతరిక్ష వాహక నౌకల విషయానికి వస్తే 2014కి ముందు ఏడాదికి సగటు ప్రయోగాలు 2.15 కాగా 2014 నుంచి 5.9కి పెరిగింది.

2014 సంవత్సరానికి ముందు 35 విదేశీ ఉపగ్రహ ప్రయోగాలు నిర్వహించగా 2014 తర్వాత 307 విదేశీ ఉపగ్రహ ప్రయోగాలు జరిగాయి.

## ఐ.ఎస్.పి.ఏ

వాణిజ్యపరమైన అంతరిక్ష ప్రయాణాల విభాగంలో భారతదేశాన్ని ప్రపంచ నాయకత్వ స్థాయికి పెంచే చొరవ ఇండియన్ స్పేస్ అసోసియేషన్ (ఐఎస్ పిఏ) ప్రారంభం.

ప్రగతిశీలమైన అంతరిక్ష సంస్కరణలు, కార్యక్రమాలు, యాత్రల ద్వారా భారతదేశం అంతరిక్ష కార్యక్రమంలో ఒక సూపర్ పవర్ గా ఎదుగుతోంది.



మంగళ్ యాన్ ప్రయోగం ద్వారా భారతదేశం తొలి ప్రయత్నంలోనే కుజగ్రహాన్ని చేరగలిగింది.

**342**

ఇప్పటివరకు భారతదేశం ప్రయోగించిన మొత్తం విదేశీ ఉపగ్రహాల సంఖ్య

## ఇన్-స్పేస్ లో అందించే సదుపాయాలు

మన పరిశ్రమకు అవసరం అయిన చేయూత ఇన్-స్పేస్ అందచేస్తుంది. అది ఒక ప్రోత్సాహక, ఉత్తేజిత, అధీకృత, పర్యవేక్షక బాధ్యతలు నిర్వహిస్తుంది. ఇన్-స్పేస్ టెక్నికల్ ల్యాబ్, క్లీన్ రూమ్ లో భారత కంపెనీలకు అవసరం అయిన డిజైనింగ్, ఫ్యాబ్రికేషన్, అసెంబ్లింగ్, టెస్టింగ్ పరికరాలు అందుబాటులోఉంటాయి. అలాగే భారత అంతరిక్ష పరిశ్రమ సామర్థ్యాలను పెంచడానికి ఉపయోగపడే ఆధునిక సదుపాయాలు, మౌలిక వసతులు కూడా ఇందులో ఏర్పాటవుతాయి.

"అంతరిక్ష రంగంలో సంస్కరణలు నిరంతరాయంగా కొనసాగుతాయని నేను ప్రైవేటు రంగానికి హామీ ఇస్తున్నాను. పెద్ద ఆలోచనలు మాత్రమే పెద్ద విజేతలను అందిస్తాయి. అంతరిక్ష పరిశ్రమను విప్లవాత్మకం చేయగల సమర్థత ఇన్-స్పేస్ కి ఉంది. భారతదేశ అంతరిక్ష కార్యక్రమం ఒక విధంగా 'ఆత్మ నిర్భర్ భారత్' కు పెద్ద గుర్తింపును తెచ్చి పెడుతుంది. భారత ప్రైవేటు రంగం నుంచి ఈ కార్యక్రమానికి ఉత్తేజం ఏర్పడినప్పుడు దానికి ఎంత శక్తి జోడవుతుందో మీరే ఊహించుకోవచ్చు.

- నరేంద్ర మోదీ, ప్రధానమంత్రి

ప్రభుత్వ అంతరిక్ష సంస్థల బలానికి ప్రైవేటు రంగం అభిరుచి కూడా జోడైతే హద్దులు లేని అవకాశాలు తెరుచుకుంటాయి. యువతకు అడ్డుగా ఉన్న ప్రతీ ఒక్క అవరోధాన్ని ప్రభుత్వం తొలగిస్తోంది. పలు సంస్కరణలు ప్రభుత్వం చేపడుతోంది. ప్రైవేటు రంగానికి వ్యాపార సౌలభ్యం కల్పించినట్లయితే దేశ పౌరులందరికీ జీవన సౌలభ్యం కల్పించడంలో ఆ రంగం సహాయకారిగా నిలుస్తుంది. అంతరిక్ష రంగంలో ప్రైవేటు రంగానికి గల సామర్థ్యాన్ని ప్రభుత్వం గుర్తించింది. అందుకే ఇప్పుడు టెక్నాలజీని, అనుభవాన్ని వారితో పంచుకుంటోంది" అన్నారు.



## హెల్త్ కేర్ కాంప్లెక్స్, ఆస్పత్రి ప్రారంభం
## ఆయుష్మాన్ భారత్ కారణంగా గుజరాత్ కు రూ.7 వేల కోట్లు ఆదా

పేదలకు సాధికారత కల్పించడంలో ఆరోగ్య సేవల ఆధునీకరణ, అందుబాటు అత్యంత ప్రధానం. అదే అంశాన్ని దృష్టిలో ఉంచుకుని గత 8 సంవత్సరాల కాలంలో ప్రభుత్వం ఆరోగ్య రంగంలో సదుపాయాలు పెంచే విషయంలో సంపూర్ణతా విధానం ఆచరించింది. పేదలు, మధ్యతరగతి కుటుంబాలకు వ్యాధుల నుంచి రక్షణ కల్పించడం, వారి వైద్య వ్యయాలు తగ్గించడం ప్రభుత్వ లక్ష్యం. నవ్ సారిలో ఎఎం నాయక్ హెల్త్ కేర్ కాంప్లెక్స్, నిరాలీ మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రి ప్రారంభించిన సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ స్వయంగా ఈ విషయం చెప్పారు. ఆయుష్మాన్ భారత్ కార్యక్రమం కింద గుజరాత్ లో 41 లక్షల మంది రోగులు ఉచిత వైద్య సేవలు అందుకున్నారు. వారికి రూ.7 వేల కోట్లు ఆదా అయింది. ఈ సందర్భంగా ప్రధానమంత్రి మాట్లాడుతూ గుజరాత్ ప్రజల జీవిత లక్ష్యం ఆరోగ్యం, సేవ. సేవాభావాన్ని అతి పెద్ద బలంగా బాపూ వంటి పెద్దలు దేశంలో స్ఫూర్తిని నింపారు. గుజరాత్ లోని ఈ ఆసక్తి ఇప్పటికీ సంపూర్ణ శక్తి కలిగి ఉంది.

### రెండు దశాబ్దాల కాలంలో అద్భుత అభివృద్ధి సాంప్రదాయం

## 33 ప్రాజెక్టుల ప్రారంభం, శంకుస్థాపన, భూమి పూజ

నవ్ సారి జిల్లాలోని గిరిజన ప్రాంతం ఖుద్వేల్ లో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జూన్ 10వ తేదీన "గుజరాత్ గౌరవ్ అభియాన్"లో పాల్గొన్నారు. ఆ కార్యక్రమంలో భాగంగా ఆయన రూ.3050 కోట్ల విలువ గల 7 ప్రాజెక్టులను ప్రారంభించి, 12 ప్రాజెక్టులకు శంకుస్థాపన చేసి, 14 ప్రాజెక్టులకు భూమిపూజ నిర్వహించారు. ఈ ప్రాజెక్టులు ఈ ప్రాంతంలో నీటి సరఫరాను మెరుగుపరచడంతో పాటు కనెక్టివిటీని ప్రోత్సహించడానికి, జీవన సౌలభ్యం మెరుగు పరచడానికి సహాయకారి అవుతాయి. ఈ సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మాట్లాడుతూ "గత రెండు దశాబ్దాల కాలంలో చోటు చేసుకున్న వేగవంతమైన అభివృద్ధి, దాని ఆధారంగా ఏర్పడిన ఆకాంక్షలు గుజరాత్ కు గర్వకారణం. నేడు చేపట్టిన ఈ ప్రాజెక్టులు దక్షిణ గుజరాత్ లోని సూరత్, నవ్ సారి, వలసద్, తపి జిల్లాల్లో ప్రజలకు జీవన సౌలభ్యం చేకూరుస్తాయి" అన్నారు.

అహ్మదాబాద్ లో ఇన్-స్పేస్ ను ప్రారంభించడంతో పాటు దాని ప్రారంభోత్సవ సమయంలోనే ఇస్రో ప్రైవేటు రంగంతోను, ఇతర సంస్థలతోను 10 ఒప్పందాలు కుదుర్చుకుంది. ప్రపంచ అంతరిక్ష పరిశ్రమ విలువ ప్రస్తుతం 400 బిలియన్ డాలర్లు కాగా 2040 నాటికి అది ఒక ట్రిలియన్ డాలర్లకు చేరుతుందని అంచనా. ఈ ప్రపంచ భాగస్వామ్యం వాటాను పెంచాలని భారతదేశం భావిస్తోంది. ఇన్-స్పేస్ ఈ దిశగా ఒక ముందడుగు.

2021 అక్టోబర్ లో భారత అంతరిక్ష సంఘం ప్రారంభోత్సవ కార్యక్రమంలో ప్రధానమంత్రి మోదీ మాట్లాడుతూ అంతరిక్ష రంగంలోను, అంతరిక్ష కార్యక్రమాల్లోను ప్రైవేటు రంగాన్ని ప్రోత్సహించే సింగిల్ విండో ఇన్-స్పేస్. భారత అంతరిక్ష మౌలిక వసతులు ఉపయోగించుకునే సమానావకాశం ఇది ప్రైవేటు రంగానికి ఇది కల్పిస్తుంది. ఇప్పుడు ఇస్రోకు చెందిన మౌలిక వసతులను ప్రైవేటు రంగం కూడా ఉపయోగించుకోవచ్చు అన్నారు. ■



# నవ భారతం: నైపుణ్యాభివృద్ధి కేంద్రంగా ఆవిర్భావం



దేశంతో, సమాజంతో ముడిపడిన ప్రతి రంగంలోనూ సాంకేతిక పరిజ్ఞానం, కొత్త నైపుణ్యాల అభివృద్ధి అత్యంత అవసరమైనవిగా మారాయి. విద్య లేదా ఆరోగ్యం, కార్మిక లేదా పరిశ్రమ, గ్రామం లేదా నగరం, ప్రభుత్వం లేదా కార్పొరేట్ వగైరాల్లో రంగం ఏదైనప్పటికీ కోవిడ్ అనంతర ప్రపంచంలో ఈ అంశాలకు ప్రాముఖ్యం మరింత పెరిగింది. దీంతో నైపుణ్యాభివృద్ధికి భారతదేశం సరికొత్త దిశను నిర్దేశించింది. ఆ మేరకు దేశంలోని యువతరం వివిధ నైపుణ్యాలతో తమ జీవితాలను తీర్చిదిద్దుకునే వీలు కల్పించడం ద్వారా వృద్ధికి, పురోగమనానికి బాటలు వేసింది. అంతేకాకుండా ఉపాధిని కాంక్షించే కోట్లాది యువత, వెనుకబడిన వర్గాల వారికి నైపుణ్యాలు, పునఃనైపుణ్యం, ఉన్నత నైపుణ్యం ఒక తారకమంత్రంగా మారాయి. "స్కిల్ ఇండియా మిషన్" యువతను అత్యుత్తమ మానవ వనరులుగా రూపుదిద్ది, నైపుణ్యాలకు కొత్త గుర్తింపును తెచ్చిపెడుతోంది. ఆ విధంగా ఎంతో దూరదృష్టితో 7 సంవత్సరాల కిందట పునాది వేయబడిన స్వయం సమృద్ధ భారతం సంకల్పాన్ని సాకారం చేయడం దోహదపడుతోంది.

మా నాన్న హఠాత్తుగా మరణించడంతో కుటుంబ ఆర్థిక పరిస్థితి మరింత దిగజారింది. ఇంట్లో ఇద్దరు మూగ, చెవిటి అక్కచెల్లెళ్లు ఉన్నారు. మేమెంతో కుంగిపోయాం, తర్వాత నేను నైపుణ్యాభివృద్ధి శిక్షణనిచ్చే జిల్లాస్థాయి సామూహిక శిక్షణ కేంద్రం గురించి తెలుసుకుని అక్కడ ఫ్యాషన్ డిజైనింగ్ చదివాను. ఇప్పుడు నేను అదే నైపుణ్యాభివృద్ధి కేంద్రంలో చెవిటి, మూగవారికి నైపుణ్య శిక్షణ ఇస్తున్నాను. నాకు మంచి జీతంతోపాటు నాలాంటి ఎందరో యువతకు శిక్షణ ఇచ్చే అవకాశం లభించడంతో నేను, నా కుటుంబం ఇప్పుడు సంతోషంగా జీవిస్తున్నాం. జమ్ము, కశ్మీర్ లోని కుప్వాడా వాస్తవ్యురాలైన యువతి నీలోఫర్ ఎంతో ప్రశాంతంగా, ఆత్మవిశ్వాసంతో చెప్పిన మాటలివి. నైపుణ్యాభివృద్ధి కార్యక్రమం ఆమె కుటుంబానికి కొత్త దిశను చూపింది. అదేవిధంగా హర్యానా యువతి పూజారాణి కూడా ఆస్పత్రులలోని రోగుల సంరక్షణపై శిక్షణ పొంది చీకూచింతా లేకుండా జీవిస్తోంది. ఇక 12వ తరగతి పూర్తిచేసి, భవిష్యత్తుపై అయోమయంలో ఉన్న ఇమ్రాన్ 'ప్రధానమంత్రి నైపుణ్యాభివృద్ధి కార్యక్రమం' ద్వారా శిక్షణ పొందిన తర్వాత జీవితంలో తాను ఏదైనా చేయగలననే ఆత్మవిశ్వాసం సంతరించుకున్నాడు. "నైపుణ్యాభివృద్ధి కేంద్రంలో చేరేదాకా నేనెప్పుడూ కంప్యూటర్ వాడలేదు. నాకున్న నైపుణ్యమేమిటో కూడా నాకే తెలియదు" అని రాజస్థాన్ లోని శ్రీ గంగానగర్ వాస్తవ్యుడు



# నైపుణ్యం, నైపుణ్యాభివృద్ధి, ఉన్నత నైపుణ్యంపై 'మోదీ మంత్రం'.. ఇలా అర్థం చేసుకుందాం

ఈ రోజుల్లో వ్యాపారాలు, మార్కెట్లు ఎంతో వేగంగా మారిపోతుంటాయి. కాబట్టి వాటికి అనుగుణంగా వ్యవహరించడం కష్టమవుతుంది. ముఖ్యంగా కోవిడ్ ప్రవేశంతో దీనికి ప్రాధాన్యం పెరిగింది. కానీ, ప్రధాని మోదీ మాటల్లో చెబితే- "అనుగుణంగా వ్యవహరించాలంటే నైపుణ్యం, పునఃనైపుణ్యం, ఉన్నత నైపుణ్యాలే తారకమంత్రం" నైపుణ్యం అంటే సరికొత్త నైపుణ్యాన్ని అలవరచుకోవడాన్ని సూచిస్తుంది. ఒకే కొయ్యతో కుర్చీ తయారు చేయడం మీరు నేర్చుకోవడమంటే అది మీ నైపుణ్యం. అంతేకాదు మీరు ఆ కొయ్య రూపాన్ని మలచి దాని విలువను కూడా పెంచారు. కానీ, ఆ ధర అదే స్థాయిలో కొనసాగాలంటే ఈ కొత్తరూపానికి మరిన్ని హంగులు అద్దడమే కాకుండా నిత్యం ఒక వైవిధ్యాన్ని జోడించగలగాలి. మీరు ఎప్పటికప్పుడు కొత్త విషయాలను నేర్చుకుంటూంటేనే అది సాధ్యం. అలా కొత్త విషయం నేర్చుకోవడాన్ని కొనసాగించాలంటే పునఃనైపుణ్యం అవసరం. ఇక చిన్నస్థాయి ఫర్నీచర్ తయారీ సమయంలో కొత్త విషయాలను నేర్చుకుంటూ చివరకు మీరు ఆఫీస్ మొత్తాన్నీ డిజైన్ చేయగలిగినపుడు మీకు ఉన్నత నైపుణ్యం అలవడిందన్న మాట. ఇలా "నైపుణ్యం, పునఃనైపుణ్యం, ఉన్నత నైపుణ్యం సంబంధిత ఈ తారకమంత్రాన్ని తెలుసుకుని, అర్థం చేసుకుని, దానికి కట్టుబడటం మన జీవితాల్లో చాలా కీలకం."

"ఈ 21వ శతాబ్దంలో పుట్టిన నేటి యువత భారత స్వాతంత్ర్యానికి 100 ఏళ్లు పూర్తయ్యేదాకా దేశ ప్రగతి పయనాన్ని ముందుకు నడిపిస్తారు. కాబట్టి, ఈ నవయువ తరంలోని వారికి నైపుణ్యాభివృద్ధి జాతీయ అవసరం. స్వయం సమృద్ధ భారతానికి మూలస్తంభం ఇదే.

**-నరేంద్ర మోదీ**, ప్రధాన మంత్రి

రవీంద్ర శర్మ చెప్పాడు. కానీ, ఇప్పుడు నా ప్రతిభకు తగిన గుర్తింపు లభించింది. చివరకు కోవిడ్ కాలంలోనూ నా నైపుణ్యాభివృద్ధి వేగం నెమ్మదించలేదు. కోవిడ్ మహమ్మారి వ్యాప్తితో ప్రతి ఒక్కటి స్తంభించిన పరిస్థితుల్లో నైపుణ్యాభివృద్ధి కేంద్రాల్లో శిక్షణ పొందడం సవాలుగా మారింది. అయితే, ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆన్ లైన్ శిక్షణ విధానం మాకెంతో సౌలభ్యం కల్పించింది.

నోయిడాలోని ఐటీఐ విద్యార్థిని కృతికా శర్మ తమ శిక్షణ ఎంత సజావుగా ముందుకు సాగిందీ, ప్రతి సవాలునూ తానెలా అధిగమించిందీ చెబుతూ అంతులేని ఆనందం వ్యక్తం చేసింది. డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ ట్రెయినింగ్ ఆదేశాల మేరకు కోవిడ్ సమయంలో ఆన్ లైన్ శిక్షణ పద్ధతులను రూపొందించడంతో ఇదంతా సాధ్యమైంది. దీనివల్ల దాదాపు 17-18 లక్షల మంది ఐటీఐ విద్యార్థులు ప్రయోజనం పొందారు.


అదేవిధంగా నైపుణ్యాభివృద్ధి శిక్షణ ద్వారా ఉపాధి, స్వయం ఉపాధిని అన్వేషించే లక్షలాది యువకుల ముఖాల్లో ఇప్పుడు ఇటువంటి ఆత్మవిశ్వాసం, స్వావలంబన ఉత్సాహం సుస్పష్టంగా కనిపిస్తున్నాయి.

ఎందుకంటే- భారతదేశ పారిశ్రామిక ప్రగతి, ఎప్పటికప్పుడు మారుతున్న పర్యావరణం ఫలితంగా వివిధ రంగాల్లో నైపుణ్యాభివృద్ధి వేగం, నాణ్యత కూడా పెరిగాయి. దేశాన్ని నైపుణ్య రాజధానిగా తీర్చిదిద్దడం లక్ష్యంగా భారతదేశాన్ని స్వయం సమృద్ధం చేసేందుకు ఏడేళ్ల కిందట పునాది వేయబడింది. తదనుగుణంగా భారతదేశాన్ని నైపుణ్య కూడలిగా మార్చాలనే ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దార్శనికతను సాకారం చేసేలా నైపుణ్యాలకు సరికొత్త గుర్తింపు ఇవ్వడానికి కొన్నేళ్లుగా అనేక ప్రత్యేక చర్యలు చేపట్టబడ్డాయి.

నేడు దేశవ్యాప్తంగా సుమారు 2.5 వేల 'నైపుణ్య భారతం' కేంద్రాలు, దాదాపు 15 వేల శిక్షణ కేంద్రాలు ఉన్నాయి. వీటిలో 37 రంగాలకు సంబంధించిన 300కు పైగా కోర్సులలో శిక్షణ ఇవ్వబడుతోంది. ఏటా కోటి మంది యువత నైపుణ్య భారతం కార్యక్రమంలో నమోదు కావడం, వారి జీవితాలతోపాటు దేశానికి కొత్త గుర్తింపును తెచ్చిపెట్టడమే ఈ కార్యక్రమం విజయానికి నిదర్శనం. భారతదేశంలో నైపుణ్యాభివృద్ధి కొత్త అంశమేమీ కాకపోయినా ఈ ధ్యేయం వైవిధ్యంతో కూడినది కావడం విశేషం.

**నైపుణ్య భారతం కార్యక్రమాన్ని జాతీయస్థాయిలో ప్రభావవంతం చేయడం కోసం 20 మంత్రిత్వ శాఖలు/విభాగాల్లో 40కి పైగా నైపుణ్యాభివృద్ధి పథకాలు/కార్యక్రమాలు అమలు చేయబడ్డాయి.**

**5.70** **కోట్ల మందికి ఈ కార్యక్రమం కింద శిక్షణ పూర్తి**




* మార్చి 2022 నాటికి గణాంకాలు.

లోగడ నైపుణ్యాభివృద్ధి సంబంధిత సమస్య అనేక విభాగాలలో చెల్లాచెదరుగా ఉండటంవల్ల ఏ వైపునుంచీ సంప్రదింపులూ ఉండేవి కావు. అయితే, నైపుణ్యాభివృద్ధి ప్రాముఖ్యాన్ని గుర్తించిన ప్రధాని మోదీ అందరినీ ఏకతాటిపైకి తెచ్చి నైపుణ్యాభివృద్ధి మంత్రిత్వ శాఖను ప్రత్యేకంగా ఏర్పాటు చేశారు. అంటే- నైపుణ్యాభివృద్ధిపై దృష్టి సారించడం ద్వారా దేశంలోని యువత ఎవరిపైనా ఆధారపడే అవసరంలేని స్థితికి చేరగలదన్నది ఆయన ఆలోచన.

యువతను ఉద్యోగార్థులుగా మార్చే బదులు ఉద్యోగ ప్రదాతలుగా మారగల నైపుణ్యాలను వారికి అందించడం ఈ ఆలోచన వెనుకగల లక్ష్యం. "ఆవిష్కరణ, సృజనాత్మకత అనేవి అవకాశాలకు కీలకం" అని ప్రముఖ భౌతిక శాస్త్రవేత్త రాబర్ట్ నోయిస్ అన్నారు. అదేవిధంగా "సమాజం నిరంతర నవ్యత్వంతో సాగితేనే సామాజిక జీవనం కూడా కొత్తదనంతో పురోగమిస్తుంది" అని ప్రధాని మోదీ కూడా విశ్వసిస్తారు. జీవితమంటే నిరంతర అభ్యాసమే... అలా చేస్తేనే మనం విజయం సాధిస్తాం. అందుకే మన దేశ యువతరంలో ఆ ధైర్యం, స్ఫూర్తి నింపాల్సిన అవసరం ఎంతయినా ఉంది. వైఫల్య భయంతో చాలా మంది ఆందోళనకు గురవుతారన్నది ఆయన అభిప్రాయం. ఒడ్డున నిల్చున్న వ్యక్తి మునిగిపోయే ప్రమాదం లేదుగానీ, నీటిలో దూకిన వ్యక్తి మునిగిపోతాడు.. అదే సమయంలో మునిగిపోకుండా ఈత నేర్చుకుంటాడు. ఇక యువతకు నైపుణ్యాలతోపాటు కొత్త అవకాశాల కల్పన దిశగా 'స్టార్ట్-అప్ ఇండియా', 'స్టాండప్ ఇండియా', 'ముద్రా యోజన' వంటి పథకాల ద్వారా ప్రభుత్వం రుణాలు కూడా అందిస్తోంది. వివేకం, నైపుణ్యాలను భిన్నకోణంలో చూడటం, స్వామి వివేకానంద మార్గాన్ని అనుసరించడం దీని లక్ష్యం.

నేడు నైపుణ్యాల విలువను నొక్కి చెప్పడం చాలా అవసరం. ఏ పనీ ఒక్కరాత్రిలో పూర్తి కానేకాదు; సమష్టి కృషితో మాత్రమే విజయానికి దోహదం చేస్తుంది. ఈ మేరకు 'అటల్ ఇన్నొవేషన్ మిషన్'కు చెందిన టింకరింగ్ ల్యాబ్ నుంచి కొత్త యాప్‌ల రూపకల్పన ద్వారా చిన్న పిల్లలు కూడా ఈ దిశగా కొత్త ఆవిష్కరణలు చేస్తున్నారు. ఆ విధంగా బాలలను ఆవిష్కరణల వైపు ప్రోత్సహించే ఉద్యమంగా అటల్ ఇన్నొవేషన్ మిషన్ పరిణామం చెందింది. భారతదేశంలో ప్రస్తుత విజ్ఞాన, నైపుణ్యాల్లోని అంతరాలను గుర్తిస్తూ 2015 జూలై

# ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ తన యవ్వన దశలో నైపుణ్య ప్రాముఖ్యం గ్రహించిన వేళ

## 20 సంవత్సరాల నైపుణ్యం విలువ రూ.20!

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 2014లో ఎన్నికైన నాటి నుంచి ప్రదర్శిస్తున్న దార్శనికత ఫలితంగా నైపుణ్యాభివృద్ధి-వ్యవస్థాపన మంత్రిత్వశాఖ ఏర్పాటు కావడంతో దేశంలోని యువతరం కలలు సాకారం అవుతున్నాయి. ప్రధానమంత్రి నైపుణ్యాభివృద్ధి పథకం ఐదేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా నిర్వహించిన ఒక వర్చువల్ కార్యక్రమంలో ప్రధాని మోదీ పంచుకున్న అనుభవాన్నిబట్టి నైపుణ్యాభివృద్ధి అనేది ఎవరికైనా ఎంత ముఖ్యమో సోదాహరణంగా తెలుసుకోవచ్చు. దీన్ని ఆయన మాటల్లోనే తెలుసుకుందాం... “ఒక నైపుణ్యానికిగల శక్తి ఏమిటి? దీనికి సంబంధించి ప్రతి ఒక్కరికీ ఏదో ఒక అనుభవం ఉంటుంది. అలాగే నా అనుభవంలోని ఒక సంఘటన ఇప్పుడు గుర్తుకొచ్చింది. నా చిన్నతనంలో కొన్ని గిరిజన సంస్థలలో నేను స్వచ్ఛంద కార్యకర్తగా పని చేశాను. ఒకనాడు మేమంతా జీపులో ఓ సంస్థకు చెందినవారితో ఒక ప్రాంతానికి ప్రయాణించాల్సి వచ్చింది. కానీ, ఉదయం మేం బయలుదేరే వేళకు జీపు ఇంజన్ మొరాయించింది. ఆ అడవుల్లో తిరుగుతున్నవారిలో ప్రతి ఒక్కరూ ఆ జీపును నెట్టడం నుంచి రకరకాల పద్ధతుల్లో తమవంతు ప్రయత్నాలు చేసినా ఫలితం దక్కలేదు. దీంతో ఉదయం 8-9 గంటల మధ్య ఒక మెకానిక్ ను పిలిపించారు. అతను రాగానే ఇంజన్ లో అక్కడక్కడ ఏవో చిన్నచిన్న సర్దుబాట్లు చేశాడు. అంతే! రెండు నిమిషాల్లో జీపు ఇంజన్ ఆన్ అయింది. అతను ఆ పని చేసినందుకు ఎంత చెల్లించాలో చెప్పమని నేను అడిగాను. ఆ మెకానిక్ రూ.20 ఇవ్వమని అడిగాడు, అప్పట్లో అది చాలా పెద్ద మొత్తమే! అది విని, మా మిత్రులలో ఒకరు ‘అదేమిటయ్యా.. రెండు నిమిషాల పనికి 20 రూపాయలా?’ అని ప్రశ్నించాడు. అప్పుడు నిరక్షరాస్యుడైన అతడిచ్చిన జవాబు నా మనసును ఇప్పటికీ ఉత్తేజపరుస్తూనే ఉంది. ‘అయ్యా! నేను రెండు నిమిషాలకు 20 రూపాయలు తీసుకోవడం లేదు. నేను 20 ఏళ్లపాటు కష్టపడి నేర్చుకున్న నైపుణ్యం, అనుభవానికి మీరు చెల్లిస్తున్న మూల్యమిది’ అన్నాడు. నైపుణ్యానికిగల శక్తి ఇదేనని నాకు అప్పుడు అర్థమైంది. ఆ మేరకు మీ ప్రతిభ, దాని ప్రభావం మిమ్మల్ని ఉత్తేజితుల్ని చేయడమే కాదు... పని చేయడానికి స్ఫూర్తినిస్తాయి.”

15న నైపుణ్యాభివృద్ధి కార్యక్రమం ప్రారంభించబడింది. యువతలో విజ్ఞానంతోపాటు నైపుణ్యాలను పెంపొందించడం దీని లక్ష్యం.

దీన్ని సాధించే దిశగా దేశమంతటా వేలాది ‘ప్రధానమంత్రి నైపుణ్యాభివృద్ధి కేంద్రాలు’ ఏర్పాటు చేయబడ్డాయి. మరోవైపు ఐటీఐల సంఖ్య పెరిగిన నేపథ్యంలో ఇప్పుడు వీటిలో అదనంగా పదివేల సీట్లు అందుబాటులోకి వచ్చాయి. దీంతో సుమారు 6 కోట్ల మంది తమ నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోగా, మరిన్ని కొత్త ప్రయోగాలతో ఈ కార్యక్రమం ఇంకా కొనసాగుతోంది.


### నైపుణ్యాభివృద్ధి దేశానికి అవసరంగా మారుతోంది

ఈ ప్రపంచ మహమ్మారి విసిరిన సవాళ్లు నైపుణ్యాల విలువను మరింత పెంచాయి. ప్రస్తుతం ఈ అమృత యాత్రతో భారతదేశం స్వాతంత్ర్యం అమృత మహోత్సవాలను నిర్వహించుకుంటోంది. ఈ నేపథ్యంలో దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించి 100 సంవత్సరాలు పూర్తయ్యేనాటికి ‘స్వర్ణ భారతం’గా ఆవిర్భవించాలని సంకల్పం పూనాం. ఈ పరిస్థితుల నడుమ స్వయం సమృద్ధ భారతదేశానికి పునాది వేయడం కోసం తదుపరి తరం యువతకు నైపుణ్యాభివృద్ధి జాతీయ అవసరం. ఆ మేరకు దేశంలో కొత్త విద్యా, ఆరోగ్య, పరిశ్రమల సంబంధిత సంస్థలు ఏర్పాటైన నేపథ్యంలో నైపుణ్య భారతం కార్యక్రమ పునరుద్ధరణకు ప్రభుత్వం నిబద్ధతతో ఉంది.

భారతీయ సంప్రదాయంలో నైపుణ్యం పాత్రకూ ఎంతో ప్రాముఖ్యం ఉంది. సమాజం, దేశం నైపుణ్యానికి విలువనిస్తే అది దేశంలో-సమాజంలో నైపుణ్యాలు పెంపొందడమేగాక పురోగమిస్తాయి. కాబట్టే విజయదశమి నాడు ఆయుధపూజ, అక్షయ తృతీయనాడు పంటల వేడుక, వ్యవసాయ యంత్రాలకు పూజ, విశ్వకర్మ భగవాన్ ఆరాధన తదితరాలన్నీ ప్రతి నైపుణ్యంతోనూ ముడిపడిన ప్రజలకు ముఖ్యమైన పండుగలు. కానీ, సుదీర్ఘ పరాయి పాలనలో మగ్గడంవల్ల మన సామాజిక, విద్యా వ్యవస్థలు నైపుణ్యాభివృద్ధి వ్యవస్థను క్రమంగా బలహీనపరిచాయి. మనమేం చేయగలమనే దానిపై విద్య-జ్ఞానం మనకు భరోసా ఇస్తే, నిజ జీవితంలో ఏ పని ఎలా చేయాలో నైపుణ్యం మనకు నేర్పుతుంది. ఈ వాస్తవాన్ని సుస్పష్టం చేసే దశలవారీ ఉద్యమమే మనదేశపు “నైపుణ్య భారతం కార్యక్రమం.” నేడు వివిధ రకాల నైపుణ్యాలకు

# జ్ఞానం-నైపుణ్యం మధ్య తేడాను అర్థం చేసుకోవడం

ఓ యువకుడు ఒక ఉద్యోగం కోసం సిఫారసు కోరుతూ ధర్మాధికారి గారితో పరిచయంగల తన మిత్రుడి ద్వారా ఆయనను కలుసుకున్నాడు. ఆయన సిఫారసు చేస్తే తనకు ఏదో ఒక ఉద్యోగం వస్తుందని, ధర్మాధికారి గారిని కోరాడు. అయితే, దాదా ధర్మాధికారి గారు విద్యార్హతల గురించి ఆరాతీయగా తానొక పట్టభద్రుడినని అతడు చెప్పాడు. దాంతో "నీవు ఏం చేయగలవు?' అని ఆయన మరోసారి అడిగారు. "నేను పట్టభద్రుడిని" అంటూ అతడు అదే జవాబిచ్చాడు. దాదా ధర్మాధికారి ఏమి అడుగుతున్నారో అతనికి అర్థం కాలేదు. 'నేను నిన్ను మళ్లీ అడుగుతున్నాను, ఆలోచించి చెప్పు' అని చెప్పగా అతడి నుంచి మళ్లీ "నేను పట్టభద్రుడిని" అనే సమాధానమే వచ్చింది. దాంతో "నీకు టైప్ చేయడం తెలుసా?" ధర్మాధికారి గారు ప్రశ్నించారు. అలాగే "మీకు వంటల్లో నైపుణ్యం ఉందా? ఫర్నీచర్ తయారీలో ఏదైనా అనుభవం ఉందా? మీరు టీ-అల్పాహారం తయారు చేయగలరా?" వగైరా ప్రశ్నలు సంధించారు. ఈ ప్రశ్నలన్నింటికీ ఆ యువకుడు- "లేదు.. నాకు రాదు" వగైరా జవాబులే ఇస్తూ 'నేను ఇటీవలే పట్టా పొందాను' అని చెప్పుకొచ్చాడు. ఈ ఉదంతాన్ని బట్టి ఏమిటంటే- విద్య మనలో జ్ఞాననిధిని ప్రోది చేస్తుంది. కానీ, అది ఆచరణాత్మక జీవితంతో సమ్మిళితం కాదని అర్థమవుతుంది. ఈ నేపథ్యాన్ని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వివరిస్తూ- స్వామి వివేకానందను ఉటంకించారు. జ్ఞానం-నైపుణ్యం మధ్య వ్యత్యాసం ఉందని, స్వామి వివేకానంద ఏకకాలంలో దీన్ని అర్థం చేసుకోగలిగారని పేర్కొన్నారు. నేటి ప్రపంచంలో మరింత విలువైనది మన చేతిలోగల ధ్రువీకరణ పత్రమా లేక నైపుణ్యమా? అన్నది ఈ ఉదాహరణ మనకు స్పష్టం చేస్తోంది. సరిగ్గా ఈ భావననే ప్రభుత్వం "నైపుణ్యాభివృద్ధి"గా అమలు చేయడానికి కృషి చేస్తోంది.



ప్రపంచవ్యాప్త డిమాండ్ ఉన్న నేపథ్యంలో ఆయా నైపుణ్యాలు ఉన్నవారు ముందుకెళ్లగలరు. ఇది అటు వ్యక్తులు, ఇటు దేశాలు రెండువైపులా వాస్తవం. నైపుణ్య రంగంలో దేశాన్ని అంతర్జాతీయ అగ్రగామిగా నిలపాలనే భారత్ లక్ష్య సాధనలో భారత నైపుణ్య వ్యూహానికి పునాది ఇదే. ఈ అంశాన్ని దృష్టిలో ఉంచుకున్న ప్రభుత్వం ప్రపంచ అవసరాలు ప్రాతిపదికగా నిపుణులైన వ్యక్తుల గుర్తింపు దిశగా వినూత్న చర్యలు చేపట్టింది. ఇటీవలి సంవత్సరాల్లో దేశం సంసిద్ధత, నైపుణ్యంగల కార్మికశక్తి లభ్యత కారణంగానే కోవిడ్ మహమ్మారిని భారతదేశం ఎంతో సమర్థంగా ఎదుర్కొనగలిగింది. ఇక 34 సంవత్సరాల తర్వాత ఆచరణాత్మక జ్ఞాన-నైపుణ్యాల సమగ్ర సమ్మేళనంగా కొత్త జాతీయ విద్యావిధానం రూపొందించబడింది. తద్వారా భారతదేశాన్ని అంతర్జాతీయ నైపుణ్య కేంద్రంగా మార్చే మార్గంవైపు ప్రభుత్వం నిర్ణయాత్మకంగా ముందడుగు వేసింది.

వివిధ కారణాల వల్ల కళాశాల లేదా పాఠశాల విద్యకు దూరం కావాల్సి వచ్చిన, ఎన్నడూ ఎలాంటి వృత్తివిద్యా శిక్షణ పొందని

**ఆర్జనతోపాటు అభ్యాసం సదా అభిలషణీయం. నైపుణ్యంగలవారే నేటి ప్రపంచంలో ముందుకెళ్లగలరు. ఇది ప్రజలకే కాదు, దేశాలకూ వర్తిస్తుంది. మన యువత నైపుణ్య శిక్షణలో ఇది కీలక వ్యూహం కావాలి. అప్పుడే నైపుణ్యం, నైపుణ్యోన్నతిగల శ్రామిక శక్తిని భారత్ ప్రపంచానికి అందించగలదు. ఆ మేరకు భాగస్వాములు నిరంతరం "నైపుణ్యం, పునఃనైపుణ్యం. నైపుణ్యోన్నతి"కి యత్నించాలి."**

**-నరేంద్ర మోదీ, ప్రధాన మంత్రి**

# వైరుధ్యం- 7 దశాబ్దాలు, 8 సంవత్సరాలు

## అనూహ్యరీతిలో పెరిగిన ఐఐటీలు, ఐఐఎంలు, వైద్య కళాశాలల సంఖ్య

| 7 దశాబ్దాలు (1947-2014) | 8 సంవత్సరాలు (2014 నుంచి) | 2022 వరకు మొత్తం |
|---|---|---|
| 7 ఎఐఐఎంఎస్ | 15 ఎఐఐఎంఎస్ పనిచేస్తున్నవి/ఆమోదించినవి | 22 ఎఐఐఎంఎస్ |
| 387 వైద్య కళాశాలలు | 219 వైద్య కళాశాలలు | 606 వైద్య కళాశాలలు |
| 82,000 వైద్యవిద్య సీట్లు | 66,000 వైద్యవిద్య సీట్లు | 1.48 లక్షల వైద్యవిద్య సీట్లు |
| 16 ఐఐటీలు | 7 ఐఐటీలు | 23 ఐఐటీలు |
| 13 ఐఐఎంలు | 7 ఐఐఎంలు | 20 ఐఐఎంలు |
| 723 విశ్వవిద్యాలయాలు | 320 విశ్వవిద్యాలయాలు | 1,043 విశ్వవిద్యాలయాలు |

### ఐటీఐల సంఖ్య పెరిగింది

గత 8 ఏళ్లలో నైపుణ్య శిక్షణ పర్యావరణం అనూహ్య రీతిలో వృద్ధి చెందింది

● గత 8 ఏళ్లలో 14,747 ఐటీఐలు ప్రారంభమయ్యాయి ● వీటిలో 4626 ఇన్‌స్టిట్యూట్‌లు 2014 తర్వాత మాత్రమే ప్రారంభమయ్యాయి ● 2014 నుంచి 4 లక్షలకు పైగా సీట్లు జోడించబడ్డాయి. ● శిక్షణ, పారిశ్రామిక అవసరాల కోసం 3397 అవగాహన ఒప్పందాలు కుదుర్చుకోబడ్డాయి.

మహిళలకు నైపుణ్య భారతం కార్యక్రమం ఒక వరంగా లభించిందనడంలో సందేహం లేదు. ఆ మేరకు సంప్రదాయ విద్య, వృత్తి విద్యార్హతలు పొందలేకపోయిన లక్షలాది మహిళలకు నైపుణ్యాలతోపాటు శిక్షణ పొందే అవకాశాన్ని నైపుణ్య భారతం కార్యక్రమం కల్పిస్తుంది. తద్వారా వారు తమను తాము శక్తిమంతులుగా మారి, స్వావలంబన సాధించడానికి వీలు కల్పిస్తుంది.

యువత, నిరుపేదలకు నైపుణ్యాభివృద్ధి కల్పన అంశానికి బాబాసాహెబ్ అంబేద్కర్ అధిక ప్రాధాన్యం ఇచ్చారు. తదనుగుణంగా దూరదృష్టితో కూడిన ఆయన కలల సాకారానికి నైపుణ్య కల్పన కార్యక్రమం ద్వారా ప్రభుత్వం సకల ప్రయత్నాలూ చేస్తోంది. ఇందులో భాగంగా గిరిజన సమాజం కోసం “గోయింగ్ ఆన్ లైన్ యాజ్ లీడర్స్” (గోల్) పేరిట ఓ కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. సంప్రదాయ నైపుణ్యాలతో గిరిజన సమాజానికి తోడ్పాటునివ్వడం ద్వారా ఈ కార్యక్రమం వ్యవస్థాపకతను ప్రోత్సహిస్తుంది.

**నైపుణ్యాభివృద్ధి కార్యక్రమం ఇప్పుడు ఒక సమష్టి ఉద్యమం**

ఏ దేశానికైనా యువతరమే గొప్ప బలం. దేశ ఆర్థిక ప్రగతిలో ఈ తరం సహకారం కూడా అత్యంత ముఖ్యం. భారత జనాభాలో 65 శాతం యువకులుగా ఉన్న ప్రస్తుత తరుణంలో ఈ యువతరాన్ని అత్యుత్తమ మానవ వనరులుగా తీర్చిదిద్దడానికి సమష్టి ఉద్యమం నడుస్తోంది. ప్రధాని మోదీ దార్శనికతకు అనుగుణంగా నైపుణ్యాభివృద్ధి సంబంధిత వివిధ అంశాలకు ఈ దిశగా అగ్ర ప్రాధాన్యం ఇవ్వబడింది. తద్వారా 300కు పైగా సబ్జెక్టులలో శిక్షణ ఇచ్చేందుకు ఒక స్వల్పకాలిక శిక్షణ కార్యక్రమం కూడా ప్రారంభించబడింది.

ఈ కార్యక్రమం మొదలైన నాటి నుంచి ఇప్పటిదాకా ప్రపంచ ధ్రువీకరణ ప్రోగ్రామ్ లకు అనుగుణంగా 1.25 కోట్ల మందికి పైగా ప్రజలు ‘సాఫ్ట్ స్కిల్స్’లో శిక్షణ పొందారు. దేశంలోని అసంఘటిత పని పరిస్థితిని అధికారికం చేయడంలో భాగంగా ‘ప్రధానమంత్రి నైపుణ్యాభివృద్ధి పథకం’ కింద సంప్రదాయ నైపుణ్యాల (వడ్రంగులు, ప్లంబర్లు, శిల్పకళ వగైరా సహా)

గత అనుభవాన్ని గుర్తించడానికీ చొరవ చూపబడింది. నిపుణత

# నైపుణ్య శిక్షణ సంబంధిత దశలు

## కార్యక్రమ ప్రగతి

- పరిశ్రమ 4.0కు అనుగుణంగా మార్కెట్ ఆధారిత భవిష్యత్ నైపుణ్యాల కోసం ఇప్పటిదాకా 146 భావి నైపుణ్యార్హతలు ఆమోదించబడ్డాయి. ప్రధానమంత్రి నైపుణ్యాభివృద్ధి పథకం 3.0 కింద ధ్రువీకరణ పత్రం పొందిన అభ్యర్థులందరికీ ఉద్యోగావకాశాల అన్వేషణ కోసం 'అసీమ్' (ASEEM) పోర్టల్తో సంధానించబడుతున్నారు.
- కోవిడ్ యోధుల కోసం ప్రధానమంత్రి నైపుణ్యాభివృద్ధి పథకం 3.0 కింద క్రాష్ కోర్సు కార్యక్రమం ప్రారంభించబడింది. ఆరోగ్య సంరక్షణ రంగంలో ఉద్యోగాల కోసం దీనిద్వారా 1.24 లక్షల మంది శిక్షణ పొందారు.
- శిక్షణకు ప్రోత్సాహం... ఇందులో చురుగ్గా పాల్గొన్న 22 లక్షల మందికి పైగా శిక్షణార్థులలో 2021 డిసెంబర్ నాటికి దాదాపు 4.9 లక్షల మంది శిక్షణ పూర్తి చేశారు.
- వ్యవస్థాపనను ప్రోత్సహించడానికి 39,251 కార్యక్రమాల ద్వారా 9.93 లక్షల మంది శిక్షణ పొందారు. వీరిలో 145 దేశాలకు చెందిన 5000 మందికి పైగా అభ్యర్థులున్నారు.
- ప్రధానమంత్రి యువజన పథకం కింద 991 కొత్త సంస్థలు సృష్టించబడగా రంగంలోగల 1071 సంస్థలు విస్తరించబడ్డాయి.

గుర్తింపు ఫలితంగా 5 కోట్ల మందికి పైగా శ్రామికశక్తిపై మూల్యాంకనం, ధ్రువీకరణ పూర్తయింది. అంతేకాకుండా పోలీసు, జైళ్ల శాఖ కూడా ఈ పథకం ద్వారా లబ్ధి పొందాయి. గత ఏడాది జూన్ 18న లక్ష మంది ఆరోగ్య కార్యకర్తలకు శిక్షణ లక్ష్యంగా కోవిడ్ యోధుల కోసం ఆరు కొత్త క్రాష్ కోర్సులు ప్రారంభించబడ్డాయి.

అలాగే మారుమూల గ్రామీణ ప్రాంతాల్లో నైపుణ్యాల పెంపు దిశగా సామూహిక శిక్షణ సంస్థ (జెఎస్ఎస్) అనేది ఒక ముఖ్యమైన కార్యక్రమంగా ఉంది.

దీంతో కొన్నేళ్లుగా 9 లక్షల మందికి పైగా శిక్షణ పొందగా ప్రస్తుతం దేశవ్యాప్తంగా 304 'జెఎస్ఎస్'లు ఇందుకోసం పని చేస్తున్నాయి. భారతదేశం ఇవాళ అంతర్జాతీయ ఆర్థిక వ్యవస్థగా ఎదుగుతోంది. దీన్ని దృష్టిలో ఉంచుకుని యువతకు ఉపాధి శిక్షణతోపాటు ఉద్యోగ నైపుణ్యాలపైనా శిక్షణ ఇవ్వబడుతోంది.

ఇక 2016లో శ్రీకారం చుట్టిన జాతీయ శిక్షణార్థి ప్రోత్సాహక పథకం కోసం శిక్షణార్థుల చట్టంలో ముఖ్యమైన మార్పుచేర్పులు

# అమృత కాలంలో నైపుణ్య భారతం కోసం దూరదృష్టి

ఇండియా@2047 కోసం నైపుణ్యాభివృద్ధి-వ్యవస్థాపన మంత్రిత్వశాఖ నీతి ఆయోగ్ కోసం నిపుణుల బృందంతో ఒక దిశను నిర్దేశించింది. దీంతోపాటు వివిధ భాగస్వాములతో కింది అంశాలపై సంప్రదింపులు సాగిస్తోంది:



### అపార సామర్థ్యం

- స్వల్పకాలిక ఉపాధి, కార్మికుల రీత్యా స్వల్పకాలిక ఉపాధి వ్యవస్థ లేదా విజ్ఞాన ఆర్థిక వ్యవస్థ వృద్ధికి అవకాశాలు మెండుగా ఉన్నాయి. ఈ మేరకు ప్రక్రియలు, వ్యవస్థలు, నమూనాలలో నైపుణ్యానికి స్థానం కల్పించడం తప్పనిసరి.
- ప్రపంచంలో అత్యుత్తమ పనిని సులభంగా ప్రతిబింబించే దిశగా విదేశీ సంస్థల ఏర్పాటు సహా దేశీయంగా అత్యుత్తమ ఉపాధిపై దృష్టి పెట్టడం. అలాగే 2047 కోసం భవిష్యత్తు ఉద్యోగావకాశాలపై అధ్యయనం, విశ్లేషణ.
- ఆరోగ్య సంరక్షణ, సంరక్షణ రంగం, అధునాతన తయారీ, ఐటీ-ఐటీఈఎస్, నిర్మాణ, ఆతిథ్య, సాంకేతిక, ఆవిష్కరణ వంటి రంగాల్లో భారతదేశం వైవిధ్యం తీసుకురాగలదు.
- 2047 దిశగా అసంఘటిత రంగాన్ని వ్యవస్థీకృతం చేయడానికి మరింత ప్రాధాన్యం.
- నైపుణ్యావసరాలు, అగ్రగామి సంస్థల విషయంలో అగ్రస్థానం దిశగా భారత్, కెనడా, సింగపూర్, యునైటెడ్ కింగ్ డమ్, ఆస్ట్రేలియా, జర్మనీ, జపాన్, గల్ఫ్ ప్రాంతం, స్కాండినేవియా తదితర కీలక దేశాలతో కూడిన అంతర్జాతీయ గుర్తింపు ప్రాధికార సంస్థ ఏర్పాటు.



# నైపుణ్యాభివృద్ధి కార్యక్రమం కోసం బడ్జెట్ పెంపు

- నైపుణ్యాభివృద్ధి పురోగమనాన్ని వేగిరం చేసే మార్గంలో బడ్జెట్ కొరత అవరోధానికి తావివ్వలేదు. ఫలితంగా దీనికి బడ్జెట్ కేటాయింపులు పెరుగుతూనే ఉన్నాయి. ఆ మేరకు పరిశ్రమల భాగస్వామ్యంతో నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాల నిరంతరం మెరుగుకు అవసరాన్ని 2022-23 కేంద్ర బడ్జెట్ నొక్కి చెప్పింది. ఇందులో ప్రధానాంశాలివే:
- జాతీయ నైపుణ్యార్హత చట్రం పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా ఉంటుంది. ఇందుకోసం దేశంలో 750 వర్చువల్, 75 నైపుణ్యాధారిత ఇ-ల్యాబ్ లు ఏర్పాటు కానున్నాయి.
- నైపుణ్యాలు, జీవనోపాధి కల్పన దిశగా 'దేశ్ స్టాక్ ఇ-పోర్టల్ ఏర్పాటు ద్వారా ఆన్ లైన్ శిక్షణతో యువతకు నైపుణ్యం కల్పించబడుతుంది. ఈ శిక్షణ తర్వాత ఎపిఐ ఆధారిత విశ్వసనీయ నైపుణ్య ధ్రువీకరణ పత్రం ఇవ్వబడుతుంది.
- 'ఒక సేవగా డ్రోన్' అంకుర సంస్థల ఏర్పాటుకు ప్రోత్సాహం ఇవ్వబడుతుంది. ఉపాధి పెంపులో భాగంగా డ్రోన్లు, డ్రోన్ విడి భాగాల తయారీకి రూ.120 కోట్లతో 'పిఎల్ఐ' పథకానికి ఆమోదముద్ర పడింది. రానున్న మూడేళ్లలో ఈ రంగంలో 10,000 ఉద్యోగాలు అందుబాటులోకి రానున్నాయి.
- దేశంలోనివే కాకుండా ప్రపంచంలోని కొన్ని సంస్థలతో సంయుక్తంగా నైపుణ్య ప్రభావ అనుబంధ సంస్థను కూడా జాతీయ నైపుణ్యాభివృద్ధి కార్పొరేషన్ ప్రారంభించింది. నైపుణ్యాలకు సంబంధించి ఇది తొట్టతొలి అనుబంధ సంస్థ. కాగా, నాలుగేళ్లలో 50,000 మంది యువతకు లబ్ధి కలిగేలా ఇది 14.4 మిలియన్ అమెరికా డాలర్ల నిధిని సేకరించింది.
- మహిళలు, బాలికల ఉపాధి అన్వేషణకు వీలుగా వారికి నైపుణ్యం, వృత్తిపరమైన శిక్షణ అందించడంపై ఈ నిధి సంధాన పథకం ప్రధానంగా దృష్టి సారిస్తుంది.

చేయబడ్డాయి. ఈ మేరకు సంస్థలు చెల్లించిన శిక్షణార్థి వేతనంలో 25 శాతాన్ని తిరిగి స్వీకరించడానికి అనుమతించే నిబంధనను సవరించబడిన చట్టంలో చేర్చారు.

డిగ్రీ-అప్రెంటిస్షిప్ అనేది ఉద్యోగ శిక్షణ సహా ద్వంద్వ వృత్తి విద్యా కార్యక్రమం. విద్యా మంత్రిత్వ శాఖ సహకారంతో నైపుణ్యాభివృద్ధి-వ్యవస్థాపన మంత్రిత్వ శాఖ ప్రారంభించిన ఈ తరహా తొలి కార్యక్రమమిది. దీని కింద శిక్షణ పొందిన యువతకు నైపుణ్యాభివృద్ధి కార్యక్రమం కింద ప్రపంచవ్యాప్తంగా అవకాశాలు కల్పించింది. విదేశీ చలనశీలత పెంపు నిమిత్తం దాదాపు 20 దేశాలతో సంయుక్తంగా అనేక కార్యక్రమాలు అమలు చేయబడుతున్నాయి. వీటిలో నైపుణ్యాల గుర్తింపు, యుఎఇతో డ్రైవింగ్ శిక్షణ, జపాన్ తో 'టిఐపిపి' (టిప్) వంటివి ఉన్నాయి. కొన్నేళ్లుగా అంతర్జాతీయ నైపుణ్య ర్యాంకింగ్ లో భారత్ 29వ స్థానం నుంచి 13వ స్థానానికి దూసుకెళ్లింది. మారుతున్న నేటి కాలంలో యువతకు కొత్త అవకాశాలు అందివస్తున్నాయి. వారి కలలను సాకారం చేసుకునేందుకు వీలుగా నైపుణ్యాలు, విజ్ఞానంతో వారిని సన్నద్ధం చేయడం అత్యంత ప్రధానం. మార్కెట్ కు అవసరమైన నైపుణ్యం, పునఃనైపుణ్యం, నైపుణ్యోన్నతి ద్వారా భారత యువత ఎలాంటి సవాలుకైనా సిద్ధం కాగలరు. ఆ మేరకు నైపుణ్య భారతం ఉద్యమం నేడు నవ భారతానికి పర్యాయపదంగా మారింది.

## సాంకేతికత, నిర్వహణను రూపుదిద్దే నైపుణ్యం

భారత దేశ యువతరం ప్రపంచంలోనే అతిపెద్ద సాంకేతికత పరిజ్ఞాన వినియోగదారులనే ముద్రకు పరిమితం కాకుండా వారి ఆకాంక్షలకు తగిన కొత్త జీవితాన్ని సాకారం చేసే విధానాల ద్వారా నవ భారత నిర్మాణంపై ప్రధానమంత్రి దార్శనికత వాస్తవరూపం దాలుస్తోంది. భారతదేశం సాంకేతిక అగ్రగామిగా ఎదగాలనే లక్ష్యాన్ని నిర్దేశించుకోవడమేగాక ఈ దశాబ్దాన్ని "సాంకేతికాబ్దం" (టెకేడ్)గా అనేక సందర్భాల్లో ప్రధానమంత్రి అభివర్ణించారు.

ఈ మేరకు సరికొత్త సాంకేతిక పరిజ్ఞానంతో ప్రయోగాలకు సంసిద్ధులైన ప్రజానీకం ఎలాంటి సవాళ్లనైనా ఏ మాత్రం నదురూబెదురూ లేకుండా ఎదుర్కొనడానికి సిద్ధంగా ఉన్నారు. తదనుగుణంగా నవ భారతంలో సరికొత్త సాంకేతిక పరిజ్ఞాన

# కొత్త విద్యావిధానంలో నైపుణ్యాభివృద్ధి

- పాఠ్యాంశాల భారం తగ్గింపు ద్వారా భవిష్యత్ నైపుణ్యాలను పెంచుకోవాలని జాతీయ విద్యా విధానం-2020 విద్యార్థులకు పిలుపునిచ్చింది. విద్యార్థుల్లోనే కాకుండా ఉపాధ్యాయుల్లోనూ నైపుణ్యాలకు మెరుగుపెట్టడం కూడా దీని లక్ష్యం. ఇక 2025 నాటికి దేశంలోని విద్యార్థుల్లో కనీసం 50 శాతం పాఠశాలలు, ఉన్నత విద్యాసంస్థలతో సంధానించబడాలి.
- పాఠశాల విద్యలో వృత్తి నైపుణ్యాన్ని అంతర్భాగం చేసే దిశగా "సంపూర్ణ విద్య-పాఠశాలల్లో సమగ్ర అభ్యాస పథకం" పేరిట పాఠశాల విద్య-అక్షరాస్యత విభాగం ఒక సాముదాయక పథకాన్ని అమలు చేస్తోంది. దీని ద్వారా విద్యార్థులు తమ నైపుణ్యం, సామర్థ్యం, ఆకాంక్షలకు తగినట్లు భవిష్యత్తును ఎంచుకోవచ్చు. దీనికింద దేశంలోని 14,435 పాఠశాలలు 9 నుంచి 12వ తరగతి వరకు సాధారణ విద్యలో వృత్తి విద్య అనుసంధానానికి అనుమతినిచ్చింది.
- ప్రధానమంత్రి నైపుణ్యాభివృద్ధి పథకం 3.0లో ప్రయోగాత్మక ప్రాజెక్టుగా నైపుణ్య కూడలి సంస్థాపన (ఎస్.హెచ్.ఐ)ని విద్యా మంత్రిత్వశాఖ సహకారంతో ప్రారంభించబడింది. స్థానిక ఆర్థిక వ్యవస్థ అవసరాలకు తగినట్లు మౌలిక వసతుల నిర్మాణం, వృత్తిపరమైన శిక్షణ అవసరాలను తీర్చడం దీని లక్ష్యం. 6 నుంచి 8వ తరగతి దాకా పరిశ్రమలు-బ్యాగ్రహిత కాలం ప్రాతిపదికగా 'ప్రపంచం నుంచి పనికి' భావనను విద్యార్థులకు పరిచయం చేసేందుకు గుర్తించబడిన నోడల్ నైపుణ్య కేంద్రాలుగా ఈ నైపుణ్య కూడళ్లు వ్యవహరిస్తాయి.
- దేశంలోని 9 నుంచి 12వ తరగతి విద్యార్థులు సహా బడి మానేసిన వారికీ విద్యా రుణాలు, ఉపాధి ద్వారా నైపుణ్యాభివృద్ధి, వృత్తి శిక్షణకు అవకాశాలు కల్పించబడ్డాయి. ఇందుకు దాదాపు రూ.700 కోట్లు ఖర్చవుతుందని అంచనా. దీని కింద 9.3 లక్షల మంది లబ్ధి పొందనుండగా 2022 మార్చి నాటికి 1.56 లక్షల మంది నమోదు చేసుకున్నారు.

సంస్కృతిని సృష్టించాల్సిన అవసరం ఉంది.

అదే సమయంలో ఈ 21వ శతాబ్దంలో ఇంటర్నెట్, ఆన్ లైన్ పరిజ్ఞాన అభ్యాసం అవసరం కాబట్టి సాంకేతికతపరంగా అందరిలో ఒకరైన అనుకరణదారులా కాకుండా అందరికీ నాయకుల్లా ఎదగాలనే ఆకాంక్ష ఉండాలి. అందుకే నైపుణ్య శిక్షణ కోసం "భారత్ స్కిల్స్, ఇ-స్కిల్ ఇండియా ప్లాట్ ఫామ్" వంటి అనేక ఇతర పోర్టల్లు కూడా ఏర్పాటు చేయబడ్డాయి. ఇవేకాకుండా, భారతీయ నైపుణ్యాలను ప్రపంచ స్థాయికి తెచ్చే దిశగా ఐఐటీలు, ఐఐఎంలతోపాటు 'ఇండియన్ స్కిల్ ఇన్స్ టిట్యూట్స్' (ఐఐఎస్) పేరిట అత్యాధునిక శిక్షణ సంస్థల ఏర్పాటు యోచన కూడా ఉంది. దీనికి ముంబై, గాంధీనగర్ లలోగల 'పీపీపీ' తరహాలో పునాది వేయబడింది. సాంకేతికార్థిక, వ్యవసాయార్థిక, వైద్యార్థిక రంగాలు సహా నైపుణ్యాభివృద్ధిలోనూ దేశం పురోగమిస్తే తప్ప పరిశ్రమ 4.0 సాకారం కాబోదని ప్రధానమంత్రి ఇటీవలే స్పష్టం చేశారు.

అందుకే తన ప్రభుత్వ సుపరిపాలన నమూనాలో "సాంకేతికతకే ప్రాధాన్యం" అని ఆయన నిర్ద్వంద్వంగా ప్రకటించారు. యువత

# రైతులకు శిక్షణ

- 'వ్యవసాయ విస్తరణ ఉప కార్యక్రమం' ద్వారా గ్రామీణ యువతకు 7 రోజుల స్వల్పకాలిక నైపుణ్య శిక్షణ ఇవ్వబడుతుంది.
- 'వ్యవసాయ విస్తరణ ఉప కార్యక్రమం' కింద స్వయం ఉపాధి అవకాశాల సృష్టికి "వ్యవసాయ క్లినిక్ లు, అగ్రి-బిజినెస్ కేంద్రాలు" ఏర్పాటు చేయబడ్డాయి.
- వీటిలో నోడల్ శిక్షణ సంస్థల తోడ్పాటు ద్వారా 45 రోజులపాటు ఆశ్రమశిక్షణ ఇస్తారు.
- శిక్షణ పొందిన అభ్యర్థులు వ్యవసాయ సంస్థలను ప్రారంభించడానికి రుణాలు పొందడంలో సాయం అందుతుంది. ఇటీవలే ఈ పథకం కూడా ముద్ర రుణ పథకానికి జోడించబడింది.

## మైనారిటీల కోసం నైపుణ్యాభివృద్ధి

- 'సీఖో ఔర్ కమావో, నయీ మంజిల్, ఉస్తాద్, నయీ రోష్నీ, గరీబ్ నవాజ్ స్వరోజ్ గార్ వంటి పథకాల ద్వారా 10 లక్షల మంది యువత నైపుణ్యాభివృద్ధి శిక్షణ, ఉపాధి అవకాశాలు పొందగలిగారు.
- ఇలా లబ్ధి పొందిన వారిలో సగానికి పైగా మహిళలే.
- వృత్తి నిపుణులు, హస్తకళాకారులకు మార్కెట్లు, అవకాశాల కల్పనలో హునార్ హాత్ సాయం చేస్తుంది. ఈ మేరకు గత 8 ఏళ్లలో దేశవ్యాప్తంగా 39 హునార్ హాత్ లతో 8.5 లక్షల మంది మాస్టర్స్, వృత్తి నిపుణులు, హస్త కళాకారులు ఉపాధి, ఇతర అవకాశాలు పొందారు.

# నైపుణ్యాభివృద్ధి కృషిలో భారతదేశంతో ప్రపంచ బ్యాంకు భాగస్వామ్యం

భారతీయులలో ప్రతిభకు కొరతలేదు.. దానికి నైపుణ్యాలతో పదును పెట్టడం ప్రధానం! ఈ కృషిలో ప్రపంచ బ్యాంకు కూడా భారతదేశానికి సహకరిస్తోంది. ఆ మేరకు ప్రపంచ బ్యాంకుతో సంయుక్తంగా 'సంకల్పం, కృషి' కార్యక్రమాలు నిర్వహిస్తుండగా- పరస్పర సహకారంతో 15కు పైగా దేశాల్లో ఓ కార్యక్రమం నడుస్తోంది.



**1 సంకల్పం**

దీని కింద రాష్ట్ర-జిల్లా స్థాయి నైపుణ్య కమిటీని బలోపేతం చేసే చర్యలు చేపట్టబడ్డాయి. నాణ్యతపరంగా స్వల్పకాలిక శిక్షణకు మెరుగుదిద్దడం, మెరుగైన మార్కెట్ అనుసంధానం కల్పన దీని లక్ష్యాలు.

**2 కృషి**

పారిశ్రామిక శిక్షణ సంస్థలు (ఐటీఐ), ఆచరణాత్మక శిక్షణ ద్వారా అందించే శిక్షణలో ఔచిత్యం, సామర్థ్యాల మెరుగుదల

**3 ఫెలోషిప్**

జిల్లా స్థాయిలో నిపుణ కార్మికశక్తి సృష్టి దిశగా ప్రభుత్వాల భాగస్వామ్యం పెంపు నిమిత్తం కేంద్ర నైపుణ్యాభివృద్ధి-వ్యవస్థాపన మంత్రిత్వశాఖ 'ఇండియన్ ఇన్స్ టిట్యూట్ ఆఫ్ మేనేజ్మెంట్', బెంగళూరుతో సంయుక్తంగా 'మహాత్మగాంధీ నేషనల్ ఫెలోషిప్' పథకానికి శ్రీకారం చుట్టింది.

> "దేశంలోని యువత సాంకేతిక పరిజ్ఞానంతో, ముఖ్యంగా హ్యాకథాన్ ల ద్వారా వేల కొద్దీ సమస్యలను శోధించడంతోపాటు వాటికి పరిష్కారాలను అందిస్తున్నారు. అలాగే నేడు మన యువత కొత్త అవకాశాలను అన్వేషిస్తూ స్వయం ఉపాధి కల్పించుకుంటున్నారు. సాహసం చేయడానికీ వారు వెనుకాడటం లేదు. ధైర్యంగా, మారుతున్న ఉద్యోగావకాశాలకు తగినట్లు ఇతరులకూ పని కేటాయిస్తున్నారు."
>
> **-నరేంద్ర మోదీ**, ప్రధాన మంత్రి

నైపుణ్యాభివృద్ధి దిశగా కేంద్ర బడ్జెట్లో సరికొత్త, వినూత్న కార్యక్రమాలు కూడా ప్రకటించబడ్డాయి. డిగ్రీ కోర్సులలో భాగంగా శిక్షణ, స్థానిక పాలన సంస్థల్లో అనుభవ శిక్షణ (ఇంటర్న్ షిప్), ఆన్ లైన్ డిగ్రీ కోర్సుల నిర్వహణ ఇందుకు కొన్ని ఉదాహరణలు. విదేశాల్లో ఉద్యోగం చేయాలనుకునే భారత యువత కోసం వారధి కోర్సులు కూడా నిర్వహించబడుతున్నాయి.

నేడు మన యువతరం ఒకవైపు కొత్త అనువర్తనాలను అభివృద్ధి చేస్తుండగా, మరోవైపు అంకుర సంస్థలు 'యూనికార్న్'లుగా మారుతున్నాయి. అలాగే ఆవిష్కరణ-పోషక సంరక్షణ ద్వారా భారతదేశం కొత్త అంకుర సంస్థలకు మార్గదర్శిగా ఉంటోంది. ప్రభుత్వం నైపుణ్యాలకు ప్రాధాన్యం ఇస్తున్నందున 2014కు ముందు ఏడాదికి సగటున 4,000గా ఉన్న పేటెంట్ల సంఖ్య ఇప్పుడు 15,000కు పైగా పెరిగింది.

అయినప్పటికీ వేగంగా మారుతున్న నేటి ప్రపంచంలో వివిధ రంగాలకు నిపుణులైన లక్షలాది కార్మికుల అవసరం చాలా ఉంది. ముఖ్యంగా ఆరోగ్య సంరక్షణ రంగంలో అపార అవకాశాలు పుట్టుకొస్తున్నాయి. ఈ పరిణామాన్ని గుర్తించిన నైపుణ్యాభివృద్ధి మంత్రిత్వ శాఖ ప్రపంచవ్యాప్తంగా సృష్టించబడే అవకాశాలను గుర్తించి నమోదు చేయడం ప్రారంభించింది. తద్వారా ఇతర దేశాల అవసరాలపై భారత యువతకు కచ్చితమైన, తాజా సమాచారం లభిస్తుందన్న ఆశాభావం వ్యక్తమవుతోంది. ఏ దేశంలో కొత్త ఆరోగ్య సంరక్షణ అవకాశాలు ఆవిర్భవిస్తున్నాయి? ఏ దేశంలో ఏ సేవా రంగంలో ఎలాంటి అవసరాలున్నాయి? వగైరా అంశాలకు సంబంధించిన సమాచారాన్ని నైపుణ్య గుర్తింపు-నమోదు ద్వారా భారత యువత ఇప్పుడు మరింత వేగంగా పొందగలుగుతుంది. ఈ మేరకు శ్రామిక నైపుణ్య గుర్తింపు-నమోదు కోసం దేశంలో ప్రత్యేకంగా ఒక పోర్టల్ కూడా ఏర్పాటైంది. నిపుణులైన కార్మికుల నమోదులో ఇది కీలకపాత్ర పోషిస్తుంది. ఫలితంగా యజమాన్యాలు కేవలం ఒకే ఒక్క క్లిక్ తో తమకు అవసరమైన నైపుణ్యంగల కార్మికులను అన్వేషించగలవు. ఇది కార్మికులకు... ముఖ్యంగా ఇటీవల నగరాల నుంచి తమ స్వగ్రామాలకు తిరిగి వచ్చినవారికి ప్రయోజనకరం కాగలదు.

# ఎఐసిటిఇ తోడ్పాటుతో డిజిటల్ నైపుణ్య వికాసం

- క్లౌడ్ కంప్యూటింగ్, బిగ్ డేటా, డేటా అనలిటిక్స్, సైబర్ సెక్యూరిటీ, బ్లాక్ చైన్, డ్రోన్, రోబోటిక్స్ వంటి వర్ధమాన భవిష్యత్ సాంకేతిక పరిజ్ఞానాల్లో విద్యార్థులకు శిక్షణ కోసం విద్య-నైపుణ్యాభివృద్ధి మంత్రిత్వ శాఖ అఖిలభారత సాంకేతిక విద్యా మండలి సహకారంతో డిజిటల్ నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాన్ని ప్రారంభించింది.
- దీని కింద నిర్వహించే 3, 6 నెలల వ్యవధిగల కోర్సుల ద్వారా 1.10 కోట్ల మంది విద్యార్థులకు శిక్షణ ఇవ్వబడుతుంది.
- విద్యార్థులకు సాంకేతిక శిక్షణతో పాటు అనుభవ శిక్షణ కూడా కల్పించబడుతుంది. ఈ మేరకు గ్రామీణాభివృద్ధి శాఖలో 10 లక్షల మంది, రైల్వేలో 5 లక్షల మంది, సహకార మంత్రిత్వ శాఖలో లక్ష మంది, విద్య-నైపుణ్యాభివృద్ధి మంత్రిత్వ శాఖలో ఒక లక్ష మంది వంతున విద్యార్థులకు అనుభవ శిక్షణ అవకాశాలు అందుబాటులోకి వస్తాయి.

"భారతదేశాన్ని ప్రపంచ నైపుణ్యాభివృద్ధి రాజధానిగా రూపుదిద్దాలని ప్రధాని నరేంద్ర మోదీ ఆకాంక్షించారు. ప్రపంచం అనూహ్య మార్పులకు లోనవుతున్న నేపథ్యంలో నైపుణ్యం, పునఃనైపుణ్యం, నైపుణ్యోన్నతి నేడు తక్షణావసరాలు. ఆ మేరకు నైపుణ్యాభివృద్ధిని ప్రజా ఉద్యమంగా మలచాలి. భవిష్యత్తు కోసం బలమైన శ్రామికశక్తిని సిద్ధం చేయడంలో ప్రభుత్వం వారధిగా వ్యవహరిస్తోంది. కొత్త జాతీయ విద్యా విధానంలో విద్య-నైపుణ్యాభివృద్ధి మధ్య గొప్ప సమన్వయ సాధన ప్రయత్నాలు సాగడం కూడా ఈ దిశగా ఓ కీలక అడుగు."

**-ధర్మేంద్ర ప్రధాన్**
కేంద్ర విద్య-నైపుణ్యాభివృద్ధి-వ్యవస్థాపన శాఖ మంత్రి



### 'యువా కౌశల్': యూనిసెఫ్ తోడ్పాటుతో "పాస్ పోర్ట్-టు ఎర్నింగ్" (పీ2ఇ) కార్యక్రమం



వ్యవస్థాపకత, ఉపాధి, సామాజిక నైపుణ్యాలలో యువతను ప్రోత్సహించడం లక్ష్యంగా 'యూనిసెఫ్, మైక్రోసాఫ్ట్' సంయుక్తంగా 'యువా కౌశల్' పేరిట 'పాస్ పోర్ట్-టు-ఎర్నింగ్' (పీ2ఇ) కార్యక్రమాన్ని ప్రారంభించాయి. సదరు 'ఇ-లెర్నింగ్' సదుపాయంతో యువతకు ఉచితంగా ఉద్యోగ-సంబంధిత నైపుణ్యాల కల్పనతోపాటు వ్యవస్థాపకత, ఉపాధి, సామాజిక ప్రభావంగల అంశాలలో అవకాశాల కల్పన దీని లక్ష్యం. కాగా, 'పీ2ఇ' కార్యక్రమాన్ని తొలుత అమలులోకి తెచ్చిన దేశంగా భారత్ రికార్డులకెక్కింది.

'నైపుణ్య భారతం కార్యక్రమం' ఇప్పుడు ప్రతి సంవత్సరం లక్షలాది మంది యువతకు నేటి అవసరాలకు తగిన శిక్షణనిస్తూ వారికి చేయూతనందిస్తోంది. దేశంలో డిజిటల్ నైపుణ్య పర్యావరణ వ్యవస్థను అభివృద్ధి చేయడం, పరిశ్రమ డిమాండ్ కు అనుగుణంగా నైపుణ్యాల అభివృద్ధిపై ప్రత్యేకంగా దృష్టి సారించబడింది. విజయ సాధకులు తమ నైపుణ్యాలకు పదునుపెట్టే అవకాశాన్ని ఎన్నడూ వదులుకోరనే వాస్తవాన్ని ప్రతి పౌరుడు పరిగణనలోకి తీసుకోవాలి. జీవనోపాధితోపాటు ధనార్జనకు నైపుణ్యం ఒక్కటే సరిపోదు. జీవనం కొనసాగించాలంటే మనలో ఉత్సాహంతోపాటు పట్టుదల కూడా ఉండాలి; ఇవి రెండూ ఉన్నపుడే నైపుణ్యం మనకు శక్తిమంతమైన చోదకంగా మారి, కొత్త స్ఫూర్తితో బలమైన తోడ్పాటునిస్తుంది. మీరు యువకులా- వృద్ధులా? అనేదానితో నిమిత్తం లేకుండా కొత్త నైపుణ్యాలను అభ్యసిస్తే జీవితంపై ఉత్సాహం మీలో సజీవంగా ఉంటుంది.

నవ భారతం నేడు తనకంటూ ఓ కొత్త మార్గాన్ని ఎంచుకుంది... ఆ మేరకు ఈ అమృత కాలపు సంకల్పాలతోపాటు ప్రపంచ ప్రమాణాలకు అనుగుణంగా నైపుణ్యాభివృద్ధి, ఉద్యోగ కల్పన విధానాల అమలు ప్రారంభమైనందున ఆ మార్గంలో పయనం కొనసాగిస్తుంది. ■



ఎల్.ఐ.ఎఫ్.ఇ

పర్యావరణానికి జీవనశైలి

# పర్యావరణ పరిరక్షణ: ఉదాహరణగా నిలిచిన భారత్

గత కొన్ని సంవత్సరాలుగా పర్యావరణ పరిరక్షణకు భారత్ నిబద్ధతను ప్రపంచమంతా ఆసక్తికరంగా పరిశీలిస్తుంది. గత సంవత్సరం గ్లాస్గోలో జరిగిన సిఒపి 26 సమావేశం భారతదేశం ప్రయత్నాలను ప్రముఖంగా ప్రస్తావించింది. ప్రపంచ సమాజం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఇచ్చిన ఎల్.ఐ.ఎఫ్.ఇ (పర్యావరణానికి జీవనశైలి) మంత్రాన్ని ప్రశంసించింది. ఎల్.ఐ.ఎఫ్.ఇ అనే మంత్రం ఇప్పుడు ప్రపంచ ఉద్యమంగా మారుతోంది. జూన్ 5న, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రపంచవ్యాప్తంగా ఒక ప్రేరణగా - "ఎల్.ఐ.ఎఫ్.ఇ ఉద్యమం" ప్రారంభించారు. అలాగే పర్యావరణ పరిరక్షణలో భారతదేశం ముఖ్యమైన సహకారాన్ని ఇషా ఫౌండేషన్ ఏర్పాటు చేసిన 'మిట్టి బచావో' కార్యక్రమంలో ప్రముఖంగా పేర్కొన్నారు.

ప్రకృతి, నేల, పర్యావరణం భారతదేశానికి కేవలం పదాలు మాత్రమే కాదు, సంస్కృతి, ధర్మంతో ముడిపడి ఉన్న దైవత్వ అంశాలు. ఇది మన దేవతలు, పూర్వీకులతో పురాతన కాలం నుండి ముడిపడి ఉంది. భారతీయ పురాతన సంస్కృతి నేపథ్యంలో తీసుకుంటే, యుధిష్ఠిరుడు, దుర్యోధనుడి మధ్య సన్నివేశం గుర్తు చేసుకోవాలి.. దుర్యోధనుడు గురించి ఇలా అంటాడు.. "జానామ్ ధర్మ న చ మే ప్రవృత్తి"

దీని అర్థం ఏమిటంటే, నాకు ధర్మం తెలుసు, కానీ నేను అటువైపు మొగ్గు చూపలేదు, నేను ఆచరించలేను, సత్యం ఏమిటో నాకు తెలుసు, కానీ నేను ఆ మార్గంలో నడవలేను. అటువంటి ధోరణి సమాజాన్ని విస్తరించినపుడు సామూహిక ప్రచారాల ద్వారా పరిష్కారాలను కనుగొనవలసి ఉంటుంది. నేడు ప్రపంచం పర్యావరణ అసమతుల్యతకి సంబంధించిన తీవ్రమైన ముప్పును ఎదుర్కొంటోంది. 'పర్యావరణ అనుకూలమైన జీవనశైలిని' అవలంబించడం ద్వారా ఈ సంక్షోభాన్ని అరికట్టడంలో మనమందరం ముఖ్యమైన పాత్ర పోషించాలి. కాబట్టి, ప్రధాని నరేంద్ర మోదీ ఈ మంత్రం ప్రపంచానికి కొత్త మార్గాన్ని చూపింది.

భారతదేశం ఈ దిశలో ముఖ్యమైన విశ్వవ్యాప్త కార్యక్రమం చేపట్టింది. అనేక యుఎన్ ఏజెన్సీల భాగస్వామ్యంతో ఎల్.ఐ.ఎఫ్.ఇ అనే ఉద్యమాన్ని ప్రారంభించింది. జూన్ 5న ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా 'పర్యావరణం -సరైన జీవనశైలి ఉద్యమం' అంటే

# పర్యావరణ పరిరక్షణ కోసం భారతదేశం తీసుకున్న ముఖ్యమైన చర్యలు

- షెడ్యూలు కంటే 9 సంవత్సరాల ముందుగానే శిలాజ ఇంధనం ఆధారిత వనరుల నుండి స్థాపిత సామర్థ్యంలో 40% చేరుకోవడానికి భారతదేశం ఇప్పటికే తన నిబద్ధతను చాటుకుంది.
- కాప్ 21లో నిర్దేశించుకున్న లక్ష్యాలను షెడ్యూల్ కంటే 9 ఏళ్ల ముందుగానే భారత్ సాధించింది. 2014 నుండి, సౌర విద్యుత్ స్థాపిత సామర్థ్యం 1900 శాతం పెరిగింది. మొత్తం వన్యప్రాణుల రక్షిత ప్రాంతాల సంఖ్య 32% పెరిగింది.

## ఎల్ఇడి బల్బులు

**370** మిలియన్ల ఎల్ఇడి బల్బులను ఇప్పటి వరకు పంపిణీ చేశారు.

**50** మిలియన్ యూనిట్ల విద్యుత్ ఆదా

40 మిలియన్ టన్నుల కార్బన్ డయాక్సైడ్ తగ్గింపు కూడా నిర్ధారించబడింది

- నవంబర్ 2022 లక్ష్యం కంటే 5 నెలల ముందుగానే పెట్రోల్ లో 10% ఇథనాల్ మిశ్రమం లక్ష్యాన్ని భారత్ సాధించింది. ఫలితంగా, ముడి చమురు దిగుమతులు 5.5 బిలియన్ డాలర్లకు పైగా తగ్గాయి, కార్బన్ డయాక్సైడ్ ఉద్గారాలు 2.7 మిలియన్ టన్నులు తగ్గాయి. రైతుల ఆదాయం సుమారు 5.5 బిలియన్ డాలర్లు పెరిగింది.

**288%** గంగా నది పునరుజ్జీవనానికి బడ్జెట్‌లో పెంపు. రాజస్థాన్ లోని భడ్లాలో ప్రపంచంలోనే అతిపెద్ద సోలార్ పార్క్ ప్రారంభం ఈ చర్యల్లో కీలకం.

**2010 నుండి 2020 వరకు ఆసియా సింహాల సంఖ్య 64% పెరిగింది. పులుల సంఖ్య 2014 నుండి 2018 వరకు 33% పెరిగింది.**

ఎల్.ఐ.ఎఫ్.ఇ ని ప్రారంభించారు.అదే సమయంలో, 'ఎల్.ఐ.ఎఫ్.ఇ గ్లోబల్ కాల్ ఫర్ ఐడియాస్ అండ్ పేపర్స్' అనే ఆలోచన ప్రారంభం అయింది. ప్రపంచవ్యాప్తంగా ఉన్న వ్యక్తులు, విశ్వవిద్యాలయాలు, ఆలోచనాపరులు, లాభాపేక్ష రహిత సంస్థలు, ఇతరులను అద్భుతమైన వాతావరణ అనుకూల ప్రవర్తన మార్పు పరిష్కారాలతో ముందుకు రావాలని ఆహ్వానిస్తోంది. ఈ ఆలోచనలను విస్తరించడానికి కూడా యోజన ఉంటుంది. ఐక్యరాజ్యసమితి, వరల్డ్ రిసోర్స్ ఇన్స్ టిట్యూట్, సెంటర్ ఫర్ సోషల్ అండ్ బిహేవియర్ చేంజ్ (సి.ఎస్.బి.ఎస్), బిల్ & మెలిండా గేట్స్ ఫౌండేషన్ భాగస్వామ్యంతో భారత ప్రభుత్వం ఈ మిషన్‌ను ప్రారంభించింది. 'లైఫ్ మూవ్‌మెంట్'ను పరిచయం చేస్తూ, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పర్యావరణ పరిరక్షణ, దాని విజయాల పట్ల భారతదేశ ముఖ్యమైన చర్యలను నొక్కిచెప్పడమే కాకుండా, ఆవిష్కరణ, సాంకేతికతతో పునర్వినియోగం, రీసైకిల్ సూత్రాలపై కూడా ప్రముఖంగా ప్రస్తావించారు. "మెరుగైన పర్యావరణం, ప్రపంచ శ్రేయస్సు కోసం ఏ ప్రయత్నానికైనా మద్దతు ఇవ్వడానికి భారతదేశం సిద్ధంగా ఉంది. మనం చేసిన పనే దానిని వివరిస్తుంది. అంతర్జాతీయ సోలార్ అలయన్స్, ఫోకస్ ఆన్ వన్ సన్-వన్ వరల్డ్-వన్ గ్రిడ్, కోయలిషన్ ఫర్ డిజాస్టర్ రెసిలెంట్ వంటి కార్యక్రమాలు ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రధాన సహకారాన్ని అందిస్తోంది. ప్రపంచం ఈ ప్రయత్నాలకు మద్దతునివ్వడం మనం సంతోషించదగ్గ పరిణామం. లైఫ్ ప్రచారం మనల్ని మరింత ఏకం చేస్తుంది. రాబోయే తరాలకు సురక్షితమైన భవిష్యత్తును నిర్ధారిస్తుంది అని నేను విశ్వసిస్తున్నాను అని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. ఈ ప్రయాణంలో భాగం కావాలని మరోసారి ప్రపంచాన్ని ఆహ్వానిస్తున్నాను అని స్పష్టం చేశారు. ■

## 'మట్టిని కాపాడండి' కార్యక్రమం
## మట్టిని పునరుద్ధరించడానికి చర్యలు

గత కొన్నేళ్లుగా నేల ఆరోగ్యం క్షీణించడంపై ప్రపంచ వ్యాప్తంగా ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. నిపుణుల అభిప్రాయం ప్రకారం, గత 25 ఏళ్లలో, ప్రపంచంలోని సారవంతమైన భూమిలో 10 శాతం బంజరుగా మారింది. రసాయనిక ఎరువులు, పురుగుమందుల వాడకం, భూతాపం కారణంగా నేలలో తేమ, పోషకాలు కోల్పోవడం ఇందుకు కారణం. ఈ పెరుగుతున్న ఆందోళన మధ్య, భారతదేశం సహజ వ్యవసాయం, సాయిల్ హెల్త్ కార్డ్, నీమ్ కోటెడ్ యూరియా, మైక్రో ఇరిగేషన్, క్యాచ్ ది రైన్, రివర్ కన్జర్వేషన్, అటల్ భుజల్ మిషన్ వంటి ముఖ్యమైన కార్యక్రమాలతో ముందుకు సాగుతోంది. జూన్ 5న ఢిల్లీలోని విజ్ఞాన్ భవన్‌లో ఇషా ఫౌండేషన్ నిర్వహించిన 'మిట్టి బచావో' కార్యక్రమంలో ప్రసంగించిన ప్రధాని నరేంద్ర మోదీ, మట్టిని కాపాడేందుకు భారతదేశం చేస్తున్న 5 ముఖ్యమైన ప్రయత్నాలను ప్రముఖంగా వివరించారు. "మేము ఐదు ప్రధాన విషయాలపై దృష్టి సారించాము - మొదటిది - మట్టిని రసాయన రహితంగా చేయడం ఎలా. రెండవది- మట్టిలో నివసించే జీవులను ఎలా కాపాడాలి, దీనిని మీరు సాంకేతిక భాషలో సాయిల్ ఆర్గానిక్ పదార్థం అని పిలుస్తారు. మూడవది - నేలలో తేమను ఎలా కాపాడుకోవాలి, నీటి లభ్యతను ఎలా పెంచాలి. నాలుగవది, భూగర్భజలాల కొరత కారణంగా నేలకు జరుగుతున్న నష్టాన్ని ఎలా తొలగించాలి, ఐదవది, అటవీ ప్రాంతం తగ్గడం కారణంగా నేల నిరంతర కోతను ఎలా ఆపాలి ."

# రుణం పొందడానికి సింగిల్ విండో



**దేశంలోని పౌరుల జీవితాలను మెరుగు పరిచేందుకు ప్రభుత్వం డిజిటలైజేషన్, జీవన సౌలభ్యానికి అధిక ప్రాధాన్యతనిస్తుంది. అందుకే ప్రభుత్వం ఇప్పుడు ఆన్ లైన్ ప్లాట్ ఫారమ్ లో అనేక రుణ పథకాలను అందిస్తోంది, తద్వారా రుణం కోరేవారు ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకోవచ్చు. ఎటువంటి ఇబ్బంది లేకుండా రుణాన్ని పొందవచ్చు. ఈ రుణం 'జన్ సమర్థ్ పోర్టల్' ద్వారా వివిధ వర్గాలకు పంపిణీ చేస్తారు. ఈ పోర్టల్ ను జూన్ 6న ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభించారు. ప్రభుత్వ పథకాలను లబ్ధిదారులందరికీ చేరవేయడం ద్వారా స్వయం ఉపాధిని పెంపొందించడంలో ఈ పోర్టల్ కీలక పాత్ర పోషించనుంది.**

పౌరులు 13 ప్రభుత్వ పథకాలను ఒకే వేదికపైకి చేర్చడం ద్వారా వాటిని సులభంగా యాక్సెస్ చేయాలనే లక్ష్యంతో ఆర్థిక మరియు కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఐకానిక్ వీక్ వేడుకల ప్రారంభోత్సవంలో జూన్ 6న పోర్టల్‌ను ప్రధాని ప్రారంభించారు. ఇది పౌరులకు రుణాలను పొందడం సులభతరం చేస్తుంది, వేరు వేరు ప్రదేశాలకు ప్రయాణించడానికి బహుళ విధానాల ద్వారా వెళ్లడం నుండి వారిని ఆదా చేస్తుంది. అదే సమయంలో, ఈ పోర్టల్ పౌరుల జీవితాలను సులభతరం చేయడమే కాకుండా, వారి కలలను సాకారం చేసుకోవడంలో వారికి సహకరిస్తుంది. ఈ సందర్భంగా గత ఎనిమిదేళ్లలో రెండు మంత్రిత్వ శాఖలు సాధించిన విజయాలపై డిజిటల్ ఎగ్జిబిషన్‌ను కూడా ప్రధాని ప్రారంభించారు.

"భారత ప్రభుత్వం యొక్క అన్ని రుణ సంబంధిత పథకాలు ఇప్పుడు ఒకే చోట అందుబాటులో ఉంటాయి" అని పోర్టల్ ప్రారంభం సందర్భంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అన్నారు. జన్ సమర్థ్ పోర్టల్ సామాన్య ప్రజలకు ప్రధానమంత్రి సేవలో భాగంగా ఉంది, సామాన్య పౌరుడిని భాగస్వామ్యం చేయడం, సులభతరం చేయడం, ఎందుకంటే ప్రజలకు చేరువ కావడం, అర్హులైన ప్రతి వ్యక్తిని చేరుకోవడం మరియు వారికి పూర్తి ప్రయోజనాలను అందించడం ప్రభుత్వ ప్రధాన ప్రాధాన్యత, బాధ్యత.

**జన్ సమర్థ్ పోర్టల్ : నాలుగు రుణ కేటగిరీలలో 13 పథకాలు.**

- "జన్ సమర్థ్" ప్రస్తుతం నాలుగు రుణ కేటగిరీలలో 13 ప్రభుత్వ పథకాల కోసం దరఖాస్తులను సమర్పించడానికి, 125 మందికి పైగా రుణదాతల నుండి ఎంచుకోవడానికి అన్నిటికి ఒకే వేదికగా పనిచేస్తుంది.
- ఇది సిబిడిటి, జి.ఎస్.టి, ఉదయ్, ఎన్ఇఎస్ఎల్, యుఐడిఏఐ, సిబిల్, ఇంకా ఇతర ప్రభుత్వ ఏజెన్సీలతో సమన్వయం చేయడం ద్వారా వేగవంతమైన లోన్ ప్రాసెసింగ్‌ను నిర్ధారిస్తుంది.
- "జన్ సమర్థ్" పోర్టల్ వ్యవసాయం, జీవనోపాధి, విద్య మరియు వ్యాపార కార్యకలాపాల వర్గాలలో రుణాలను అందిస్తుంది.
- జన్ సమర్థ్ పోర్టల్‌లో ఇప్పటికే మూడు ప్రభుత్వ పథకాలు అందుబాటులో ఉన్నాయి. భవిష్యత్తులో మరిన్ని జోడి అవుతాయి. 'జన సమర్థ్' పోర్టల్ అర్హతను ధృవీకరిస్తుంది, సూత్రప్రాయంగా ఆమోదం ఇస్తుంది, దరఖాస్తును ఎంచుకున్న బ్యాంక్‌కు ఫార్వార్డ్ చేస్తుంది.
- ఇది రుణ ప్రక్రియలో తాజా పరిణామాలపై లబ్ధిదారులకు అవగాహన కలిగిస్తుంది. బ్యాంకు శాఖలను ఒకటి కంటే ఎక్కువసార్లు సందర్శించాల్సిన అవసరం లేదు.
- విద్య కోసం మూడు పథకాలు, వ్యవసాయం కోసం మూడు, వ్యాపార కార్యకలాపాల వర్గాలకు ఆరు, జీవనోపాధి రుణాల కోసం ఒకటి ఉన్నాయి. ■



# ప్రపంచ బయోటెక్ హబ్‌గా మారాలన్నది భారత్ లక్ష్యం

బయోటెక్ అనేది దేశ జిడిపికి గణనీయంగా దోహదపడటమే కాకుండా పెద్ద సంఖ్యలో ఉద్యోగాలను సృష్టించే రంగం. గత 8 సంవత్సరాలలో, భారతదేశ బయోటెక్ రంగం 8 రెట్లు వృద్ధితో 80 బిలియన్ డాలర్ల బయో-ఎకానమీకి చేరుకోవడం కేంద్ర ప్రభుత్వ నిరంతర కృషి ఫలితం వల్ల సాధ్యం అయింది. ఇప్పుడు కొత్త లక్ష్యాలతో ముందుకు సాగడానికి సమయం ఆసన్నమైంది, బయోటెక్ స్టార్ట్-అప్ ఎక్స్ పో వంటి పెద్ద కార్యక్రమం ఈ దిశలో ఒక ముందడుగు. జూన్ 9న దీన్ని ప్రారంభించిన ప్రధాని నరేంద్ర మోదీ, "బయోటెక్ గ్లోబల్ ఎకోసిస్టమ్‌లో టాప్-10 దేశాల లీగ్‌కి చేరుకోవడానికి భారతదేశం ఎంతో దూరంలో లేదని అన్నారు.


కోవిడ్ క్లిష్ట కాలంలో, దేశంలో అందుబాటులో ఉన్న వైద్య పరికరాలు, వైద్యం, మౌలిక సదుపాయాలు, వ్యాక్సిన్ పరిశోధన, తయారీ సమర్థత గురించి దేశంలో సందేహాలు తలెత్తినప్పుడు, భారతదేశం ఎవరూ ఊహించనిది సాధించింది. బయోటెక్, అన్ని ఇతర రంగాలతో ప్రభుత్వం, పరిశ్రమల సమన్వయం కొత్త విజయగాథను లిఖించింది. అయితే ఈ అద్భుత విజయం వెనుక బయోటెక్ వంటి రంగాలపై ప్రత్యేక దృష్టి సారిస్తూ 8 సంవత్సరాల కృషి ఉంది. స్టార్ట్-అప్ ఇండియా, అటల్ ఇన్నోవేషన్ మిషన్, మేక్ ఇన్ ఇండియా, సెల్ఫ్-రిలెంట్ ఇండియా వంటి కార్యక్రమాల నుండి బయోటెక్ రంగం ఊపందుకుంది. ఈ ప్రయత్నాలకు కొత్త దిశానిర్దేశం చేస్తూ, బయోటెక్ స్టార్ట్-అప్ ఎక్స్ పో జూన్ 9-10 తేదీల్లో ఢిల్లీలోని ప్రగతి మైదాన్‌లో నిర్వహించారు. దీనిని ప్రారంభిస్తూ, ప్రధాని నరేంద్ర మోదీ మాట్లాడుతూ, "మన ఐటీ నిపుణుల నైపుణ్యం, ఆవిష్కరణలకు సంబంధించి ప్రపంచం మన నిపుణులను ఎంతో ఎత్తులో చూస్తోంది. అదే విశ్వాసం ఇదే ఖ్యాతి, ఈ దశాబ్దంలో భారతదేశ బయోటెక్ రంగంలో కూడా చోటుచేసుకుంది"

దేశంలో ఈ రంగం అభివృద్ధికి బయోటెక్నాలజీ ఇండస్ట్రీ రీసెర్చ్ అసిస్టెన్స్ కౌన్సిల్ (బిరాక్) సహకారం గురించి కూడా ప్రధాన మంత్రి వివరించారు. ఈ అమృత కాలంలో దేశం కొత్త తీర్మానాలు చేస్తోందని, దేశాభివృద్ధిలో బయోటెక్ పరిశ్రమ పాత్ర చాలా ముఖ్యమైనదని ప్రధాన మంత్రి అన్నారు. ■

### బయోటెక్ రంగంలో అనంతమైన అవకాశాలు...

బయోటెక్నాలజీకి సంబంధించి ప్రపంచంలోని మొదటి 12 గమ్యస్థానాలలో భారతదేశం ఉంది. అలాగే ఇండో-పసిఫిక్‌లో మూడవ స్థానంలో ఉంది. గ్లోబల్ ఇన్నోవేషన్ ఇండెక్స్ 46వ స్థానానికి మెరుగుపడటంతో, భారతదేశ బయో-ఆర్థిక వ్యవస్థ సంవత్సరానికి రెండంకెలలో పెరుగుతోంది, 2018లో 51 బిలియన్లతో పోలిస్తే 2021లో 81 బిలియన్లకు చేరుకుంది. మనం 2025 నాటికి 150 బిలియన్ల లక్ష్యాన్ని చేరుకుంటున్నాము. కోవిడ్ సంవత్సరాల్లో రెండంకెల వృద్ధి. బయోటెక్ ఇంక్యుబేటర్ల సంఖ్య, మొత్తం నిధులు కూడా దాదాపు 7 రెట్లు పెరిగాయి. 2014లో మన దేశంలో కేవలం 6 బయో ఇంక్యుబేటర్లు ఉంటే నేడు వాటి సంఖ్య 75కి పెరిగింది. 8 ఏళ్ల క్రితం మన దేశంలో 10 బయోటెక్ ఉత్పత్తులు ఉండేవి. నేడు వాటి సంఖ్య 700 దాటింది.

బయోటెక్ స్టార్ట్-అప్ లో పెట్టుబడిదారుల సంఖ్య 9 రెట్లు పెరిగింది



పుణెలోని సంత్ తుకారామ్ మందిర్‌లోని విప్లవకారుల గ్యాలరీ ప్రారంభం

# అభివృద్ధితో పాటు వారసత్వ పరిరక్షణకు చర్యలు



ఆధునిక సాంకేతికత, మౌలిక సదుపాయాలు గత ఎనిమిది సంవత్సరాలలో భారతదేశ అభివృద్ధికి పర్యాయపదాలుగా మారాయి. ఫలితంగా, భారతదేశ గొప్ప సంప్రదాయం, సంస్కృతిని పరిరక్షించే పని సమాంతరంగా పూర్తయింది. కేదార్‌నాథ్ నుండి కాశీ విశ్వనాథ దేవాలయం వరకు హైదరాబాద్‌లోని శ్రీరామానుజాచార్యుల విగ్రహం వరకు దీనికి ఉదాహరణలు ఉన్నాయి. ఈ జాబితాలో ఇప్పుడు మహారాష్ట్రలోని గొప్ప శ్రీశాంత్ తుకారామ్ మహారాజ్ రాక్ టెంపుల్ పేరు కూడా చేరింది. "అభివృద్ధి, వారసత్వం రెండూ కలిసి ముందుకు సాగేలా మేము నిర్ధారిస్తున్నాము" అని జూన్ 14న ప్రారంభోత్సవం సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు.

సంత్ తుకారామ్ వార్కారీ అనే పంథాకి చెందిన ఒక సదాచారి, కవి, అతను అభ్యంగ్స్ (భక్తి పాటలు అని కూడా పిలుస్తారు), భక్తి కవిత్వం, కీర్తనలు, ఆధ్యాత్మిక గీతాల ద్వారా ప్రజలను జ్ఞానోదయం చేశాడు. దేహూలో నివసించిన సంత్ తుకారామ్ మహారాష్ట్ర భక్తి ఉద్యమానికి పునాది వేసినట్లు చెబుతారు. సాహిత్యంలో ఆయన స్థానం కేవలం వార్కారీ వర్గంలోనే కాకుండా ప్రపంచమంతటా అసాధారణమైనది. అతని అభ్యాసాలు ఆంగ్లంలోకి కూడా అనువాదం అయ్యాయి. అతని మరణం తరువాత, ఒక రాతి దేవాలయం నిర్మించారు. ఇటీవల దీనిని తిరిగి అభివృద్ధి చేశారు, దీనిని ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభించారు. ఆలయంలో సంత్ తుకారామ్ విగ్రహం కూడా ఉంది. సంత్ తుకారామ్ విఠల్ లేదా విష్ణువు భక్తుడు, వైష్ణవానికి కట్టుబడి ఉండేవాడు. సంత్ తుకారామ్ భక్తిపదాల నుండి అనేక కూర్పులను నేటికీ చూడవచ్చు. అతని గౌరవార్థం, భారత ప్రభుత్వం 2002లో రూ. 100 వెండి నాణేన్ని విడుదల చేసింది. "నేడు, స్వాతంత్ర్యం వచ్చిన 75వ సంవత్సరంలో, దేశం తన లక్ష్యాలను 100 శాతం సాధించాలని సంకల్పించింది" ఆలయ ప్రారంభోత్సవంలో ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు.

వారసత్వ పరిరక్షణ ప్రయత్నాలు: పంఢర్‌పూర్ నుండి చార్ ధామ్ వరకు;
రామమందిరం నుండి రామాయణ సర్క్యూట్ వరకు..

- పంఢర్‌పూర్ పాల్కి మార్గ్ ఆధునికీకరించబడుతోంది. చార్‌ధామ్ యాత్ర కోసం కొత్త రహదారులు నిర్మాణం అవుతున్నాయి. ప్రసాద్ పథకం కింద దేశవ్యాప్తంగా తీర్థయాత్రలు, పర్యాటక ఆకర్షణలు అభివృద్ధి అవుతున్నాయి.
- అయోధ్యలో రామమందిరం కూడా నిర్మితమవుతోంది; కాశీ విశ్వనాథ్ ధామ్ కాంప్లెక్స్ కొత్త రూపం దాల్చింది. సోమనాథ్‌లో గణనీయమైన అభివృద్ధి పనులు జరిగాయి.
- రామాయణ సర్క్యూట్‌లో మహర్షి వాల్మీకి రామాయణంలో పేర్కొన్న ప్రదేశాలు ఉన్నాయి.
- ఈ ఎనిమిదేళ్లలో బాబా సాహెబ్ అంబేద్కర్ కోసం ఐదు తీర్థయాత్రలు కూడా అభివృద్ధి చెందాయి.

"సాధువుల "సత్సంగం" (పవిత్రమైన సమావేశం) మానవ జన్మలో అత్యంత అరుదైన విశేషమని మన గ్రంథాలలో చెప్పబడింది. సాధువుల అనుగ్రహం పొందితే స్వయంభువుగా భగవంతుని సాక్షాత్కారం కలుగుతుంది. నేను ఈ పవిత్ర తీర్థయాత్ర దేహూకు వచ్చిన తర్వాత ఇప్పుడు అదే అనుభూతిని పొందుతున్నాను"

**-నరేంద్ర మోదీ**
ప్రధాన మంత్రి

## జల్ భూషణ్ భవన్, గ్యాలరీ ప్రారంభం

1885 నుండి మహారాష్ట్ర గవర్నర్ అధికారిక నివాసంగా ఉన్న ముంబైలోని రాజ్ భవన్‌లోని జల్ భూషణ్ భవన్‌ను కూడా ప్రధాని అంకితం చేశారు. ఈ భవనం జీవితకాలం ముగిసినప్పుడు, దానిని కూల్చివేసి, పాత భవనాలన్నింటినీ కలిపి కొత్త భవనాన్ని నిర్మించారు. ప్రత్యేక వస్తువులు భద్రపరిచారు. ముంబయిలో విప్లవకారుల గ్యాలరీని కూడా ప్రధాని జాతికి అంకితం చేశారు. వాస్తవానికి, 2016లో, రాజ్‌భవన్‌లో ఒక బంకర్ బయటపడింది, దీనిని గతంలో బ్రిటిష్ వారు ఆయుధాలు, మందుగుండు సామగ్రి కోసం రహస్య నిల్వ కేంద్రంగా ఉపయోగించారు. బంకర్ 2019లో పునర్నిర్మించబడింది. స్వాతంత్ర్య సమరయోధులు విప్లవకారుల సహకారాన్ని స్మరించుకోవడానికి గ్యాలరీ బంకర్ ఒక రకమైన మ్యూజియంగా రూపొందించారు.

నిజానికి, దేశంలో ప్రస్తుతం అమలులో ఉన్న పేదల కోసం పథకాలు విద్యుత్, నీరు, గృహనిర్మాణం, చికిత్స వంటి ప్రాథమిక అవసరాలతో ముడిపడి ఉన్నాయి. వీటిని అందరికీ అందుబాటులోకి తేవాలని ప్రభుత్వం భావిస్తోంది. అదేవిధంగా, దేశం పర్యావరణ, నీటి సంరక్షణ, నదుల పొదుపు ప్రచారాలను ప్రారంభించింది, అలాగే ఆరోగ్యకరమైన భారతదేశం కోసం ప్రతిజ్ఞ చేసింది. ఈ తీర్మానాలను కూడా అమలు చేయాలని ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉంది. ఈ తరుణంలో, వార్కారీ సాధువుల ఆదర్శాల ఆధారంగా దేశం కూడా ప్రచారం ద్వారా సహజ వ్యవసాయాన్ని ప్రోత్సహిస్తోంది. అంత్యోదయ తీర్మానం వార్కారీ సాధువు తుకారామ్ వల్ల ప్రభావితమైంది, అతని గురించి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ "అతని ఆదర్శాలు చాలా మందికి స్ఫూర్తినిస్తాయి" అని చెప్పారు. ఇతరులకు సహాయం చేయడానికి, దయగల సమాజాన్ని నిర్మించడానికి అవి మనల్ని ప్రేరేపిస్తాయి. తుకారామ్ జీ వంటి సాధువులు ఛత్రపతి శివాజీ మహారాజ్ వంటి జాతీయ వీరుల జీవితాలపై ప్రభావం చూపారు. స్వాతంత్ర్య పోరాటంలో వీర్ సావర్కర్ జైలుకెళ్లినప్పుడు చిప్లీలాగా చేతికి సంకెళ్లు ఆడుతూ తుకారామ్ అభంగ్ పాడేవాడు. తన మహారాష్ట్ర పర్యటనలో, ప్రధాని నరేంద్ర మోదీ తుకారామ్ మహారాజ్ ఆలయాన్ని ప్రారంభించారు, జల్ భూషణ్ భవన్ మరియు విప్లవకారుల గ్యాలరీని ప్రారంభించారు. ముంబై సమాచార్ ద్విశతాబ్ది ఉత్సవంలో కూడా పాల్గొన్నారు.

### ముంబయి సమాచార్ గత 200 సంవత్సరాలుగా నిరంతర ప్రచురణ

ముంబైలోని బాంద్రా కుర్లా కాంప్లెక్స్ లో జరిగిన ముంబై సమాచార్ ద్విశతాబ్ది ఉత్సవంలో ప్రధాని నరేంద్ర మోదీ పాల్గొన్నారు. ఫర్దుంజీ మర్జబాంజీ జూలై 1, 1822న ముంబై సమాచార్ ను వారపత్రికగా ప్రచురించడం ప్రారంభించారు. ఇది 1832లో దినపత్రికగా మారింది. ఈ వార్తాపత్రిక 200 సంవత్సరాలుగా నడుస్తోంది. ఈ అసాధారణ విజయానికి గుర్తుగా, ఒక తపాలా స్టాంపును కూడా విడుదల చేశారు. ■

## 'అగ్నిపథ్ ' రక్షణ రంగంలో కొత్త ఉద్యోగాలకు బాటలు

# శక్తివంతమైన యువత సంసిద్ధం

ఏ దేశానికైనా యువత వెన్నెముక. యువతలోని ఆలోచనలు, సృజనాత్మకతతో నిండి ఉంటుంది. ప్రపంచంలోని ఏ దేశమూ తన యువశక్తి సామర్థ్యాలను ఉపయోగించకుండా బలంగా ఉండజాలదు. ఈ విషయంలో, భారతదేశం భౌగోళికంగా చూసినా, ఇది ప్రపంచంలోనే అత్యంత యువ దేశంగా పరిగణించబడుతుంది. యువతకు సాధికారత కల్పించాలనే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం రెండు కీలక నిర్ణయాలు తీసుకుంది. మొదటిది- యువతకు సాయుధ బలగాలలో 4 సంవత్సరాల సర్వీసుకు అవకాశం కల్పించే 'అగ్నిపథ్ ' పథకం, రెండవది.. వచ్చే ఏడాదిన్నర కాలంలో కేంద్ర ప్రభుత్వం, దాని శాఖల ఆధ్వర్యంలో మిషన్ మోడ్‌లో 10 లక్షల కొత్త ఉద్యోగాలు ఇవ్వడం.



భారతదేశ యువశక్తిని క్రమశిక్షణ, నైపుణ్యం, ఆర్థికంగా శక్తివంతం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం క్రమం తప్పకుండా అనేక చర్యలు తీసుకుంటోంది. ఇప్పుడు యువత తమ కలలను సాకారం చేసుకోవడానికి కొత్త దిశానిర్దేశం చేసే లక్ష్యంతో, 'అగ్నిపథ్' పథకం ప్రారంభించింది. జూన్ 14న రక్షణ వ్యవహారాల కేబినెట్ కమిటీ ఈ ప్రణాళికను ఆమోదించింది. ఈ పథకం కింద, 17.5 సంవత్సరాల మరియు 21 సంవత్సరాల మధ్య వయస్సు గల యువతకు 4 సంవత్సరాల పాటు సాయుధ దళాలలో చేరడానికి అవకాశం ఇస్తారు. రిక్రూట్‌మెంట్ ప్రక్రియలో మొదటి సంవత్సరంలో రెండేళ్ల వయస్సు సడలింపు ఉంటుంది.

### ఈ సైనికులను అగ్నివీరులు అని పిలుస్తారు

- సిపాయి పదవికి కొత్త రిక్రూట్‌మెంట్‌లు ఇప్పుడు అగ్నిపథ్ పథకం కింద నిర్వహిస్తారు. దాని కింద నియమితులయ్యే సైనికులను అగ్నివీర్ అని పిలుస్తారు.
- ఆర్మీలో 4 ఏళ్ల పాటు పనిచేసే అవకాశం ఉంటుంది, అయితే వారిలో 25 శాతం మందికి ఎక్కువ కాలం ఆర్మీలో పనిచేసే అవకాశం లభిస్తుంది. అంటే, 4 సంవత్సరాల తర్వాత, ఈ సైనికులలో 25 శాతం మంది సాయుధ దళాలలో 15 సంవత్సరాల శాశ్వత కమిషన్‌కు అర్హులు.
- నాలుగు సంవత్సరాల సర్వీస్ తర్వాత, వారు కార్పొరేట్ ప్రపంచంలో కొత్త ఉద్యోగాన్ని సంపాదించడంలో సహాయపడేలా ఒక మొత్తం పొందడంతో పాటు, సాంకేతిక సామర్థ్యం యొక్క ధ్రువపత్రం పొందుతారు. ఈ పథకం కింద మొదటి రిక్రూట్‌మెంట్ 90 రోజుల్లో ప్రకటిస్తారు.

### మెరిట్ ఆధారంగా రిక్రూట్‌మెంట్

- అగ్నివీరుడు కావడానికి, దేశంలోని 10వ మరియు 12వ తరగతి ఉత్తీర్ణులైన 17.5 నుండి 21 సంవత్సరాల మధ్య వయస్సు గల యువత దరఖాస్తు చేసుకోవచ్చు.

- అగ్నిపథ్ పథకం కింద, ఆర్మీ, ఎయిర్‌ఫోర్స్, నేవీలో రిక్రూట్‌మెంట్ కోసం ఆల్-ఇండియా మెరిట్ ఆధారిత రిక్రూట్‌మెంట్ పథకం ప్రవేశపెట్టబడుతుంది. 10వ తేదీ తర్వాత అగ్నివీరుడుగా మారే యువతకు సైన్యం నుంచే 12వ తరగతి సర్టిఫికెట్ వస్తుంది.
- ఈ పథకం కింద, నాలుగు సంవత్సరాల కాలానికి ఈ ఏడాది సుమారు 46,000 మంది యువతను నియమించనున్నారు. రిక్రూట్‌మెంట్ ప్రక్రియలో మహిళలు కూడా పాల్గొనవచ్చు. ఇటువంటి నియామకాలు ప్రతి సంవత్సరం నిర్వహిస్తారు.

## జీతం మరియు సౌకర్యాలు

- మొదటి సంవత్సరంలో, అగ్నివీరులకు నెలవారీ రూ. 30,000 జీతం లభిస్తుంది. అందులో రూ.9,000 సేవా నిధిలో జమ అవుతాయి. ఆర్మీ కూడా అంతే మొత్తాన్ని అగ్నివీరుల ఖాతాలో జమ చేస్తుంది. రెండో ఏడాది నెలకు రూ.33,000, మూడో ఏడాది నెలకు రూ.36,500, నాలుగో ఏడాది నెలకు రూ.40,000 చెల్లిస్తారు. దానితో పాటు, నిబంధనల ప్రకారం రేషన్, యూనిఫాం, ప్రయాణ భత్యం ఇస్తారు.
- నాలుగు సంవత్సరాలు పూర్తయిన తర్వాత అగ్నివీరులకు సేవా నిధిగా రూ.11.71 లక్షలు చెల్లిస్తారు. ఇది పన్ను రహితంగా ఉంటుంది. అగ్నివీరుకు పెన్షన్ లేదా గ్రాట్యుటీ ప్రయోజనం ఉండదు.
- నాన్-కంట్రిబ్యూటరీ జీవిత బీమా కవరేజ్ రూ. 48 లక్షలు. అదనపు ఎక్స్‌గ్రేషియా, సైనిక సేవలో మరణిస్తే రూ.44 లక్షల వైకల్య పరిహారం ఇస్తారు. వారికి 75, 50, 25 శాతం వైకల్యంపై ఏకమొత్తంగా వరుసగా రూ. 44 లక్షలు, రూ.25 లక్షలు, రూ.15 లక్షలను అందజేస్తారు.

## నైపుణ్యాభివృద్ధి దిశగా కార్యక్రమాలు

- ఈ పథకం కింద రిక్రూట్ అయిన అగ్నివీరులు తమ ఉద్యోగ పదవీకాలం పూర్తయిన తర్వాత ఇతర రంగాలలో ఉద్యోగ అవకాశాలు పెంచే ప్రయత్నం కూడా జరిగింది. వారి ఆర్మీ అసైన్‌మెంట్ సమయంలో సాంకేతిక శిక్షణ, డిప్లొమా లేదా తదుపరి విద్యావకాశాలు కలిపిస్తారు. దీంతో వారు కార్పొరేట్ ప్రపంచంలో ఉద్యోగం పొందడం సులభతరం అవుతుంది.

## సాయుధ బలగాల కోసం ముఖ్యమైన కార్యక్రమాలు

- భారత సైన్యం నుండి ప్రతి సంవత్సరం 60,000 మంది సిబ్బంది పదవీ విరమణ చేస్తున్నారు. సైన్యం ఈ ఖాళీ పోస్టుల కోసం ఓపెన్ రిక్రూట్‌మెంట్ కోసం 100 కంటే ఎక్కువ ర్యాలీలను నిర్వహించింది. ఇప్పుడు అగ్నిపథ్ పథకం ద్వారా వారిని రిక్రూట్ చేసుకోవచ్చు.
- అగ్నిపథ్ పథకం లక్ష్యం సైన్యంలోని ర్యాంక్‌లో పనిచేస్తున్న సైనికుల సగటు వయస్సును తగ్గించడం. ప్రస్తుతం, సైనికుడి సగటు వయస్సు 32 సంవత్సరాలు. ■

## ఏడాదిన్నరలో 10 లక్షల మంది యువతకు కొత్త ఉద్యోగాలు



ప్రభుత్వ ఉద్యోగానికి సిద్ధమవుతున్న అభ్యర్థులకు శుభవార్త. రానున్న 1.5 ఏళ్లలో వివిధ శాఖల్లో పది లక్షల పోస్టులను ప్రభుత్వం భర్తీ చేయనుంది. ఈ రిక్రూట్‌మెంట్ కేంద్ర ప్రభుత్వంలోని వివిధ శాఖలు, మంత్రిత్వ శాఖల క్రింద నిర్వహిస్తారు. అంటే రోజుకు దాదాపు 1850 మందికి ఉపాధి కల్పించనున్నారు. అన్ని శాఖలు, మంత్రిత్వ శాఖలో ఖాళీల స్థితిని సమీక్షించిన తరువాత, ఈ ఉద్యోగాలను మిషన్ మోడ్‌లో ఆర్డర్‌ను ఇచ్చేలా త్వరగా పూర్తి చేయాలని ప్రధాని నరేంద్ర మోదీ ఆదేశించారు. కొత్త ఉద్యోగాలు కేంద్ర ప్రభుత్వ మంత్రిత్వ శాఖలు, పోస్టల్, డిఫెన్స్ (సివిల్), రైల్వే, రెవెన్యూ వంటి విభాగాలలో అందుబాటులో ఉంటాయి. గత ఏడాది, కేంద్ర సహాయ మంత్రి జితేంద్ర సింగ్, రాజ్యసభలో ఒక ప్రశ్నకు సమాధానంగా, మార్చి 1, 2020 నాటికి కేంద్ర ప్రభుత్వ శాఖలలో 8.72 లక్షల పోస్టులు ఖాళీగా ఉన్నాయని చెప్పడం గమనించదగ్గ విషయం. అటువంటి పరిస్థితిలో, ప్రస్తుతం ఈ సంఖ్య దాదాపు 10 లక్షలకు చేరుకునే అవకాశం ఉందని, దీని కోసం రిక్రూట్‌మెంట్ ప్రారంభించాలని ప్రధాని నరేంద్ర మోదీ ఆదేశించారు. కేంద్ర ప్రభుత్వంలోని అన్ని శాఖల్లో మొత్తం 40 లక్షల 4 వేల పోస్టులు ఉన్నాయని, వాటిలో దాదాపు 31 లక్షల 32 వేల మంది ఉద్యోగులను నియమించినట్లు జితేంద్ర సింగ్ చెప్పారు. ఈ విధంగా, 8.72 లక్షల పోస్టుల నియామకం అవసరం.



## డిజిటల్ ఇండియా

# స్వయం-సమృద్ధి దిశగా భారత్ సంకల్పానికి ప్రతీక

సాంకేతికత, ఆవిష్కరణల నుండి పారదర్శకతకు భారతదేశ పరివర్తనలో డిజిటల్ ఇండియా ఒక శక్తివంతమైన సాంకేతిక పరిష్కారం. ఇది 21వ శతాబ్దంలో భారత్ సంకల్పం, స్వావలంబన, సాధికారతకు చిహ్నంగా కూడా మారింది. ప్రపంచ సంక్షోభం మధ్య పౌరులకు నగదు రహిత, డిజిటల్ ఎకానమీ ద్వారా సాధికారత కల్పించడంలో అగ్రగామిగా నిలిచిన ప్రధాని నరేంద్ర మోదీ కంటే డిజిటల్ శక్తిని ఎవరు బాగా అర్థం చేసుకుంటారు? అందుకే ప్రధాని మోదీ జూలై 1, 2015న డిజిటల్ ఇండియాను ప్రారంభించారు. ప్రభుత్వం, ప్రజలు, వ్యవస్థలు, సౌకర్యాలు, సమస్యలు, పరిష్కారాల మధ్య అంతరాన్ని తగ్గించడం ద్వారా డిజిటల్ ఇండియా సాధారణ పౌరులకు సాధికారతను ఇస్తుంది.

డిజిటల్ ఇండియా అంటే సమయం, శ్రమ, డబ్బు ఆదా అవుతుంది. డిజిటల్ ఇండియా అంటే వేగవంతమైన, పరిపూర్ణమైన లాభం చేకూర్చేది. డిజిటల్ ఇండియా అంటే కనీస ప్రభుత్వం, గరిష్ట పాలన. వేగము, పరిమాణ స్థాయికి ప్రాధాన్యత ఇచ్చేలా డిజిటల్ ఇండియా కోసం మౌలిక సదుపాయాలు రూపుదిద్దుకుంటున్నాయి.

నరేంద్ర మోదీ,
ప్రధాన మంత్రి.


ఉత్తరప్రదేశ్‌లోని షాజహాన్‌పూర్‌లోని కామన్ సర్వీస్ సెంటర్ (సిఎస్‌సి) యజమాని గుర్దీప్ సింగ్ తనకు వేరే ఆదాయ వనరులు లేనప్పుడు ఈ పనిని ప్రారంభించాడు. ఇప్పుడు అతను 20 మందికి ఉపాధి కల్పిస్తున్నాడు. లడఖ్‌కు చెందిన జోంద్రో ఎం. సంగ్మా పెన్షన్ కోసం లైఫ్ సర్టిఫికేట్ సమర్పించడానికి సంవత్సరానికి ఒకసారి తన ఇంటి నుండి రెండు మూడు కిలోమీటర్ల దూరం ప్రయాణించి బ్యాంకుకు వెళ్లాల్సి వచ్చేది. "నేను ఉమంగ్ యాప్‌ని డౌన్‌లోడ్ చేసాను ఇప్పుడు ఇంట్లో కూర్చొని లైఫ్ సర్టిఫికేట్‌ను డిజిటల్‌గా సమర్పించగలుగుతున్నాను" అని అతను వివరించాడు. ఉమాంగ్ యాప్‌ని డౌన్‌లోడ్ చేసుకోవాలని, ఆమోదించబడిన బయోమెట్రిక్ పరికరాలను కొనుగోలు చేయాలని సంగ్మా ప్రతి ఒక్కరికి సలహా ఇస్తున్నారు. అదేవిధంగా, బీహార్‌కు చెందిన ఐటి ప్రొఫెషనల్ చందన్ కుమార్ డిజిలాకర్‌లో పార్క్ చేసిన రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్ (ఆర్‌సి)తో ప్రమాదానికి గురైన కారుకు బీమా క్లెయిమ్‌ను అందుకున్నాడు. అతను 2016లో కారు కొనడానికి బ్యాంకు నుండి డబ్బు తీసుకున్నాడు. అతను బ్యాంకు రుణాన్ని చెల్లించాడు, కానీ లాక్‌డౌన్ కారణంగా, గుర్గావ్‌లోని అతని అద్దె ఇంటికి ఆ మేరకు అధికారుల లేఖ అతనికి చేరలేదు. 2021లో కారు క్రాష్ అయినప్పుడు, బీమా కంపెనీ అంగీకరించిన బీమా క్లెయిమ్‌ను ఫైల్ చేయడానికి డిజిలాకర్ లో ఉన్న ఆర్.సి ఉపయోగించగలిగారు.

జూలై 1, 2015న ప్రారంభించిన ప్రధాని నరేంద్ర మోదీ డిజిటల్ ఇండియా కార్యక్రమం ప్రజల జీవితాలను ఎలా సులభతరం చేసిందో చెప్పడానికి ఇవి కొన్ని ఉదాహరణలు. కనిష్ట ప్రభుత్వం- గరిష్ఠ పాలనతో దేశంలో సులభంగా వ్యాపారం చేయడం, సులభంగా జీవించడం నిరంతరం మెరుగుపడుతోంది. పారదర్శకత వచ్చింది, అవినీతిని అంతమొందించేందుకు డిజిటల్ ఇండియా కృషి చేస్తోంది. డిజిటల్ ఇండియా అనేది శక్తివంతమైన భారతదేశానికి భారత్ కు

## ఈ కింద డేటా ద్వారా డిజిటల్ ఇండియా ఆవశ్యకతను అవగతం చేసుకుందాం:

### ప్రత్యక్ష ప్రయోజన బదిలీ :

2014-2015 ఆర్థిక సంవత్సరం నుంచి జూన్ 2, 2022 వరకు దాదాపు రూ. 2.27 లక్షల కోట్లు నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లోకి జమ అయ్యాయి. డబ్బు పక్క దారి పట్టేలా జరిగే అవినీతి అంతం కాబోతోంది.



- దేశవ్యాప్తంగా 132 కోట్ల మంది నివాసితులకు ఆధార్ నంబర్లు జారీ చేయబడ్డాయి.
- ప్రభుత్వ ఇ-మార్కెట్‌ప్లేస్ (జిఇఎమ్)లో రూ. 25.52 లక్షల కోట్ల విలువైన వస్తువులు ఆర్డర్ చేయబడ్డాయి.
- ఈ ప్లాట్‌ఫారమ్ 40 లక్షల కంటే ఎక్కువ మంది వ్యాపారులను కలుపుతుంది.
- డిజిలాకర్ 92.3 మిలియన్లకు పైగా వినియోగదారులను కలిగి ఉంది, 5.10 బిలియన్ పత్రాలను పంపిణీ చేసింది.
- భారత్ నెట్ ప్రాజెక్ట్‌లో భాగంగా దేశవ్యాప్తంగా 1.77 లక్షలకు పైగా గ్రామ పంచాయతీల్లో ఆప్టికల్ ఫైబర్ కేబుల్స్, సంబంధిత పరికరాలను అమర్చారు.
- 2014 నుండి, ఇ-జీవన్ ప్రమాణ్ ద్వారా సుమారు 5.70 కోట్ల సర్టిఫికెట్లు జారీ అయ్యాయి.
- దేశంలో ఒకే మండి అనే ఆలోచనతో స్థాపించబడిన ఈ-నామ్ ప్లాట్‌ఫారమ్‌లో 1.73 కోట్ల మంది రైతులు నమోదు చేసుకున్నారు.
- దేశవ్యాప్తంగా 45.55 కోట్లకు పైగా జన్ ధన్ ఖాతాలు తెరిచారు.
- 4.94 లక్షల ఉమ్మడి సేవా కేంద్రాలు (సిఎస్సిలు) స్థాపించబడ్డాయి, ఇవి ఉపాధి మరియు సేవలు రెండింటినీ అందిస్తాయి.
- ఇండియా పోస్ట్ పేమెంట్ బ్యాంక్ ద్వారా బ్యాంక్ ఆప్కే ద్వార్ సేవా కింద 1.02 లక్షలకు పైగా పోస్ట్ పేమెంట్ బ్యాంకులు ఏర్పాటు చేయబడ్డాయి.
- నేషనల్ స్కాలర్‌షిప్ పోర్టల్ 8.39 కోట్ల దరఖాస్తులు ధృవీకరించింది
- ఉమంగ్ మొబైల్ యాప్‌లో 279 కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ శాఖల నుండి 20,527 సేవలు, అలాగే 33 రాష్ట్ర ఏజెన్సీల నుండి 1417 సేవలు ఉన్నాయి.
- ఇ-సిగ్నేచర్ సర్వీస్ ద్వారా ఫిబ్రవరి 2022 నాటికి దాదాపు 29 కోట్ల ఇ-సంతకాలు జారీ అయ్యాయి.

**యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్ (యుపిఐ):**

ఒకే మొబైల్ అప్లికేషన్ ద్వారా, ఈ డిజిటల్ చెల్లింపు ప్లాట్‌ఫారమ్‌లో బహుళ బ్యాంకుల ఖాతాలను లింక్ చేయవచ్చు. ఫిబ్రవరి 2022 వరకు, 229 బ్యాంకులు యుపిఐ సేవలో చేరాయి.

**మొబైల్ హ్యాండ్‌సెట్ తయారీ:**

భారతదేశం ఇప్పుడు మొబైల్ హ్యాండ్‌సెట్‌ల ఉత్పత్తిలో ప్రపంచంలో రెండవ అతిపెద్దది. 2014లో, సెల్యులార్ ఫోన్‌లు, విడిభాగాలను ఉత్పత్తి చేసే రెండు కర్మాగారాలు మాత్రమే ఉన్నాయి, ఇవి 2021 నాటికి 200కి పెరిగాయి.

**రూపాయి చెల్లింపు గేట్‌వే:**

రూపే చెల్లింపు గేట్‌వే భారతదేశపు మొట్టమొదటి గ్లోబల్ పేమెంట్ నెట్‌వర్క్. రూపే కార్డులను 70 కోట్ల మంది భారతీయులు ఉపయోగిస్తున్నారు. సింగపూర్, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్, భూటాన్, నేపాల్‌లో కూడా రూపే చెల్లింపు గేట్‌వే అందుబాటులో ఉంది.

**ఇ-డిస్ట్రిక్ట్ మిషన్ మోడ్ ప్రాజెక్ట్ (ఎంఎంపి):**

దేశవ్యాప్తంగా 709 జిల్లాల్లో 3916 ఈ-డిస్ట్రిక్ట్ సేవలు ప్రారంభమయ్యాయి.

## డిజిటల్ ఇండియా ఆవిష్కరణకు ప్రణాళికలు సిద్ధం



**డిజిటల్ కరెన్సీ:** సెంట్రల్ బ్యాంక్ డిజిటల్ కరెన్సీని, అంటే డిజిటల్ రూపాయిని ప్రారంభిస్తున్నట్లుప్రస్తుత ఆర్థిక సంవత్సరం బడ్జెట్‌లో ప్రకటించింది. ప్రస్తుతం మన భౌతిక కరెన్సీ అయిన ఈ డిజిటల్ రూపాయిని RBI నియంత్రిస్తుంది, పర్యవేక్షిస్తుంది.



**ఇ-పాస్‌పోర్ట్ సేవ:** ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో పౌరులు ఇ-పాస్‌పోర్ట్‌లను అందుకోనున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. ఇది ఇ-పాస్‌పోర్ట్ కోసం చిప్ సేకరణను కూడా ప్రారంభించింది, ఇందులో ఎంబెడెడ్ రేడియో ఫ్రీక్వెన్సీ ఐడెంటిఫికేషన్ (ఐఎఫ్ఐ) చిప్, వెనుక కవర్‌లో పొందుపరిచిన యాంటెన్నా ఉన్నాయి.




**5G ఈ సంవత్సరం ప్రారంభించబడుతుంది:** 5G అప్లికేషన్‌లను ప్రయోగాలు చేయడానికి, ప్రదర్శించడానికి రూ.224 కోట్లతో స్వదేశీ 5G టెస్ట్ బెడ్‌ను కూడా ఏర్పాటు చేశారు. ఇప్పుడు 5G స్పెక్ట్రమ్ వేలానికి క్యాబినెట్ ఆమోదం తెలిపింది. 2022లో క్రమంగా 5G నెట్‌వర్క్‌ను ప్రారంభించే ప్రణాళికలు ఉన్నాయి.

## సూపర్ కంప్యూటర్ల వినియోగంలో శక్తివంతమైన అడుగులు

ఆవిష్కరణలు, పరిశోధనలు, అభివృద్ధి పరంగా ప్రతి దేశం విజయానికి సూపర్ కంప్యూటర్లు కీలకం. అందుకే, నేషనల్ సూపర్ కంప్యూటింగ్ మిషన్ (ఎన్ఎస్ఎం)లో భాగంగా, ప్రభుత్వం 2022 చివరి నాటికి 74 ఇన్‌స్టిట్యూట్‌లకు అధిక కంప్యూటింగ్ సౌకర్యాలను అందించాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఎన్ఎస్ఎం ప్రోగ్రామ్ కింద, సెంటర్ ఫర్ డెవలప్‌మెంట్ ఆఫ్ అడ్వాన్స్‌డ్ కంప్యూటింగ్, ఎలక్ట్రానిక్స్ మరియు ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రిత్వ శాఖ పరమ సిద్ధి ఏ1 సూపర్ కంప్యూటర్‌ను అభివృద్ధి చేయడానికి సహకరించింది. 2015లో నిర్మించిన ఈ సూపర్ కంప్యూటర్ దేశంలోనే అత్యంత శక్తివంతమైన, వేగవంతమైన సూపర్ కంప్యూటర్. ప్రపంచంలోని టాప్ 500 సూపర్ కంప్యూటర్ల జాబితాలో ఇది 63వ స్థానంలో ఉంది.


ఈ దశాబ్దంలో భారతదేశం డిజిటల్ సాంకేతిక సామర్థ్యాలు గణనీయంగా మెరుగుపడతాయి. ప్రపంచ డిజిటల్ ఆర్థిక వ్యవస్థలో దాని వాటా వృద్ధి చెందుతుంది. భారతదేశం తన స్వంత 5జి సాంకేతికతను అభివృద్ధి చేస్తోంది. 5G సాంకేతికత ఫలితంగా ప్రపంచం గణనీయమైన మార్పులను చూస్తుంది. డిజిటల్ సాధికారత భారతదేశ యువతను కూడా శక్తివంతం చేస్తోంది, వారు దేశాన్ని కొత్త శిఖరాలకు తీసుకెళ్లడానికి ప్రభుత్వంతో కలిసి పనిచేస్తున్నారు. ఈ దశాబ్దాన్ని "ఇండియాస్ టెకేడ్"గా మార్చడంలో డిజిటల్ ఇండియా సహాయం చేస్తోంది.

నిదర్శనం. డిజిటల్ ఇండియా దేశంలో నిశ్శబ్ద విప్లవానికి నాంది పలుకుతుందని ప్రధాని నరేంద్ర మోదీ అభిప్రాయపడ్డారు. డిజిటల్ లావాదేవీలతో రైతుల జీవితాలు మారిపోయాయి.

డిజిటల్‌గా సాధికారత పొందిన యువత భారతదేశాన్ని ఈ దశాబ్దపు 'టెకెడ్'గా మారుస్తున్నారు. పేదలకు డిజిటల్ ఇండియాపై ఆసక్తి లేదని, చౌక డేటా అని గతంలో వాదించిన వారు ఇప్పుడు 21వ శతాబ్దంలో ఆవిర్భవించిన డిజిటల్ ఇండియా సంబంధించిన శక్తిని చూస్తున్నారు.

నీతి ఆయోగ్ నివేదిక 'న్యూ ఇండియా కోసం వ్యూహం @ 75' ప్రకారం, ప్రభుత్వం 2014 నుండి డిజిటల్ అక్షరాస్యతకు ప్రాధాన్యతనిచ్చింది. జాతీయ డిజిటల్ అక్షరాస్యత మిషన్, డిజిటల్ సాక్షరతా అభియాన్ అనే రెండు పథకాలు అమలు లోకి వచ్చాయి. మార్చి 31, 2022 వరకు 53.67 లక్షల మంది లబ్ధిదారులు ధ్రువీకరణ పొందారు. ప్రధాన మంత్రి గ్రామీణ డిజిటల్ సాక్షరత అభియాన్ లో 6 కోట్ల కుటుంబాలకు డిజిటల్ సాక్షరత చేరువైంది ఈ పథకంలో 5.78 కోట్ల మంది అభ్యర్థులు నమోదు చేసుకున్నారు, వీరిలో 4.90 కోట్ల మంది శిక్షణ పొందారు.

ప్రభుత్వం ఫిబ్రవరి 25, 2021న ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (ఇంటర్మీడియట్ గైడ్‌లైన్స్, డిజిటల్ మీడియా కోడ్ ఆఫ్ కండక్ట్) రూల్స్ 2021ని ప్రకటించింది, దీనిని ఐటీ రూల్స్ 2021 అని కూడా పిలుస్తారు. బహిరంగ, సురక్షితమైన, విశ్వసనీయమైన, జవాబుదారీగా ఉండే ఇంటర్నెట్, డిజిటల్ వినియోగదారులు ఇంటర్నెట్‌ని నిర్ధారించడం ఈ నిబంధనల లక్ష్యం. ■




# ఒకే జాతి ఒకే పన్ను

అంతర్జాతీయంగా ఆందోళనకర పరిస్థితులు నెలకొని, భిన్న ధృవాలుగా విడిపోతున్న ఈ పరిస్థితుల్లో అంతర్జాతీయ వేదికపై భారతదేశం కీలక పాత్ర పోషిస్తోంది. 2014 తర్వాత మొదలైన సంస్కరణల కారణంగా భారతదేశం కీలకంగా నిలిచింది. సాలెగూళ్లలాంటి చట్టాల నుంచి తొలగించడంతో అన్ని రకాల బంధనాలు తెగిపోయాయి. జి.ఎస్.టి అంటే వస్తువులు, సేవల పన్ను సంస్కరణ గురించి మొదట అటల్ బిహారీ వాజ్ పేయి ఆలోచన చేశారు. అయితే ఈ ఆలోచన 17 ఏళ్ల తర్వాత జులై 1, 2017లో వాస్తవ రూపందాల్చింది. జి.ఎస్.టి అనేది వందలాది పన్నుల రూపంలోని బంధనాలను తొలగించింది. అంతే కాదు ఇది దేశంలోని సామాన్య ప్రజల జీవితాల్లోను, వ్యాపార రంగంలోను నూతన సేవలను ప్రవేశపెట్టింది.

నూతన స్థాయిని చేరుకోవడానికి ప్రయత్నించినప్పుడు లేదా దేశ అభివృద్ధి సాధనలో ఒక దశను చేరుకున్న క్రమంలో కొన్ని సమయాలు గుర్తుండి పోతాయి. 17 సంవత్సరాల ప్రయాణాన్ని పూర్తి చేయడం ద్వారా జూన్ 30, జులై 1 తేదీల నాటి రాత్రి సమయంలో దేశం ఒక ప్రత్యేక సమాఖ్యతను ప్రదర్శించింది. మొత్తం దేశానికి ఒక మార్గాన్ని ఏర్పరచడం ద్వారా జి.ఎస్.టి అనేది ఒక ఆర్థిక విప్లవంగా అవతరించింది. ఆర్థిక వ్యవస్థకు నూతన కోణాన్ని అందించింది. దేశంలో కశ్మీరు నుంచి పోర్ట్ బ్లెయిరు దాకా, గుజరాత్ నుంచి అరుణాచల్ ప్రదేశ్ దాకా ఐదు వందల రకాల పన్నులను ఎత్తేయడం ద్వారా ఒక జాతి, ఒకే పన్ను అనే కలను సాకారం చేసుకోవడంలో భారతదేశ నాయకత్వం అత్యంత ప్రధానమైన అడుగు వేసింది.

వస్తువు ఒకటే అయినప్పటికీ దాని ధరలో తేడాల కారణంగా, ఆయా రాష్ట్రాలు వివిధ రకాల పన్ను రేట్లను కలిగి వుండేవి. దాని ఫలితంగా ఆయా రాష్ట్రాల సరిహద్దుల్లోని ప్రజలు ఏ రాష్ట్రంలో పన్నులు తక్కువగా వుంటే ఆ రాష్ట్రాల్లోకి వెళ్లి పెద్ద మొత్తంలో వస్తువులు కొనుగోలు చేసేవారు. అంతే కాదు ఆయా రాష్ట్రాల్లోని వ్యాపారులు వివిధ రకాల పన్నులు, పత్రాల బారిన పడి ఇబ్బందులు పడేవారు. ఇలాంటి బంధనాల నుంచి ప్రజలకు విముక్తి కలిగించడం కోసం జి.ఎస్.టిని అమలు చేయడం జరిగింది. ఎంతో ఘనమైన ఈ నిర్ణయం తీసుకొని ఐదు సంవత్సరాలవుతోంది. జి.ఎస్.టి అమలవుతున్నప్పటినుంచీ పరిస్థితుల్లో అనూహ్యమైన మార్పులు వచ్చాయి. 17 రకాల పన్నులను ఏకం చేయడం జరిగింది. భారతదేశం ఒకే మార్కెట్ గా అవతరించింది. రాష్ట్రాల మధ్యన ప్రధాన రహదారుల్లో ఏర్పాటు చేసే అడ్డంకులు తొలగిపోయాయి. ఎంట్రీ పన్ను లేకపోవడంత ఆయా నగరాల్లోకి ప్రవేశించడం సులభతరమైంది.

వినోదం పేరు చెప్పి పలు రాష్ట్రాలు 35 నుంచి 110 శాతం వరకూ పన్నులు విధించేవి. ఈ పన్నులను గణనీయంగా తగ్గించడం జరిగింది. గతంలో 235 వస్తువులపై పన్ను 35 శాతంగానీ, అంతకన్నా ఎక్కువగానీ వుండేది. వాటిలో పది వస్తువులను మినహాయిస్తే అన్నింటిపైనా పన్నులను 28 శాతానికి తగ్గించడం జరిగింది. మిగతా పది వస్తువులపై పన్నును మరింత తగ్గించి 18 శాతానికి తేవడం జరిగింది. ఏ వస్తువు ధర పెరగకుండా వుండడంకోసం పరిమిత సమయంపాటు పలు రకాల స్లాబులను రూపొందించడం జరిగింది. దాంతో ధరల పెరుగుదల నెమ్మదించింది. నిత్యం ఉపయోగించే వస్తువులపై పన్నులను తొలగించడంగానీ ఐదు శాతం పరిమితికి లోబడేలా చేయడం గానీ జరిగింది. పన్ను పత్రాల దాఖలు, మదింపుల వ్యవహారాలను ఆన్ లైన్ చేయడం జరిగింది. ఇన్ పుట్ టాక్స్ క్రెడిట్ వ్యవస్థ కారణంగా వ్యాపారులు తాము పన్ను చెల్లింపుల పత్రం దాఖలు చేసే సమయంలో ఒకే వస్తువు మీద వేసిన పన్నును క్రెడిట్ పత్రంలో సర్దుబాటు చేసుకోవచ్చు.

భారతదేశాన్ని ఏకం చేయడానికి జి.ఎస్.టి దోహదం చేస్తుంది. దేశవ్యాప్తంగా ఒకే పన్ను వ్యవస్థ కారణంగా దేశంలో వ్యాపార కార్యకలాపాలు పెరిగాయి. దాంతో జిడిపిని సరికొత్త దృక్పథంతో చూడడం జరుగుతోంది. వ్యాపారులు పెద్దవాళ్లు కావచ్చు, చిన్నవాళ్లు కావచ్చు అందరూ చాలా సులువుగా వ్యాపారం చేసుకోగలుగుతున్నారు. పన్ను దాఖలు చేసే వ్యవస్థ సరళమైంది. సులభతరంగా వుంది. ఏక పన్ను వ్యవస్థ కారణంగానే ఇది జరిగింది. జి.ఎస్.టి వ్యవస్థను ప్రవేశపెట్టడం కారణంగా దేశంలో పన్నుల వ్యవస్థ సరళమైంది. అది వ్యాపారుల్లో సరికొత్త ఉత్సాహాన్ని నింపింది. భారతదేశ చరిత్రలో జి.ఎస్.టి అనేది ఒక ప్రధానమైన ఘట్టం. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలైన సందర్భంగా సంబరాలు జరుగుతున్న ఈ సమయంలో 2025 నాటికి దేశంలో 5 ట్రిలియన్ ఆర్థిక వ్యవస్థను సాధించాలనే లక్ష్యానికి ఇది దోహదం చేస్తుంది.

# పన్ను పత్రాల దాఖలులో ఏర్పడే సమస్యలు తొలగిపోయాయి

జి.ఎస్.టి పూర్తి పేరు వస్తువులు మరియు సేవల పన్ను. ఈ వ్యవస్థను జులై 1, 2017న ప్రారంభిస్తూ మాట్లాడిన ప్రధాని నరేంద్ర మోదీ దీన్ని మంచిది మరియు సులభతరమైన పన్ను(గుడ్ అండ్ సింపుల్ ట్యాక్స్) గా అభివర్ణించారు.

| జి.ఎస్.టి రకాలు | జి.ఎస్.టి కంటే ముందు (వ్యాట్) | జి.ఎస్.టి తర్వాత |
|---|---|---|
| కాంట్రాక్ట్ | 317 | 0 |
| ఇన్వాయిస్ | 12 | 1 |
| ప్రకటనలు | 32 | 0 |
| పత్రాలు | 122 | 11 |
| ట్రాన్సిట్ పత్రం | 2 | 0 |
| వర్క్ షీట్ | 4 | 0 |
| ఇన్వాయిస్ ఫార్మాట్ | 5 | 0 |
| రిజిస్టర్ | 1 | 0 |
| మొత్తం | 495 | 12 |

**జి.ఎస్.టి దాఖలు చేసిన పన్ను పత్రాలు పెరిగాయి. దానికి అనుగుణంగానే జి.ఎస్.టి ఆదాయం పెరిగింది. బ్లాక్ మార్కెట్, స్మగ్లింగ్ అక్రమాలు తగ్గుముఖం పట్టాయి. ప్రతి వస్తువు దేశవ్యాప్తంగా ఒకే ధరను కలిగివుంది.**





## వినియోగదారులకు చేకూరే ప్రయోజనాలు

ఒక నివేదిక ప్రకారం దేశంలో జి.ఎస్.టిని ప్రవేశపెట్టిన తర్వాత సగటు భారతీయ కుటుంబం చేసే సగటు నెలవారీ వ్యయంలో 4 శాతం తగ్గుదల నమోదైంది.

| వస్తువులు | జి.ఎస్.టికంటే ముందు పన్ను | Tax rate after GST |
|---|---|---|
| పాల పొడి | 6 శాతం | 5 శాతం |
| టీ | 6 శాతం | 0 |
| గోధుమలు | 2.5 శాతం | 0 |
| పిండి | 3.5 శాతం | 0 |
| పొద్దు తిరుగుడు పువ్వు | 6 శాతం | 5 శాతం |
| చక్కెర | 6 శాతం | 5 శాతం |

## గతంలో ఎన్నడూ లేనివిధంగా పన్నుల వసూలు




## నాలుగు పేర్లతో జి.ఎస్.టి వ్యవస్థ అమలు

**కేంద్ర వస్తువులు మరియు సేవల పన్ను (సి.జి.ఎస్.టి)**
ఒకే రాష్ట్రానికి చెందిన రెండు సంస్థల మధ్యన లావాదేవీలు నడిస్తే కేంద్రంవాటా కింద సిజి.ఎస్.టి చెల్లించాలి

**రాష్ట్ర వస్తువులు మరియు సేవల పన్ను (ఎస్.జి.ఎస్.టి)**
ఒకే రాష్ట్రానికి చెందిన రెండు సంస్థల మధ్యన లావాదేవీలు నడిస్తే రాష్ట్రం వాటా కింద ఎస్.జి.ఎస్.టి చెల్లించాలి

**కేంద్రపాలిత ప్రాంతాల వస్తువులు మరియు సేవల పన్ను (యుటిజి.ఎస్.టి/యు.జి.ఎస్.టి)**
కేంద్రపాలిత ప్రాంతానికి చెందిన ఇద్దరు వ్యాపారులు లేదా సంస్థల మధ్యన లావాదేవీలు నడిస్తే కేంద్రపాలిత ప్రాంతం వాటా కింద యు.టి.జి.ఎస్.టి చెల్లించాలి.

**అనుసంధానిత వస్తువులు మరియు సేవల పన్ను (ఐ.జి.ఎస్.టి)**
రెండు వేర్వేరు రాష్ట్రాలకు చెందిన వ్యాపారుల మధ్యన లావాదేవీలు నడిస్తే అప్పుడు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు కలిపి ఐ.జి.ఎస్.టి రూపంలో పన్నులు చెల్లింపు వుంటుంది. దీన్ని మొదట కేంద్రానికి చెల్లిస్తారు. ఆ తర్వాత కేంద్రం ఆయా రాష్ట్రాల వాటాను చెల్లిస్తుంది. ■



## వైద్యుల దినోత్సవం- జులై 1

# మానవతా మూర్తులు

జీవితం అనేది మనకు భగవంతుడు ఇచ్చిన అతి పెద్ద బహుమతి. కానీ మన ప్రాణం ప్రమాదంలో ఉన్నప్పుడు మనం రక్షణ కోసం వైద్యులను ఆశ్రయిస్తాము. కోవిడ్ మహమ్మారి సమయంలో మనమంతా మన ఇళ్ళకే పరిమితమైనప్పుడు, అంతటి సంక్షోభ సమయంలో కూడా వైద్యులే మనల్ని రక్షించారు. ఒక నివేదిక ప్రకారం మహమ్మారి నుండి మనల్ని రక్షించే ప్రయత్నంలో 1490 మంది వైద్యులు కోవిడ్ తో పోరాడుతూ తమ ప్రాణాలను త్యాగం చేశారు. ఈ సంవత్సరం జూలై 1వ తేదీన జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా వైద్యుల పట్టుదల వారి నిస్వార్థ సేవా స్ఫూర్తికి వందనం చేద్దాం.

> వైద్యుల దినోత్సవాన్ని బి.సి.రాయ్ స్మారకార్థం జరుపుకుంటాము. ఇది మన వైద్యుల, అత్యున్నత ఆదర్శాలకు ప్రతీక. ముఖ్యంగా కోవిడ్ కాలంలో దేశ ప్రజలకు మన వైద్యులు సేవలందించిన తీరు దీనికి ఒక చక్కని ఉదాహరణ. ఈ సందర్భంగా 130 కోట్ల మంది దేశ ప్రజల తరఫున దేశంలోని వైద్యులందరికీ నేను, ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.
>
> - నరేంద్ర మోదీ, ప్రధాన మంత్రి



భారతదేశానికి చెందిన మొట్టమొదటి కోవిడ్ వైరస్ నమూనాను పూణెకి చెందిన నేషనల్ ఇన్స్ టిట్యూట్ ఆఫ్ వైరాలజీ అధినేత ప్రియ అబ్రహం సిబ్బంది 2020 జనవరి 29వ తేదీన ముగ్గురు వ్యక్తుల్లో ఉన్నట్టు గుర్తించింది. ఈ ముగ్గురు వ్యక్తులూ ఊహాన్ నుండి దేశానికి తిరిగివచ్చినవారే. ఇలా కోవిడ్ కేసుల నిర్ధారణ జరగడంతో ఆమెలో ఒకరకమైన భయం ప్రారంభమైంది. ఆ సమయంలో ఈ వ్యాధికి ఎటువంటి చికిత్స లేదు. ప్రియ అబ్రహం ఆమె సిబ్బంది కోవిడ్ తొలి కేసులు ధృవీకరించే సమయానికి దేశంలో పూణెకి చెందిన నేషనల్ ఇన్స్ టిట్యూట్ ఆఫ్ వైరాలజీ ఒక్కటే కోవిడ్ పరీక్షలు నిర్వహించేందుకు సౌకర్యాలు కలిగిన ఏకైక లాబరేటరీ. ఈ తెలియని వ్యాధి భయం నెమ్మదిగా దేశాన్ని మింగేస్తోంది. అలాగే, ఆ సమయంలో దేశంలో ఆరోగ్య మౌలిక సదుపాయాలు అంతంత మాత్రంగానే ఉండడంతో ఇలాంటి సంక్షోభాన్ని ఎదుర్కొనేందుకు దేశం సంసిద్ధంగా లేదు. ఈ కొత్త వైరస్ తో ఎలా పోరాడాలో అప్పటివరకూ ఎవ్వరికీ తెలియదు. వైరస్ పరివర్తనం చెందడం కూడా జరిగింది. కానీ, మన శాస్త్రవేత్తలు, డాక్టర్లు సమర్థవంతమైన ఔషధాలను అభివృద్ధి చేయడం ద్వారా ఈ సమస్యకు పరిష్కారాన్ని కనుగొన్నారు. ఈ మధ్యలో కఠినమైన లాక్ డౌన్ సన్నాహాలు కూడా జరిగాయి. అలాగే ప్రజల జీవితాలను రక్షించడానికి మన వైద్యులు అదనపు గంటలు పని చేయడం ద్వారా

## దేశంలో 195 కోట్ల వాక్సిన్ డోసుల ప్రాముఖ్యత

- వేక్సీన్ మొదటి డోసు ఆఫ్రికా మొత్తానికి ఇచ్చారు. రెండవ డోసు ఆఫ్రికాలో మూడింట ఒకవంతు ఇచ్చారు.
- యూరప్ లో మొత్తం జనాభాకి రెండు డోసులు ఇచ్చినప్పటికీ, 50% మందికి అధనంగా ముందు జాగ్రత్త మోతాదు కూడా ఇచ్చారు.
- ఉత్తర, దక్షిణ అమెరికాలలో జనాభాకు రెండు మోతాదుల టీకా వేసిన తర్వాత కూడా వేక్సీన్ ల నిల్వ గణనీయంగా మిగిలి ఉంటుంది.
- డబుల్ డోసులు ఓషియానా (ఆస్ట్రేలియా, న్యూజిలాండ్, ఇతర దేశాలు) అంతటా 20 సార్లకంటే ఎక్కువ ఇవ్వవచ్చు.

**దేశంలో 89% జనాభా రెండు డోసుల టీకా తీసుకుంది.**

దేశంలో జూన్ 16 నాటికి 195.67 కోట్ల టీకా డోసులు ప్రజలకు అందించారు. అదే సమయంలో 89% పైగా వయోజనులు రెండు డోసుల టీకా తీసుకున్నారు. 12-14 సంవత్సరాల వయసున్న 75% మంది పిల్లలకు మొదటి డోసు వ్యాక్సిన్ కార్యక్రమం పూర్తి అయ్యింది. భారతదేశంలో జూన్ 16 నాటికి 58,215 కోవిడ్ యాక్టివ్ కేసులు ఉన్నాయి. గత 24 గంటల్లో 12,213 కొత్త కేసులు నమోదయ్యాయి. ప్రస్తుత రికవరీ రేటు 98.65 శాతం. స్వల్ప లక్షణాలు ఉన్న కేసులు 2.38 శాతం.

## జాతీయ వైద్యుల దినోత్సవం జూలై 1

భారతదేశంలో జాతీయ వైద్యుల దినోత్సవాన్ని జూలై 1వ తేదీన జరుపుకుంటాము. పశ్చిమబెంగాల్ మాజీ ముఖ్యమంత్రి, దేశంలోనే గొప్ప వైద్యుడిగా పేరుతెచ్చుకున్న డాక్టర్ బిధాన్ చంద్ర రాయ్ జ్ఞాపకార్థం ఈ రోజుని డాక్టర్స్ డే గా జరుపుకుంటాము. ఆయన 1882 జూలై 1వ తేదీన పాట్నాలో జన్మించారు. అతని మరణం కూడా 80 ఏళ్ళ వయసులో అదే రోజు 1962లో సంభవించింది. బిధాన్



చంద్రరాయ్ దేశంలోని గొప్ప వైద్యులలో ఒకరుగా గుర్తింపు పొందారు. వైద్యరంగంలో ఆయన చేసిన సేవలు ప్రపంచ స్థాయి గుర్తింపు పొందాయి. బిధాన్ చంద్ర రాయ్ ఒక డాక్టర్, సామాజిక కార్యకర్త, ఉద్యమకారుడు, స్వాతంత్ర్య సమరయోధుడు, రాజకీయనాయకుడు. బిధాన్ చంద్ర రాయ్ మహాత్మా గాంధీ మాట మీద క్రియాశీల రాజకీయాల్లోకి వచ్చి, స్వాతంత్ర్య పోరాటంలో చురుగ్గా పాల్గొన్నారు. ఆయన గురించి చెప్పేటప్పుడు ఒక విషయాన్ని ప్రముఖంగా ప్రస్తావిస్తు ఉంటారు. అదేమంటే ఆయన సంపాదించినదంతా ప్రజలకే దానం చేసేవారట. డాక్టర్ బిధాన్ చంద్ర రాయ్ కి 1961లో దేశ అత్యున్నత పౌర పురస్కారం భారత రత్న లభించింది. 1991 నుండి భారతదేశంలో ప్రతి సంవత్సరం జూలై 1న డాక్టర్ బిధాన్ చంద్ర రాయ్ గౌరవార్థం జాతీయ వైద్యుల దినోత్సవం జరుపుకుంటారు.

తమను తాము అంకితం చేసుకున్నారు. భారతదేశంలో జనాభా అధికం కావడం వల్ల ఈ సవాళ్ళి ఎదుర్కోవడం మరింత జఠిలమైంది. అయినప్పటికీ, కరోనా సమయంలో, వ్యాధి సంక్రమణ, మరణాల రేటు పరిశీలిస్తే, అభివృద్ధి చెందిన, పెద్ద సంపన్న దేశాలతో పోల్చి చూసినప్పుడు భారతదేశంలో కేసులు, మరణాలు రెండూ సాపేక్షంగా, స్థిరంగా ఉన్నాయి. ఒక జీవితం అకాలంగా ముగిసిపోవడం అనేది విచారకరం అయినప్పటికీ, అదే సమయంలో భారతదేశం కరోనా నుండి లక్షలాది మంది ప్రాణాలను కాపాడింది. ఈ ఘనత అంతా కష్టపడి పనిచేసే వైద్యులకు, ఆరోగ్య కార్యకర్తలు, మన ఫ్రంట్ లైన్ కార్మికులకు దక్కుతుంది.

### రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు సూచనలు

ఇటీవల రెండు వారాలుగా దేశవ్యాప్తంగా కోవిడ్ -19 సంక్రమణ కేసుల సంఖ్య పెరుగుతున్న నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలంటూ కేంద్ర ఆరోగ్య శాఖ కార్యదర్శి రాజేష్ భూషణ్ అన్ని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలను హెచ్చరించారు. కొత్త కేసులు నిరోధించడానికి, నియంత్రించడానికి, కనుగొనడానికీ వీలైనంత త్వరితగతిన పరిపాలనా స్థాయిలో ప్రయత్నాలు కొనసాగించాలని చెప్పారు. ఆరోగ్య మంత్రి మన్సుఖ్ మాండవియా అన్ని రాష్ట్రాల, కేంద్రపాలిత ప్రాంతాల ఆరోగ్య మంత్రులతో చర్చించేందుకు ఒక వీడియో సమావేశం ఏర్పాటు చేశారు. ఆ చర్చలో సుదూర ప్రాంతాల్లో నివసించేవారు, ఇతర అట్టడుగువర్గానికి చెందిన ప్రజలకు భరోసా కల్పించేందుకు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రభుత్వం చేపట్టిన హర్ ఘర్ దస్తక్ 2.0 ప్రచారం, వేగవంతం చేయాలని ఆరోగ్య మంత్రి కోరారు. ■




# ‘భిన్నత్వంలో ఏకత్వం’ అనే మంత్రంతో భారతదేశం స్వాతంత్ర్యాన్ని సాధించింది

భారతదేశ సాంస్కృతిక వారసత్వం, వైవిధ్యం అనేది భాష, ఆహారం, దుస్తుల రూపంలో ఉంటుంది. ఒకప్పుడు ఈ వైవిధ్యాన్నే భారతదేశ బలహీతనగా చరిత్ర పరిగణించింది. కానీ స్వాతంత్ర్యం కోసం జరిగిన అన్వేషణలో మనం భిన్నత్వంలో ఏకత్వమే మా బలం అని ప్రపంచానికి నిరూపించి చూపించాము. స్వాతంత్ర్య సంగ్రామ సమయంలో, గుజరాత్ అయినా, బెంగాల్ అయినా, దక్షిణ ప్రాంతమైనా, ఉత్తర ప్రాంతమైనా దేశంలోని అన్ని ప్రాంతాల ప్రజలు ఐక్యమై ‘ఏక్ భారత్, శ్రేష్ఠ భారత్’ అనే నమ్మకాన్ని ప్రదర్శించారు. ఇది ప్రజల్లో సామాజిక స్పృహను పెంచి, భిన్నత్వంలో ఏకత్వం అనేది స్వాతంత్ర్య సమరయోధులకు మంత్రంగా మారింది.

“

ప్రస్తుతం మనం ‘ఆజాదీ కా అమృత్ మహోత్సవ్’ వేడుకలు జరుపుకుంటున్నాము. వందల ఏళ్ళ బానిసత్వంలో స్వాతంత్ర్యం కోసం ఇంతటి సుదీర్ఘ పోరాటం సాగించడానికి మనకున్న గొప్ప బలం ఏమిటి? మన బలం వదులుకోలేని మన అలవాట్లు, మన బలం మన ఆలోచనలు, ఆచారాలు, జీవన విధానం. మన స్వార్థ ప్రయోజనాల కంటే దేశం, మానవత్వం అనేవే ముఖ్యం అనే భావన పెంపొందించుకోవడమే మన బలం. ‘ఆజాదీ కా అమృత్ మహోత్స’వ్ లో కూడా మనం ఇదే స్ఫూర్తితో ముందుగుసాగుతున్నాము.

- నరేంద్ర మోదీ, ప్రధాన మంత్రి

మనం గొప్ప పోరాటాలు, త్యాగాలతో స్వాతంత్ర్యాన్ని సాధించుకున్నాము. అలాంటి స్వాతంత్ర్య సమరయోధులకు నివాళులర్పించి, వారి ఘన చరిత్రను దేశ పౌరులకు తెలియజేసి విజ్ఞానాన్ని పెంచే ఉద్దేశ్యంతోనే 'ఆజాదీ కా అమృత్ మహోత్సవ్' కార్యక్రమాన్ని జరుపుకుంటున్నాము. 75 ఏళ్ళ క్రితం భారతదేశం స్వాతంత్ర్యాన్ని సాధించింది. భారతదేశం స్వాతంత్ర్య ఉద్యమాన్ని అహింసతో నడిపించి రక్తపాతం లేకుండా కూడా స్వాతంత్ర్యాన్ని సాధించవచ్చని ప్రపంచానికి నిరూపించింది. ప్రధాని నరేంద్ర మోదీ పిలుపు మేరకు ప్రారంభమైన 'ఆజాదీ కా అమృత్ మహోత్సవ్' కింద దేశ వ్యాప్తంగా 25 వేలకు పైగా కార్యక్రమాలు నిర్వహించారు. ఆజాదీ కా అమృత్ మహోత్సవ్ సీరిస్ లో భాగంగా ఈసారి దేశం కోసం సర్వస్వం త్యాగం చేసిన సుమంత్ మెహతా, సుశీల చైన్ త్రెహన్, అమరేంద్రనాథ్ చటర్జీ, అలేఖ్ పాత్ర వంటి సమరయోధుల గురించి తెలుసుకోండి.

# లండన్ నుంచి తిరిగివచ్చి స్వాతంత్ర్యం కోసం పోరాడిన వైద్యుడు

**జననం: 1 జులై 1877, మరణం: 15 డిసెంబర్ 1968**

సుమంత్ మెహతా, తన భార్యను స్ఫూర్తిగా తీసుకుని భారతదేశ స్వాతంత్ర్య పోరాటానికి తన జీవితాన్ని అంకితం చేశారు. ఆయన ఒక వైద్యుడు. పేదల ప్రజల సంక్షేమంకోసం ఎంతగానో కృషి చేశారు. ఆయన వైద్య విద్య ఇంగ్లండ్ లో పూర్తి చేశారు. పై చదువుల కోసం ఇంగ్లండ్ వెళ్ళే ముందే ఆయన వివాహం జరిగింది. ఇంగ్లండ్ నుండి తిరిగి వచ్చాక బరోడా రాజ్ లో ముఖ్య వైద్యాధికారిగా నియమితులయ్యారు.

సుమంత్ మెహతా సతీమణి శారద మెహతా వార్తాపత్రికలకు, మ్యాగజైన్లకు వ్యాసాలు రాసేవారు. అనువాదాలు, బాల సాహిత్యానికి సంబంధించి చిన్న చిన్న కథలు రాసేవారు. అయినప్పటికీ ఆమె ఈ పనులతో సంతృప్తి చెందేవారు కాదు. ఇంతకు మించి దేశానికి ఏదో చేయాలనే కాంక్ష ఆమెలో మెండుగా ఉండేది. భార్యలో ఈ రకమైన అంకితభావాన్ని ప్రేరణగా తీసుకుని సుమంత్ భారత స్వాతంత్ర్యోద్యమంలో పనిచేయాలని నిర్ణయించుకున్నారు. తరువాత ఆయన తన భార్యతో కలిసి మహాత్మాగాంధీని కలుసుకుని స్వాతంత్ర్యోద్యమంలో చురుగ్గా పాల్గొన్నారు. తన యూరప్ పర్యటనలో ఆయన మేడమ్ కామ, శ్యామ్ జీ కృష్ణ వర్మ, వీరేంద్రనాథ్ చటర్జీ వంటి విప్లవకారుల్ని కలుసుకున్నారు. వీరేంద్రనాథ చటర్జీ ఆయన మీద శాశ్వత ముద్ర వేశారు. ఆధ్యాత్మిక భావనలతో ఉన్న రామకృష్ణ పరమహంస, వివేకానంద రచనలు కూడా ఆయన మీద తీవ్ర ప్రభావాన్ని చూపాయి. సుమంత్ భార్య అయిన శారదా మెహతా సాధారణమైన స్త్రీ కాదు.

ఒక భార్యగా, తల్లిగా, చెల్లిగా, కుమార్తెగా, అలాగే సామాజిక కార్యకర్తగా, విద్యావేత్తగా, గొప్ప స్వాతంత్ర్య సమరయోధురాలిగా ఆమె అనేక పాత్రలు పోషించింది. రాబోయే జన్మలో తాను ఆమె కడుపున జన్మించాలని కోరుకుంటున్నానని మహాత్మాగాంధీ ఆమెను ఉద్దేశించి అన్నారు. సుమంత్ మెహతా 1928లో జరిగిన బార్డోలీ సత్యాగ్రహంలో చురుగ్గా పాల్గొన్నారు. ఈ సత్యాగ్రహం సమయంలో సారాభౌన్ ఆశ్రమానికి సంబంధించిన రోజువారీ పరిపాలనా పనులు ఆయన పరుగులుతీస్తూ విజయవంతంగా నిర్వహించిన తీరు వల్లభాయ్ పటేల్, మహాత్మాగాంధీని అమితంగా ఆకట్టుకున్నాయి. ఆ తర్వాత ఆయన భారత స్వాతంత్ర్య ఉద్యమంలో కూడా చురుగ్గా పాల్గొన్నారు. అనేక సార్లు జైలుకెళ్ళారు. శాసనోల్లంఘన ఉద్యమంలో పాల్గొన్నందుకు ఆయన్ని పోలీసులు అరెస్టు చేసి గుజరాత్ లోని జలాల్పూర్ జైల్లో నిర్బంధించారు. స్వాతంత్ర్యోద్యమంలో పాల్గొన్న కారణంగా ఆయన సబర్మతి, విసాపూర్, నాసిక్ జైళ్ళలో సుమారు 5 సంవత్సరాల పాటు గడపవలసి వచ్చింది. పర్యావరణవేత్త, ప్రకృతి ఆరాధకుడు కావడంతో ఆయన దేశీ, ఆయుర్వేద చికిత్సను కూడా ఉద్ఘాటించేవారు.

**సుమంత్ మెహతా 1928లో జరిగిన బార్డోలీ సత్యాగ్రహంలో చురుగ్గా పాల్గొన్నారు.**

సమంత్ మెహతా కలోల్ సమీపంలో సెర్తా గ్రామంలో 1936లో ఒక ఆశ్రమం స్థాపించి, రైతులు, కార్మికులు, గిరిజనుల అభ్యున్నతి, సంక్షేమం కోసం జీవితాంతం పని చేశారు. స్వాతంత్ర్యం వచ్చిన తరువాత ఏ అధికారం కోసం, బిరుదుల కోసం పెనుగులాడకుండా ఆయన, ఆయన భార్య శారద ఇద్దరూ ప్రజల సంక్షేమం కోసం పనిచేసే మార్గాన్నే ఎంచుకుని తమ జీవితాలు వాటికే అంకితం చేశారు.

# అలేఖ్ పాత్ర 18ఏళ్ళ వయసులోనే స్వాతంత్ర్యోద్యమ కార్యక్రమాల్లో పాల్గొనడం ప్రారంభించారు

**జననం: 1 జులై 1923, మరణం: 17 నవంబర్ 1999**

భారత స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొన్న ప్రముఖ నాయకుల్లో అలేఖ్ పాత్ర ఒకరు. ఆయన ఒరిస్సాలోని వివిధ ప్రాంతాలలో జరిగిన పౌర హక్కులు, పర్యావరణ పరిరక్షణ ఉద్యమాల్లో పాల్గొనే విధంగా సామాన్య ప్రజలను ప్రోత్సహించారు. అలేఖ్ పాత్ర ఒరిస్సాలోని పూరిలో 1923 జూలై 1న జన్మించారు. ఆయన చిన్ననాటి నుండే దేశభక్తి స్ఫూర్తి కలిగి ఉండడంతో 18 ఏళ్ళ చిరుప్రాయంలోనే స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొనడం ప్రారంభించాడు. స్వేచ్ఛా పోరాటంలో భాగంగా ఆయన తన స్నేహితులతో కలిసి నిమ్మపాడ పోలీస్ స్టేషన్ కు నిప్పు పెట్టాడని చెబుతారు.

ఈ సందర్భంగా పోలీసులు నిరసనకారులను అడ్డుకునేందుకు కాల్పులు జరపగా వారి సన్నిహితుల్లో ఒకరు అక్కడికక్కడే మరణించారు. అలేఖ్ పాత్రను పోలీసులు అరెస్టు చేసి పూరీ జైలులో నిర్బంధించారు. అక్కడ ఆయన్ని చిత్ర హింసలకు గురి చేశారు. కానీ అతను ఎంతో దృఢ సంకల్పం ఉన్న వ్యక్తి, ఎంత హింసించినా తన మార్గాన్ని మార్చుకోవాలనుకోలేదు. జైలు నుంచి విడుదలైన తరువాత ఆయన తన స్థావరాన్ని కలకత్తాకు తరలించి బ్రిటీష్ వలసవాదానికి వ్యతిరేకంగా అజ్ఞాతంలో ఉంటూ తన పోరాటాన్ని కొనసాగించాడు. అక్కడ అతను ఒక వ్యక్తి కోసం గృహ సేవకుడిగా పని చేశాడు. అయినప్పటికీ తన అండర్ గ్రౌండ్ కార్యకలాపాలు ఆగిపోనివ్వలేదు.

అయితే, అతను కోల్ కతాలో ఎంతో కాలం ఉండలేకపోయాడు. ఆచార్య హరిహర్, గోపబంధు దాస్ లతో కలిసి స్వాతంత్ర్య పోరాటంలో బహిరంగంగా పాల్గొనాలని కోరుకున్నాడు. అదే సమయంలో అతని సహచరులు కూడా అతను అండర్ గ్రౌండ్ లో ఉంటూ పని చేయడం కాకుండా, బ్రిటీష్ వారికి వ్యతిరేకంగా జరుగుతున్న స్వాతంత్ర్య పోరాటంలో బహిరంగంగా పాల్గొనాలని కోరుకున్నారు. దాంతో ఆయన కోల్ కతా నుంచి పూరీకి తిరిగి రావాలని నిర్ణయించుకున్నాడు. అయితే కోల్ కతా నుంచి పూరీకి తిరిగి వస్తుండగా అతన్ని పోలీసులు అరెస్టు చేసి మళ్ళీ జైలుకి పంపారు. జైల్లో ఉన్న సమయంలో మహాత్మా గాంధీ సూచనలు పాటించారు. నూలు వడికి, ఖాదీ నేసి సొంతంగా తన బట్టలు తయారు చేసుకున్నాడు. శుభ్రతను ప్రచారం చేయడం కోసం మరుగుదొడ్లను శుభ్రం చేశాడు. జైలు నుంచి విడుదలయ్యాక హోమ్ అడ్మినిస్ట్రేషన్, ఇతర సర్వోదయ విధులు నిర్వహణ కోసం స్వరాజ్ లో శిక్షణ పొందేందుకు వార్ధా వెళ్ళరు.

అక్కడి నుండి ఒరిస్సాకు తిరిగి వచ్చిన తరువాత సాంఘిక సంస్కరణ కోసం పని చేయడం ప్రారంభించాడు. భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తరువాత ఆయన అనేక అవార్డులు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సన్మానాలు పొందారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తరువాత కూడా ఆయన ప్రజల కోసం సంక్షేమ పనులు కొనసాగిస్తూ నిరంతరం వారి కోసం చురుగ్గా పని చేసేవారు. ఆయన 76 సంవత్సరాల వయసులో 1999, నవంబర్ 17న మరణించాడు.

# అమరేంద్రనాథ్ చటర్జీ దేశ స్వాతంత్ర్య కోసం విప్లవ మార్గాన్ని అనుసరించారు

**జననం: జూలై 1, 1880, మరణం: సెప్టెంబర్ 4, 1957**

అమరేంద్రనాథ్ చటర్జీ యుగాంతర్ అనే విప్లక సంస్థకు చెందిన అగ్రనాయకుల్లో ఒకరు. యుగాంతర్ అనేది ఉద్యమాన్ని అమలు చేయడానికి కావలసిన నిధుల సేకరణ బాధ్యతలు కలిగి ఉన్న ప్రసిద్ధ విప్లవకారుల సంస్థ. ఇతని విప్లవ కార్యకలాపాలు ప్రధానంగా బీహార్, ఒరిస్సా, యునైటెడ్ ప్రావిన్సులకు కేంద్రీకృతమై ఉండేవి. అతను చదువుకునే రోజుల్లో తన ఆలోచనలకు అనుగుణంగా ఉన్న ఎందరో వ్యక్తులను కలుసుకున్నారు. వీరంతా దేశం నుంచి బ్రిటీష్ వారిని తరిమికొట్టడానికి విప్లవాత్మక పద్ధతిని అవలంబించడమే సరైన మార్గంగా విశ్వసించారు. వీరిలో ఉపేంద్రనాథ్ బెనర్జీ , హృషికేష్ కంజిలాల్ ప్రముఖులు.

బ్రిటీష్ బానిసత్వం నుంచి భారతదేశాన్ని విముక్తి చేయాలని బలంగా కోరుకున్న ప్రముఖులలో అమరేంద్రనాథ్ ఒకరు. ఆయన విప్లవ పంథాలోనే అది సాధ్యం అని భావించారు. అందుకే ఆయన యుగంతర్ బృందంలో చేరాడు. వివిధ శాఖల ద్వారా, వివిధ ప్రాంతాలలో ఉండే యువకులను ఒక చోట సమావేశపరచి బ్రిటీష్ వారితో పోరాడగలిగేలా వారిని శారీరకంగా, మానసికంగా దృఢంగా తయారు చేయడమే ఈ గ్రూప్ ప్రధాన కార్యకలాపం. అంతేకాదు, ఈ సంస్థ రహస్యంగా బాంబులు తయారు చేసి, దుష్టులైన బ్రిటీష్ అధికారులను చంపేందుకు కావలసిన ఆయుధాల పంపిణీ, శిక్షణను అందజేయడం వంటివి కూడా చేస్తుంది.

**విప్లవం ద్వారా భారతదేశాన్ని బ్రిటిష్ వారి బానిసత్వం నుండి విముక్తి చేయాలని కోరుకున్న భారత స్వాతంత్ర్య పోరాట యోధుల జాబితాలో అమరేంద్ర నాథ్ ఛటర్జీ పేరు చేర్చబడింది**

ఈ సంస్థలో క్రియాశీల సభ్యులు బ్రిటీష్ వారికి తొత్తులుగా పనిచేసే భారతీయ అధికారులను, దేశ ద్రోహులుగా భావించే వారిని కూడా చంపేవారు. అమరేంద్రనాథ్ చటర్జీ 1880 జూలై 1న పశ్చిమ బెంగాల్ హూగ్లీ లోని ఉత్తరపద గ్రామంలో ఉపేంద్రనాథ్ చటర్జీ ఇంట్లో జన్మించారు. ప్రారంభంలో అతను విప్లవాత్మక కార్యకలాపాల విషయంలో జితేంద్రనాథ్ ముఖర్జీ పక్షాన నిలిచారు. తరువాత 1907లో ఆయన అరబిందో ఘోష్ ను కలుసుకుని, బ్రిటీష్ బానిసత్వం నుంచి దేశ విముక్తి కోసం పూర్తిగా అంకితమయ్యారు. విప్లవకారులకు నిధుల సేకరణలో సహాయం చేయడానికి అతన్ని అరబిందో బాగా ప్రోత్సహించేవారని చెబుతారు. ఆయన 1915లో అండర్ గ్రౌండ్ కి వెళ్ళి 5 సంవత్సరాల పాటు ఉంటూ ఒక ప్రాంతం నుంచి మరో ప్రాంతానికి మారువేషంలో ప్రయాణించేవారని చెబుతారు.

అతన్ని పట్టించిన వారికి 10,000 రూపాయలు బహుమతి కూడా బ్రిటీష్ ప్రభుత్వం ప్రకటించింది. అంతేకాకుండా బెంగాల్ మొదటి మహిళా రాజకీయ ఖైదీ అయిన నానిబాలా దేవి అమరేంద్రకు దూరపు బంధువు. ఆమె అతని ద్వారా ప్రేరణ పొంది విప్లవాత్మక కార్యకలాపాల్లో చురుగ్గా పాల్గొన్నారు. ఆమె చందన్ నగర్ లో ఒక ఇల్లు అద్దెకు తీసుకుని అమరేంద్రనాథ్ చటర్జీకి, యుగాంతర్ సంస్థకు చెందిన ఇతర విప్లవకారులు జాదూ గోపాల్ ముఖర్జీ, శివ్ భూషణ్ దత్ మొదలైన వారికి ఆశ్రయం కల్పించింది. 1923లో అమరేంద్రనాథ్ కొన్ని రోజులు జైల్లో ఉన్నాడు. తర్వాత ఇతరత్రా మార్గాల ద్వారా తన క్రియాశీలత పెంచుకుని ఉత్సాహంగా పని చేశారు. భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తరువాత కూడా ఆయన చురుగ్గా పని చేశారు. ఆయన 1957, సెప్టెంబర్ 4న 77 ఏళ్ళ వయసులో పశ్చిమ బెంగాల్ లో మరణించారు. అమరేంద్రనాథ్ చటర్జీ శిలా విగ్రహాన్ని అతని స్వస్థలమైన ఉత్తరపద ప్రధాన రహదారిలో ప్రతిష్టించారు.

# సుశీల చైన్ ట్రెహాన్

## తుది శ్వాస వరకు దేశ సేవలోనే

**జననం:** జూలై 1, 1923, **మరణం:** సెప్టెంబర్ 28, 2011

సుశీల చైన్ ట్రెహాన్ స్వాతంత్ర్యోద్యమకారులైన ఇతర మహిళలతో కలిసి దేశ స్వాతంత్ర్యం కోసం తీవ్రంగా పోరాటం చేశారు. దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడుతున్న సమయంలో ఆమె పోలీసుల చేతిలో చిత్రహింసలు అనుభవించారు. పంజాబ్ లో ఆడపిల్లలకు చదువు నిషిద్ధంగా పరిగణించే ఆ రోజుల్లో ఆమె ఆడపిల్లల్ని విద్యావంతుల్ని చేయాలంటూ ప్రచారం చేపట్టారు. సుశీల పంజాబ్ లోని పఠాన్ కోట్ లో జూలై 1వ తేదీ 1923న జన్మించారు. నలుగురు తోబుట్టువుల్లో సుశీల చిన్నది. ఆమె తండ్రి మధురదాస్ ట్రెహాన్ వృత్తిరీత్యా కాంట్రాక్టర్. ఆయన పఠాన్ కోట్ లో కాంగ్రెస్ పార్టీ వ్యవస్థాపకులలో ఒకరుగా పని చేశారు.

అదే సమయంలో ఆయన ఆర్య సమాజ్ లో ప్రముఖ సభ్యుడిగా కూడా ఉన్నారు. సుశీల వయసు పెరుగుతున్నకొద్దీ భారతదేశ స్వాతంత్ర్యం మీద అనుబంధాన్ని పెంచుకుంది. ఆమె తండ్రి అనుమానాస్పద స్థితిలో మరణించాడు. ఆ సమయంలో ఆమెకు ఒక పుస్తకం దొరికింది. అది చదివాక ఆమె భారతదేశ స్వాతంత్ర్యం గురించిన ఆలోచనలు ఆమెను చాలా ఉద్వేగభరితంగా మార్చాయి. భగత్ సింగ్ జీవితానికి సంబంధించిన ధైర్యసాహసాలతో కూడుకున్న కథల నుంచి ఆమె ఎంతగానో ప్రేరణ పొందింది. ఆమెకు 18 ఏళ్ళ వయసున్నప్పుడు శకుంతల ఆజాద్ అనే స్వాతంత్ర్య సమరయోధురాలిని కలిసింది. ఆ తర్వాత ఆమె దేశ స్వాతంత్ర్యం కోసం పోరాటం సాగించేందుకు ఇల్లు విడిచిపెట్టి వచ్చేసింది. తర్వాత రహస్య స్థావరాలు ఏర్పాటు చేసుకుని అజ్ఞాతంలో ఉంటూ స్వాతంత్ర్యం కోసం వ్యూహాన్ని రూపొందించడం ప్రారంభించింది. ఈ పోరాటంలో భాగంగా ఆమె పోలీసుల చేత లాఠీ దెబ్బలు తినవలసి వచ్చింది. దేశ స్వాతంత్ర్యం కోసం పోరాటం చేయాలని నిశ్చయించుకున్న ఆమె సంకల్పాన్ని ఎలాంటి ప్రతికూల పరిస్థితులూ విచ్ఛిన్నం చేయలేకపోయాయి.

స్త్రీలలో విద్యాస్ఫూర్తిని మేల్కొపి, వారిని స్వావలంబన దిశగా నడిపించేందుకు ఆమె సుదూర గ్రామాలకు సైకిల్ పై చాలా దూరం ప్రయాణించాల్సివచ్చేది. అక్కడ ఉండే మహిళలకు వంటపని, కుట్టుపని, పరిశుభ్రత వంటి విషయాలపట్ల అవగాహన కల్పించి ప్రోత్సహించేది. ఆ సమయంలో అమ్మాయిలు సైకిల్ తొక్కడం ఆ ప్రాంతంలో నిషిద్ధంగా పరిగణించేవారు. అయినా సుశీల ఆ ఆలోచన విడిచిపెట్టేది కాదు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తరువాత కూడా ఆమె పిల్లల చదువు ప్రాముఖ్యతను ప్రచారం చేస్తూనే ఉండేది. ప్రత్యేకంగా బాలికల కోసం మూడు స్కూళ్ళను, ఒక కో-ఎడ్యుకేషన్ స్కూల్ ని ప్రారంభించింది. దేశం వలస శక్తుల నుండి విముక్తి పొందిన తర్వాత ఇంకా మానసిక, సామాజిక రుగ్మతల నుంచి విముక్తి పొందవలసిన అవసరం ఉందని ఆమెకు బాగా అర్థం అయ్యింది. అందుకే ఆమె దేశ అభివృద్ధి కోసం స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుంచి 2011 సెప్టెంబర్ 28న తుది శ్వాస విడిచేవరకు తన పని కొనసాగిస్తూనే ఉంది. ■

# అమ్మ

"మా అమ్మ జీవిత యానం గురించి చెప్పాలంటే యావత్ భారతదేశానికి చెందిన మాతృశక్తి అకుంఠిత దీక్ష, త్యాగాలు, సేవలే ప్రస్తావించాలి."

- నరేంద్ర మోదీ, ప్రధానమంత్రి

తన తల్లి పోరాటాలు, ఆమె ఆశయాలు, జల సంరక్షణ ప్రయత్నాలు, జంతువులు, పక్షులపై చూపే ప్రేమ, చెడు పనులు చేయకూడదనే పాఠం, పేదల సంక్షేమం కోసం పాటుపడమని సలహాలు ఇవ్వడం, తనకు తాను ఆరోగ్యాన్ని కాపాడుకోవడం  అని 'అమ్మ' అనే బ్లాగ్ లో ప్రధాని నరేంద్ర మోదీ రాశారు.  ఆదర్శవంతమైన తల్లి, స్త్రీ యొక్క శక్తిని ఆయన మాటల్లోనే చదవండి...

అమ్మ – నిఘంటువులో ఇతర పదాల తరహాలో కనిపించే ఓ పదం కాదు… ప్రేమ, సహనం, నమ్మకం వంటి ఎన్నో భావోద్వేగాలు ఈ పదంలో ఇట్టే ఇమిడిపోతాయి. దేశం లేదా ప్రాంతంతో నిమిత్తం లేకుండా ప్రపంచవ్యాప్తంగా పిల్లలు తమ తల్లులపై ప్రత్యేక అనురాగం కలిగి ఉంటారు. తల్లి కేవలం తన పిల్లలకు జన్మనివ్వడమే మాత్రమేగాక వారి మనోభావాలకు, వ్యక్తిత్వానికి, ఆత్మవిశ్వాసానికి కూడా రూపమిస్తుంది. ఆ క్రమంలో తల్లులు స్వార్థమనే మాటకు తావులేకుండా తమ వ్యక్తిగత అవసరాలు, ఆకాంక్షలను త్యాగం చేస్తారు.

మా అమ్మ శ్రీమతి హీరాబా శత సంవత్సరంలో అడుగుపెడుతున్న నేపథ్యంలో నాకెంతో సంతోషంగా ఉంది. అంతేగాక ఈ సందర్భాన్ని మీతో పంచుకోవడం నా అదృష్టంగా భావిస్తున్నాను. ఇది ఆమె జన్మశతాబ్ది సంవత్సరం… మా తండ్రి నేడు జీవించి ఉంటే గతవారం ఆయన కూడా 100వ పుట్టినరోజు వేడుక చేసుకుని ఉండేవారు. మా అమ్మ జన్మ శతాబ్ది ప్రారంభమవుతున్న ఈ 2022 నాకొక ప్రత్యేక సంవత్సరం.. ఇదే సందర్భంలో మా తండ్రి వందేళ్లు పూర్తిచేసుకుని ఉండేవారు.

గత వారంలోనే మా మేనల్లుడు గాంధీనగర్ నుంచి అమ్మకు సంబంధించిన కొన్ని వీడియోలను నాతో పంచుకున్నాడు. కొందరు యువ సామాజిక సంఘ సభ్యులు మా ఇంటికి వచ్చి, మా తండ్రి ఫొటోను కుర్చీలో ఉంచారు.. అటుపైన అమ్మ మంజీర వాయిస్తూ ఓ కీర్తనను ఆలపించడంలో నిమగ్నమైంది. వయసు ప్రభావంతో శారీరకంగా బలహీనపడి ఉండవచ్చుగానీ, ఆమె ఇప్పటికీ అదే ఉత్సాహంతో ఉంది. అదే సమయంలో మానసికంగా కూడా ఎప్పటిలాగానే చురుగ్గా ఉంది.

మా కుటుంబంలో ఇంతకుముందు పుట్టినరోజు వేడుకలు చేసుకునే సంప్రదాయం లేదు. కానీ, మా తర్వాతి తరంలోని పిల్లలు మా తండ్రిగారి జయంతి నాడు ఆయన సంస్మరణార్థం 100 మొక్కలు నాటారు.

నా జీవితంలోని ప్రతి మంచి మలుపు.. నా వ్యక్తిత్వంలోని ప్రతి మంచి లక్షణాలకు నా తల్లిదండ్రులే కారణమని చెప్పడానికి నేనెంతమాత్రం సందేహించను. నేనివాళ ఢిల్లీలో కూర్చున్నప్పటికీ నా మదిలో గతకాలపు జ్ఞాపకాలే నిండి ఉన్నాయి.

నా తల్లి ఎంత అసాధారణమైనదో అమ్మలందరి తరహాలో అంతే సాధారణమైనది కూడా! నేను నా తల్లి గురించి రాస్తున్న ఈ సందర్భంలో మీలో చాలామంది ఆమె గురించి నా వివరణతో మమేకం అవుతారని నేను కచ్చితంగా భావిస్తున్నాను. అదేవిధంగా



**"మా అమ్మ, ఆమె వంటి దేశంలోని కోట్లాది మంది మహిళల బలం చూసినట్టయితే ఏ లక్ష్యంలో అయినా భారతదేశంలోని సోదరీమణులు, కుమార్తెలకు అసాధ్యం అనేది నాకు కనిపించదు."**

నా మాటలు చదువుతున్నప్పుడూ మీ మనో ఫలకం మీద సాక్షాత్తూ మీ అమ్మ రూపం మెదలడం ఖాయం.

ఓ తల్లి త్యాగం ఒక మంచి మనిషిని సృష్టిస్తుంది. ఆమె ఆప్యాయత పిల్లల్లో మానవీయ విలువలను, కరుణను నింపుతుంది. తల్లి ఒక వ్యక్తి లేదా వ్యక్తిత్వం కాదు.. మాతృత్వమన్నది ఓ సుగుణం కాదు… దీన్ని మరింత లోతుగా చెప్పాలంటే- దేవతలు వారి భక్తుల స్వభావాన్ని బట్టి రూపొందుతారని తరచూ వింటుంటాం. అదే తరహాలో మన సొంత స్వభావం,

మనస్తత్వానికి అనుగుణంగా మనం మన తల్లులను, వారి మాతృత్వాన్ని అనుభవంలోకి తెచ్చుకుంటాం.

మా అమ్మ గుజరాత్ లోని మెహసానాలో గల విస్ నగర్ లో జన్మించింది. ఇది మా స్వస్థలం వాద్ నగర్ సమీపంలోనే ఉంటుంది.

ఆమె బాల్యంలో తన తల్లి ప్రేమను పొందలేకపోయింది. పసితనంలోనే 'స్పానిష్ ఫ్లూ' మహమ్మారి వల్ల మా అమ్మమ్మ ప్రాణాలు కోల్పోయారు. అందుకే ఆమెకు మా అమ్మమ్మ రూపం లేదా ఆమె ఒడిలోని వాత్సల్యం ఎలా ఉంటాయో కూడా గుర్తులేదు. తల్లి లాలన లేకుండానే మా అమ్మ బాల్యం గడిచిపోయింది. మనలాగా తల్లి ఒడిలో ముద్దుముద్దుగా అల్లరిచేసే అవకాశం ఆమెకు దక్కలేదు. మనందరిలాగా తన తల్లి ఒడిలో ఆమె సేదదీరలేకపోయింది. అలాగే ఆమె పాఠశాలకు వెళ్లి చదవడం-రాయడం కూడా నేర్చుకోలేకపోయింది. ఆమె బాల్యమంతా పేదరికం, ప్రేమరాహిత్యంతోనే గడచింది.

నేటి పరిస్థితులలో పోలిస్తే మా అమ్మ బాల్యం చాలా కష్టంతో కూడుకున్నది. బహుశా ఆ సర్వాంతర్యామి ఆమె నుదుటి రాతను ఇలా రాశాడేమో! అందుకు తగినట్లుగా ఇది దేవుని చిత్తమని అమ్మ కూడా నమ్ముతుంది. కానీ చిన్నతనంలోనే తల్లిని కోల్పోవడం, కనీసం తన తల్లి రూపం కూడా తెలియకపోవడం నేటికీ ఆమెను బాధిస్తూనే ఉంది.

ఇలాంటి కష్టాలవల్ల మా అమ్మకు బాల్యం అంత సాఫీగా సాగలేదు సరికదా- ఆమె తన వయస్సుకు మించిన పరిణతి కనబరచాల్సిన పరిస్థితి వచ్చింది. ఆమె తన కుటుంబంలో పెద్ద కూతురు కాగా, పెళ్లి తర్వాత పెద్ద కోడలుగానూ మారింది. చిన్నతనంలో కుటుంబ భారమంతా ఆమె తన భుజాలకు ఎత్తుకుని, అన్ని పనులూ తానే చూసుకునేది. అదేవిధంగా పెళ్లయ్యాక కూడా ఆ బాధ్యతలన్నిటినీ ఆమె తన భుజాన వేసుకుంది. ఎంతో బరువైన బాధ్యతలు, రోజువారీ సంఘర్షణలు ఎన్ని ఉన్నప్పటికీ మా అమ్మ కుటుంబం మీద ఆ ప్రభావం పడనివ్వకుండా ప్రశాంతంగా, దృఢంగా ఉండేలా చూసింది.

వాద్ నగర్ లో మా కుటుంబం కనీసం కిటికీ కూడా లేని ఓ చిన్న ఇంట్లో నివసించేది. ఇక స్నానాలగది లేదా మరుగుదొడ్డి ఉండటమంటే విలాసమే! మట్టిగోడలు, మట్టి పెంకుల పైకప్పుగల ఈ ఒక్క గదినే మేం 'ఇల్లు' అని పిలిచేవాళ్లం. మేమందరం- నేను సహా నా తల్లిదండ్రులు, తోబుట్టువులు అందరం నివసించేది అందులోనే!

మా అమ్మ వంటపనిని సులభం చేయడం కోసం మా నాన్న



> తల్లిలోని కార్యదీక్ష ఆమె బిడ్డను చక్కని మనిషిగా తయారు చేస్తుంది. తల్లి చూపించే ప్రేమ బిడ్డల్లో మానవతకు చేరువయ్యే లక్షణాన్ని నింపుతుంది.

వెదురు కర్రలు, చెక్క పలకలతో 'మంచె' కట్టారు. ఇదే మా వంటగది.. అమ్మ దానిపైకెక్కి వంట చేస్తే.. కుటుంబమంతా దానిపైనే కూర్చుని భోజనం చేసేది. సాధారణంగా ఏదైనా కొరతగా ఉందంటే ఒత్తిడి మొదలవుతుంది. కానీ, రోజువారీ సంఘర్షణలతో తలెత్తే ఆందోళన మా కుటుంబ వాతావరణాన్ని ఎన్నడూ చెడగొట్టకుండా నా తల్లిదండ్రులు ఎంతో శ్రద్ధ వహించేవారు. ఆ మేరకు వారిద్దరూ తమతమ బాధ్యతలను జాగ్రత్తగా విభజించుకుని, కచ్చితంగా నిర్వర్తించేవారు.

కాలంతో సమానంగా మా నాన్న తెల్లవారుజామున నాలుగు గంటలకల్లా పనికి బయల్దేరేవారు. అప్పుడు ఇరుగు పొరుగు.. 'అబ్బో అప్పుడే 4 గంటలైంది.. దామోదర్ బాబాయ్ పనికి

**“తల్లి అంటే ఒక వ్యక్తి లేదా వ్యక్తిత్వం కాదు; తల్లిదనంలోని విశిష్ట లక్షణం. తల్లి మన నుంచి ఏమీ ఆశించదు.”**

బయల్దేరారు’ అని చెప్పుకొనేవారు. అలాగే తన చిన్న టీ దుకాణం తెరవడానికి ముందు స్థానిక ఆలయంలో ప్రార్థనచేసే ఆనవాయితీని ఆయన ఎన్నడూ వీడలేదు.

అమ్మ కూడా అంతే కచ్చితంగా తన పనిలో తాను మునిగిపోతుంది. ఆ ప్రకారం నాన్నతోపాటు నిద్రలేచి, ఉదయం పూట చేయాల్సిన ఇంటిపనులన్నిటినీ చక్కబెట్టేది. పిండి రుబ్బడం దగ్గర్నుంచి బియ్యం, పప్పు జల్లెడ పట్టడందాకా ఎలాంటి సాయం లేకుండా అమ్మ చేసుకుపోయేది.

పని చేస్తున్నప్పుడు ఆమె తనకిష్టమైన భక్తిగీతాలు, కీర్తనలను సన్నగా ఆలపిస్తూండేది. నర్సీ మెహతాజీ రచించిన ప్రసిద్ధ భక్తిగీతం ‘జల్కమల్ ఛడీ జానే బాలా.. స్వామి అమరో జగ్సే” అలాగే ‘శివాజీ ను హలార్డు’ అనే లాలిపాట కూడా ఆమెకు చాలా చాలా ఇష్టం.

పిల్లలు తన పనిలో సాయపడాలని మా అమ్మ ఎప్పుడూ ఎదురుచూసేది కాదు. చదువు మానేసి తనకు సాయం చేయాలని ఆమె ఎన్నడూ అడగలేదు. కానీ, అమ్మ కష్టం చూసి ఇంటిపనుల్లో ఆమెకు సహాయం చేయడం మా బాధ్యతగా మేం భావించేవాళ్లం. మా ఊరి చెరువులో ఈత కొట్టడమంటే నాకెంతో సరదా. అందుకోసం ఇంట్లో మాసిన దుస్తులన్నీ మూటగట్టి చెరువుకు తీసుకెళ్లి, ఉతికి తెచ్చేవాడిని. ఆ పనిలోపనిగా నా ఈత సరదా కూడా తీరేది.

ఇంటి ఖర్చుల కోసం మా అమ్మ కొన్ని ఇళ్లలో పాచిపని చేసేది. అంతేకాకుండా మా కొద్దిపాటి కుటుంబ ఆదాయానికి తోడుగా ఆమె చరఖా తిప్పి నూలు వడికేది. అలాగే దూది తీయడం దగ్గర్నుంచి నూలు వడకడందాకా పనులన్నీ చేసేది. వెన్నువిరిగేలా ఇంత పని చేస్తున్నా కూడా తనచుట్టూ తిరిగే మాకు పత్తి ములుకులు గుచ్చుకోకుండా చూడటానికి ఎంతో ప్రయాసపడేది.

ఇక తన పనిలో సాయం కోసం అమ్మ ఇతరులపై ఆధారపడటం లేదా అభ్యర్థించడం చేసేది కాదు. వర్షాకాలం వస్తే మా మట్టి ఇంటికి కష్టాలు మొదలైనట్టే. అయినప్పటికీ మేం ఎలాంటి అసౌకర్యానికీ లోనుకాకుండా మా అమ్మ జాగ్రత్త పడుతుంది. ఇక





> ప్రతీ వేసవిలోనూ ఆమె పక్షుల కోసం ఇంటి వెలుపల పాత్రల్లో నీరు పెడుతుంది. మా ఇంటి చుట్టుపక్కల ఉండే వీధికుక్కలు ఏ ఒక్కరోజూ ఆకలితో పోకుండా జాగ్రత్త పడుతుంది.

మండుటెండలు కాసే జూన్ నెలలో ఆమె మా మట్టి ఇంటి పైకప్పు మీదికెక్కి పెంకులు బాగుచేస్తుంది. అయితే, ఆమె ఎంత చాకచక్యంగా ఈ పనులన్నీ చక్కబెట్టినా మా పాత ఇల్లు వర్షాల తాకిడిని తట్టుకోలేకపోయేది.

వర్షాలకు మా ఇంటి పైకప్పు కారుతూ లోపలంతా నీటితో నిండిపోయేది. నీరుకారే ప్రతి చోట బకెట్లు, పాత్రలు పెట్టడానికి మా అమ్మ చాలా అవస్థ పడేది. ఇంత విపత్కర పరిస్థితుల్లోనూ మానసిక స్థైర్యానికి ఆమె మారుపేరు అన్నట్లు ఉండేది. ఇక ఇలా ఒడిసి పట్టిన వాననీటిని ఆ తర్వాత కొద్ది రోజులు వాడుకునే తీరు తెలిస్తే మీరంతా ఆశ్చర్యపోతారు. జల సంరక్షణకు ఇంతకన్నా మంచి ఉదాహరణ మరేముంటుంది!

మేముండే చిన్న ఇంటిని చక్కగా ఉంచడంలో మా అమ్మ ఎంతో శ్రద్ధ చూపేది. ఇల్లు శుభ్రం చేయడానికి, అందంగా తీర్చిదిద్దడానికి ఆమె చాలా సమయం కేటాయించేది. ఆమె ఆవు పేడతో నేలను అలికేది. ఆవు పేడతో చేసిన పిడకలతో వంటచేసేటపుడు పొగ విపరీతంగా కమ్ముకుంటుంది. అయినప్పటికీ, కిటికీ కూడా లేని ఆ ఇంటిలో ఆ పొగలోనే మా అమ్మ వంట చేసేది! గోడలు మసితో నల్లబారుతాయి కాబట్టి, అప్పుడప్పుడూ వెల్లవేయడం అవసరం. ఈ పనిని కూడా నిర్ణీత వ్యవధి మేరకు ఆమె స్వయంగా చేసేది. ఆ విధంగా మా శిథిల గృహానికి ఇది కొత్తదనాన్నిస్తుంది. అంతేకాకుండా ఇంటిని అందంగా అలంకరించడం కోసం చిన్నచిన్న మట్టి పాత్రలు కూడా తయారు చేస్తుంది. ఇక పాత గృహోపకరణాలను కొత్తగా తీర్చిదిద్దే భారతదేశపు అలవాటును పాటించడంలో ఆమెను మించినవారు లేరు.

మా అమ్మకు మరో ప్రత్యేకమైన అలవాటుండేది. ఆమె పాత కాగితాన్ని నీటిలో ముంచి, చింతగింజలతో కలిపి ఓ జిగురుముద్దను తయారుచేసేంది. ఈ జిగురు సాయంతో గోడలపై అద్దాల ముక్కలను అతికించడం ద్వారా అందమైన చిత్తరువులు రూపొందించేది. బజారు నుంచి చిన్నచిన్న అలంకరణ వస్తువులు



తెచ్చి తలుపును అందంగా అలంకరించేది.

మంచం, దానిమీద పరుపు శుభ్రంగా-చక్కగా ఉంచడానికి మా అమ్మ చాలా ప్రాధాన్యం ఇచ్చేది. పడక మంచం మీద కాసింత దుమ్మును కూడా సహించేది కాదు. దుప్పటి మీద ఏ కాస్త మరక కనిపించినా తక్షణం దుమ్ము దులిపి మళ్లీ పరిచేది. ఈ విషయంలో మేమంతా కూడా చాలా జాగ్రత్తగా ఉండేవాళ్లం. నేటికీ, ఈ వయస్సులోనూ తన మంచం మీద దుప్పటి నలిగిపోకుండా చూసుకోవాలని మా అమ్మ తపన పడుతుంది!

అంతా సవ్యంగా ఉండాలన్న తాపత్రయం ఆమెలో నేటికీ పదిలమే. ఇప్పుడామె గాంధీనగర్ లో నా సోదరుడు, మేనల్లుడి కుటుంబాలతో ఉంటున్నప్పటికీ, ఈ వయసులోనూ తన పనులన్నీ తానే స్వయంగా చేసుకోవడానికి ప్రయత్నిస్తుంది. పరిశుభ్రతపై ఆమె శ్రద్ధ నేటికీ స్పష్టంగా కనిపిస్తుంది. నేను ఆమెను పరామర్శించడానికి గాంధీనగర్ కు వెళ్లినప్పుడల్లా తాను స్వయంగా చేసిన మిఠాయిలతో నా నోరు తీపి చేస్తుంది. అంతేకాదు.. పాలు తాగిన పసిబిడ్డకు మూతి తుడిచినట్లు నేను మిఠాయి తినడం పూర్తికాగానే రుమాలుతో నోరు తుడుస్తుంది. తన నడుము వద్ద చీర మడతలో సదా ఒక రుమాలు వంటిది ఉంచుకోవడం ఆమెకు అలవాటు.

ఈ విధంగా పరిశుభ్రతపై మా అమ్మ శ్రద్ధను గుర్తుచేసే కథనాలను పేజీలకు పేజీలు రాయగలను. ఆమెలో మరో సుగుణం కూడా ఉంది... పరిశుభ్రత, పారిశుధ్య పనుల్లో పాలుపంచుకునే వారిపట్ల ఎంతో గౌరవం చూపుతుంది. నాకిప్పటికీ గుర్తుంది... వాద్ నగర్ లో మా ఇంటి పక్కనే ఉన్న మురుగు కాలువను శుభ్రం చేయడానికి వచ్చే కార్మికులు తన చేతి టీ తాగనిదే మా అమ్మ వెళ్లనివ్వదు. పని పూర్తయ్యాక మా ఇంటి తేనీరు రుచి చూడటం పారిశుధ్య కార్మికులందరికీ పరిపాటి!

అమ్మకు మరో అలవాటు- ఇతర ప్రాణుల పట్ల ఆమెకున్న ప్రత్యేక అభిమానం. ఈ విషయం నాకు బాగా గుర్తుంది. ప్రతి వేసవిలో, ఆమె పక్షుల కోసం నీటి పాత్రలను ఉంచుతుంది. మా ఇంటి చుట్టూ తిరిగే శునకాలు ఎప్పుడూ ఆకలితో ఉండకుండా చూస్తుంది. మా నాన్న తన టీ షాప్ నుండి తెచ్చే పాల మీగడతో అమ్మ రుచికరమైన నెయ్యి తయారు చేసేది. ఈ నెయ్యి మా వినియోగానికి మాత్రమే కాదు. మా పొరుగున ఉన్న ఆవులకు కూడా తమ వాటా ఉండేది. అమ్మ ప్రతిరోజూ ఆవులకు రోటీలు తినిపించేది. కేవలం పొడి రోటీలు కాకుండా ఇంట్లో తయారుచేసిన నెయ్యిని వాటిపై రాసి ప్రేమతో వాటిని ఆవులకు పెట్టేది.

ఆహారం ఒక్క గింజ కూడా వృధా చేయకూడదని అమ్మ గట్టిగా



చెప్పేది. మా ఇరుగుపొరుగున పెండ్లి విందు జరిగినప్పుడల్లా, ఆహారాన్ని వృధా చేయకూడదని ఆమె గుర్తుచేసేది. ఇంట్లో ఒక స్పష్టమైన నియమం ఉంది - మీరు తినగలిగినంత మాత్రమే తీసుకోండి అనేది ఆ నియమం. నేటికీ, అమ్మ తను తినగలిగినంత ఆహారం మాత్రమే తీసుకుంటుంది మరియు ఒక ముక్క కూడా వృధా చేయదు. అలవాటు ఉన్న జీవి, ఆమె సమయానికి తింటుంది, సరిగ్గా జీర్ణం కావడానికి ఆహారాన్ని బాగా నమిలి తింటుంది.

అమ్మ ఇతరుల సంతోషాలలో ఆనందాన్ని పొందుతుంది. మా ఇల్లు చిన్నది కావచ్చు, కానీ, ఆమె చాలా పెద్ద మనసుతో ఉండేది. మా నాన్నగారి ఆప్తమిత్రుడు దగ్గర్లోని ఊరిలో ఉండేవాడు.

అతని అకాల మరణం తర్వాత, మా నాన్న తన స్నేహితుడి కొడుకు అబ్బాస్ ని మా ఇంటికి తీసుకొచ్చాడు. మా దగ్గరే ఉంటూ చదువు పూర్తి చేశాడు. అమ్మ మా తోబుట్టువులందరిలాగే అబ్బాస్ పట్ల ప్రేమగా, శ్రద్ధగా ఉండేది. ప్రతి సంవత్సరం ఈద్ నాడు ఆమె అతనికి ఇష్టమైన వంటకాలను సిద్ధం చేసేది. పండుగలప్పుడు, ఇరుగుపొరుగు పిల్లలు మా ఇంటికి వచ్చి అమ్మ ప్రత్యేకంగా తయారుచేసేవి ఆస్వాదించడం సర్వసాధారణం.

సాధువు మా ఇరుగుపొరుగు నుంచి వెళ్తున్నప్పుడల్లా అమ్మ వారిని వినయ పూర్వకంగా మా ఇంటికి భోజనానికి పిలిచేది. ఆమె నిస్వార్థ స్వభావానికి నిదర్శనం ఏమిటంటే, ఆమె తన కోసం ఏదైనా అడగడం కంటే పిల్లలైన మమ్మల్ని ఆశీర్వదించమని సాధువులను కోరుకునేది. ఆమె వారిని ప్రోత్సహిస్తుంది, "నా పిల్లలను ఆశీర్వదించండి, తద్వారా వారు ఇతరుల సంతోషాలలో సంతోషంగా ఉంటారు. వారి బాధలలో సానుభూతితో ఉంటారు. వారికి భక్తి (దైవ భక్తి), సేవాభావం (ఇతరులకు సేవ) ఉండనివ్వండి" అని సాధువులతో అనేది.

అమ్మ సంస్కారాలను నేర్పింది. ఆమెకు నాపై అపారమైన నమ్మకం ఉంది. నేను సంస్థలో పనిచేసినప్పుడు దశాబ్దాల నాటి సంఘటనను గుర్తు చేసుకున్నాను. నేను సంస్థాగత కార్యకలాపాలతో చాలా బిజీగా ఉన్నాను మరియు నా కుటుంబంతో సన్నిహితంగా ఉండలేకపోయాను. ఆ కాలంలో మా అన్నయ్య అమ్మను బద్రీనాథ్ జీ, కేదార్ నాథ్ జీ దగ్గరకు తీసుకెళ్లాడు. బద్రీనాథ్ లో దర్శనం పూర్తి చేసిన తర్వాత మా అమ్మ కేదార్ నాథ్ జీ దర్శనానికి వస్తుందని స్థానికులు తెలుసుకున్నారు.

**మా అమ్మ అసాధారణం అనిపించేంత నిరాడంబరంగా ఉంటుంది. దేశంలోని అందరు తల్లుల వలెనే.. నేను నా తల్లి గురించి రాస్తున్న వివరణ మీలోని చాలా మందికి అతికినట్టు సరిపోతుందని నా నమ్మకం. ఇది చదువుతుంటే మీలోని అమ్మతనం చిత్రాన్ని మీరు చూడవచ్చు.**

అయితే ఒక్కసారిగా వాతావరణం మారిపోయింది. కొంత మంది దుప్పట్లతో కిందకు దిగారు. వారు నరేంద్ర మోదీ తల్లి కాదా అని రోడ్లపై వృద్ధ మహిళలను అడుగుతూనే ఉన్నారు. చివరగా, వారు అమ్మని కలుసుకున్నారు. ఆమెకు దుప్పట్లు మరియు టీ ఇచ్చారు. కేదార్ నాథ్ లో ఆమె బస చేసేందుకు వారు సౌకర్యవంతమైన ఏర్పాట్లు చేశారు. ఈ సంఘటన అమ్మని బాగా ప్రభావితం చేసింది. తర్వాత ఆమె నన్ను కలిసినప్పుడు, "ప్రజలు నిన్ను గుర్తించే విధంగా నువ్వు మంచి పని చేస్తున్నట్లు అనిపిస్తోంది" అని చెప్పింది.

ఈరోజు, చాలా సంవత్సరాల తర్వాత, తన కొడుకు దేశానికి ప్రధాని అయ్యాడని గర్వపడుతున్నావా అని ప్రజలు ఆమెను అడిగినప్పుడల్లా, అమ్మ చాలా లోతైన సమాధానం ఇస్తుంది. ఆమె చెప్పింది... "నేను మీలాగే గర్వపడుతున్నాను. ఏదీ నాది కాదు. నేను దేవుని ప్రణాళికలలో ఒక సాధనం మాత్రమే."

ఏదైనా ప్రభుత్వ లేదా ప్రజా కార్యక్రమాలకు అమ్మ ఎప్పుడూ నాతో రాకపోవడాన్ని మీరు గమనించి ఉండవచ్చు. ఆమె గతంలో రెండు సందర్భాల్లో మాత్రమే నాతో పాటు వచ్చింది. ఒకసారి, అహ్మదాబాద్ లోని ఒక పబ్లిక్ ఫంక్షన్లో, నేను ఏక్తా యాత్రను ముగించుకుని లాల్ చౌక్ లో జాతీయ జెండాను ఎగురవేసిన శ్రీనగర్ నుండి నేను తిరిగి వచ్చిన తర్వాత ఆమె నా నుదుటిపై తిలకం పెట్టింది.

ఏక్తా యాత్ర సమయంలో ఫగ్వారాలో జరిగిన ఉగ్రదాడిలో కొంతమంది మరణించినందున అది అమ్మకి చాలా భావోద్వేగ క్షణం. ఆ సమయంలో ఆమె తీవ్ర ఆందోళనకు గురైంది. ఇద్దరు వ్యక్తులు నన్ను తనిఖీ చేయడానికి పిలిచారు. ఒకరు అక్షరధామ్ ఆలయానికి చెందిన శ్రద్ధే ప్రముఖ్ స్వామి, రెండవది అమ్మ. ఆమె ఉపశమనం స్పష్టంగా కనిపించింది. రెండవది 2001లో గుజరాత్ ముఖ్యమంత్రిగా నేను మొదటిసారి ప్రమాణ స్వీకారం చేయడం. రెండు దశాబ్దాల క్రితం జరిగిన ప్రమాణ స్వీకారోత్సవం అమ్మ నాతో కలిసి హాజరైన చివరి బహిరంగ కార్యక్రమం. అప్పటి నుంచి ఇప్పటి వరకు ఒక్క పబ్లిక్ ఈవెంట్ కు కూడా ఆమె నాతో కలిసి రాలేదు.

నాకు ఇంకో సంఘటన గుర్తుంది. నేను గుజరాత్ లో ముఖ్యమంత్రి అయ్యాక, నా ఉపాధ్యాయులందరినీ బహిరంగంగా సన్మానించాలనుకున్నాను. జీవితంలో అమ్మ నాకు పెద్ద గురువు అని, నేను ఆమెను కూడా గౌరవించాలని అనుకున్నాను. మన గ్రంథాలు కూడా తల్లిని మించిన పెద్ద గురువు లేరని పేర్కొన్నాయి - 'నాస్తి మాతృ సమో గురుః'. ఈ కార్యక్రమానికి హాజరు కావాలని నేను అమ్మని అభ్యర్థించాను, కానీ ఆమె నిరాకరించింది. ఆమె చెప్పింది, "చూడండి, నేను సాధారణ వ్యక్తిని. నేను మీకు జన్మనిచ్చి ఉండవచ్చు, కానీ మీకు సర్వశక్తిమంతుడే నేర్పించాడు" అని ఆమె అన్నారు.. ఆ రోజు నా టీచర్లందరినీ సత్కరించారు.

అదనంగా, ఈవెంట్ కు ముందు, మా స్థానిక ఉపాధ్యాయుడు జేతాభాయ్ జోషి జీ కుటుంబం నుండి ఎవరైనా ఈ కార్యక్రమానికి హాజరవుతారా అని ఆమె అడిగింది. అతను నా ప్రారంభ అభ్యాసాన్ని పర్యవేక్షించారు, నాకు వర్ణమాల కూడా నేర్పించారు. ఆమె అతన్ని గుర్తుపట్టింది. అతను చనిపోయారని తెలిసింది. ఆమె కార్యక్రమానికి రానప్పటికీ, నేను జేతాభాయ్ జోషి జీ కుటుంబం నుండి ఎవరికైనా ఫోన్ చేశానా అని ఆమె నిర్ధారించుకుంది. ఆమె ఆలోచనా విధానం, దూరదృష్టితో కూడిన

ఆలోచన నన్ను ఎప్పుడూ ఆశ్చర్యపరిచాయి.

పౌరురాలిగా తన బాధ్యతల పట్ల ఆమెకు ఎప్పుడూ అవగాహన ఉంది. ఎన్నికలు ప్రారంభమైనప్పటి నుండి, ఆమె పంచాయతీ నుండి పార్లమెంటు వరకు ప్రతి ఎన్నికలలో ఓటు వేసింది. కొద్ది రోజుల క్రితం ఆమె గాంధీనగర్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో కూడా ఓటు వేయడానికి వెళ్లారు.

ప్రజల నుంచి, సర్వశక్తిమంతుడైన పరమేశ్వరుడు నుంచి నాకు ఆశీస్సులు ఉన్నందున నాకు ఏమీ జరగదని ఆమె తరచుగా నాకు చెబుతోంది. నేను ప్రజలకు సేవ చేయడం కొనసాగించాలనుకుంటే ఆరోగ్యకరమైన జీవనశైలిని నడిపించడం, వ్యక్తిగత నిబంధనల చిత్రాన్ని నిర్ధారించడం అవసరమని ఆమె నాకు గుర్తు చేస్తుంది.

ఇంతకు ముందు, అమ్మ చాతుర్మాస దీక్షను ఖచ్చితంగా పాటిస్తుంది. నవరాత్రి సమయంలో నా వ్యక్తిగత అలవాట్లు కూడా ఆమెకు తెలుసు. ఇప్పుడు, నేను చాలా కాలంగా ఈ కఠినమైన వ్యక్తిగత నియమాలను అనుసరిస్తున్నందున నేను వాటిని సడలించాలని ఆమె నాకు చెప్పడం ప్రారంభించింది.

జీవితంలో అమ్మ ఏ విషయంలోనూ ఫిర్యాదు చేయడం వినలేదు. ఆమె ఎవరిపైనా ఫిర్యాదు చేయదు లేదా ఎవరి నుండి ఎటువంటి అంచనాలను ఉంచదు. నేటికీ అమ్మ పేరు మీద ఎలాంటి ఆస్తులు లేవు. ఆమె బంగారు ఆభరణాలు ధరించడం నేను ఎప్పుడూ చూడలేదు. ఆమెకు ఆసక్తి కూడా లేదు. మునుపటిలాగే, ఆమె తన చిన్న గదిలో చాలా సరళమైన జీవనశైలిని కొనసాగిస్తుంది.

అమ్మకి దైవం పట్ల అపారమైన విశ్వాసం ఉంది, కానీ అదే సమయంలో, ఆమె మూఢనమ్మకాలకు దూరంగా ఉంటూ, అదే లక్షణాలను మాలో కూడా పెంపొందించింది. ఆమె సాంప్రదాయకంగా కబీర్ పంక్తి, ఆమె రోజువారీ ప్రార్థనలలో ఆ ఆచారాలను అనుసరిస్తూనే ఉంది. ఆమె తన పూసల మాలతో జపము చేస్తూ కాలం గడుపుతుంది. రోజువారీ పూజలు, జపాలలో నిమగ్నమై, ఆమె తరచుగా నిద్రను కూడా వదులుకుంటుంది. కొన్నిసార్లు, ఆమె నిద్రపోయేలా నా కుటుంబ సభ్యులు ప్రార్థన పూసలను దాచిపెడతారు.

వయసు పెరిగినా అమ్మకు జ్ఞాపకశక్తి బాగానే ఉంది. దశాబ్దాల నాటి సంఘటనలను ఆమె స్పష్టంగా గుర్తు చేసుకున్నారు. కొంతమంది బంధువులు ఆమెను సందర్శించినప్పుడల్లా, ఆమె వెంటనే వారి తాతామామల



**నేను ఎప్పుడు ఫోన్ లో మాట్లాడినా "ఎప్పుడూ ఎలాంటి తప్పు చేయకు లేదా ఎవరితోనూ చెడుగా ప్రవర్తించకు.. పేదల కోసమే పని చేస్తూ ఉండు" అని చెబుతూ ఉంటుంది.**



పేర్లను గుర్తుకు తెచ్చుకుంటుంది, తదనుగుణంగా వారిని గుర్తిస్తుంది. ప్రపంచంలో జరుగుతున్న పరిణామాలను ఆమె ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ ఉంటుంది. ఇటీవల, నేను ఆమెను ప్రతిరోజూ ఎంతసేపు టీవీ చూస్తావని అడిగాను. టీవీలో చాలా మంది వ్యక్తులు ఒకరితో ఒకరు పోట్లాడుకోవడంలో బిజీగా ఉన్నారని, ప్రశాంతంగా వార్తలను చదివి ప్రతి విషయాన్ని వివరించే వారిని మాత్రమే తాను చూస్తానని బదులిచ్చింది. అమ్మ చాలా విషయాలను ట్రాక్ చేస్తుందని నేను ఆశ్చర్యపోయాను.

| ఆమె అద్భుత జ్ఞాపకశక్తికి సంబంధించి నేను మరో సంఘటనను చెబుతాను. 2017లో, ఉత్తరప్రదేశ్ శాసనసభ ఎన్నికలకు సంబంధించి కాశీలో ప్రచారం అనంతరం నేను అహ్మదాబాద్ వెళ్లాను. ఆమె కోసం నేను ప్రసాదం తీసుకువెళ్ళాను. నేను మా తల్లిగారిని కలుసుకోగానే, కాశీ విశ్వనాథ మహదేవ్ దర్శనం చేసుకున్నావా లేదా అని అడిగారు. కాశీ విశ్వనాథ్ మహదేవ్ పూర్తిపేరుతోనే ఆమె స్వామిని స్మరిస్తారు. కాశీ విశ్వనాథ్ ఆలయానికి వెళ్లే దారులు ఇప్పటికీ అలాగే ఉన్నాయా, ఎవరి ఇంటి ప్రాంగణంలోనో ఉన్నట్టే ఉందా అని అడిగారు. నాకు ఆశ్చర్యం వేసి, తను ఈ ఆలయాన్ని ఎప్పుడు దర్శించిందీ అని అడిగాను. ఎన్నో ఏళ్ల క్రితం కాశీ వెళ్లానని చెప్పింది.

కానీ ఆమెకు అక్కడివి ప్రతి ఒక్కటీ ఇప్పటికీ గుర్తే. అమ్మ గారు చాలా సున్నిత మనస్కురాలే కాక ఎంతో ఆప్యాయత కలిగిన, మంచి ప్రతిభ కలిగిన వ్యక్తి. ఆమె పిల్లలకు చికిత్స చేయడానికి సంబంధించిన గృహవైద్య చిట్కాలు ఎన్నో తెలుసు. మా వాద్ నగర్ ఇంట్లో ప్రతిరోజూ ఉదయం, తమ పిల్లలను తీసుకువచ్చిన తల్లిదండ్రుల క్యూ ఉండేది. వారు అమ్మ చేత పరీక్ష చేయించుకుని, చికిత్స చేయించుకునే వారు.

ఆమె చికిత్సకు మెత్తటి పొడి అవసరమయ్యేది. దానిని సమకూర్చిపెట్టడం పిల్లలుగా మా సమిష్టి బాధ్యతగా ఉండేది. స్టవ్ నుంచి బూడిద, ఒక గిన్నె, మెత్తటి పొడి కోసం గుడ్డ ఇచ్చేది. మేం గిన్నెకు ఆ గుడ్డను కట్టి దానిపై బూడిదను వేసేవాళ్లం. దానిని అలా చేతితో రుద్దుతూ ఉంటే మెత్తటిపొడి గిన్నెలో పడేది. "మెత్తటి పొడి రావాలి, జాగ్రత్తగా చేయండి. లేకుంటే పిల్లలు ఇబ్బంది పడతారు" అనేవారు.

అమ్మ ప్రేమ, ఏకాగ్రతకు సంబంధించిన మరో సంఘటన గురించి చెబుతాను. ఒకసారి మా నాన్నగారు కోరుకున్నట్టు మా కుటుంబం, పూజ కోసం నర్మదా ఘాట్ కు వెళ్లింది. మూడు గంటలపాటు అక్కడికి ప్రయాణం. అయితే ఎండ వేడిమిని

తప్పించుకునేందుకు ఉదయమే బయలుదేరి వెళ్లాం. అక్కడ దిగిన తర్వాత ఇంకా కొద్ది దూరం నడచి వెళ్లాలి. ఎండ ఎక్కువగా ఉండడంతో నది ఒడ్డున నీళ్లలో నడుస్తూ వెళ్లాం. నీళ్లలో నడవడం అంత సులభం కాదు. దానితో మేం అలిసిపోయాం. ఆకలి కూడా అయింది. మేం ఇబ్బంది పడుతున్న పరిస్థితిని గమనించిన అమ్మ, మా నాన్నను కాసేపు ఆగి విశ్రాంతి తీసుకుని బయలుదేరుదామన్నారు. అక్కడికి దగ్గరలోనే వెళ్లి బెల్లం తీసుకురమ్మని చెప్పింది. ఆయన వెంటనే వెళ్లి బెల్లం తీసుకువచ్చారు. బెల్లం, నీళ్ళు ఇవే మాకు అప్పటికప్పుడు శక్తినిచ్చాయి. అలా మళ్లీ నడుచుకుంటూ ముందుకు వెళ్లాం. అంత ఎండలో పూజకు వెళ్లడం, అమ్మ సమయస్ఫూర్తి, నాన్న వెంటనే బెల్లం తీసుకురావడం, ఈ క్షణాలన్నీ ప్రతి ఒక్కటీ నాకు ఎంతో జ్ఞాపకం.

నేను చిన్నప్పటి నుంచి చూస్తూనే ఉన్నాను. అమ్మ, ఇతరుల ఇష్టాలను గౌరవించడమే గాక, ఎప్పుడూ తన అభిప్రాయాన్ని ఇతరులపై రుద్దేవారు కారు. ప్రత్యేకించి నా విషయంలో, ఆమె నా నిర్ణయాలను గౌరవించే వారు. ఏనాడూ ఎలాంటి అడ్డంకులు కల్పించలేదు. నన్ను ఎప్పుడూ ప్రోత్సహిస్తూ వచ్చారు. చిన్నప్పటి నుంచి, నాలో భిన్నమైన మనస్తత్వం పెరిగినట్లు ఆమె భావించేది. మా అన్నదమ్ములతో, అక్కచెల్లెళ్లతో పోలిస్తే నేను కాస్త భిన్నంగా ఉండేవాడిని.

అప్పుడప్పుడూ నా ప్రత్యేక అలవాట్లు, అసాధారణ ప్రయోగాలు, ప్రత్యేక అవసరాలకు అనుగుణంగా ఆమె తరచుగా ప్రత్యేక ప్రయత్నాలు చేయాల్సి వచ్చేది. అయితే ఎప్పుడూ ఆమె దీనిని భారంగా పరిగణించి, తన అసహనం వ్యక్తం చేయలేదు. ఉదాహరణకు, నేను కొన్ని నెలలపాటు ఉప్పు వేసుకోవడం కానీ, కొన్ని నెలలు ఏదైనా ధాన్యాన్ని వాడడం కానీ మానేసి కేవలం పాలు మాత్రమే తీసుకునే వాడిని. ఆరు నెలల పాటు స్వీట్లు మానేసేవాడిని. శీతాకాలంలో ఆరుబయట పడుకోవడం, మట్టి కుండలోని చల్లటి నీళ్లతో స్నానం చేయడం చేసేవాడిని. నన్ను నేను పరీక్షించుకుంటున్నానని అమ్మకు తెలుసు. వీటికి దేనికీ ఆమె అభ్యంతరపెట్టలేదు. "సరే కానీ, నీకు ఎలా ఇష్టమైతే అలా చేయి "అనేవారు.

నేను భిన్నమైన మార్గంలో వెళుతున్నానని ఆమె పసిగట్టారు. ఒకసారి, ఒక మహాత్ముడు మా ఇంటికి దగ్గరగా ఉన్న గిరి మహదేవ్ ఆలయానికి వచ్చారు. నేను భక్తితో ఆయనకు సేవలు చేస్తూ ఉన్నాను. ఆ సమయంలో, తను కొద్ది రోజులలో జరగబోయే తన చెల్లి పెళ్లి కోసం ఆతృతతో ఎదురుచూస్తోంది. ఆ రకంగా సోదరుడి ఇంటికి వెళ్లచ్చని. అయితే, కుటుంబ సభ్యులందరూ

> **ప్రజా సేవ కొనసాగించాలని నేను భావిస్తున్నట్టయితే ఆరోగ్యవంతమైన జీవనశైలి అనుసరించడం, వ్యక్తిగత శ్రేయస్సు తప్పనిసరిగా పాటించాలని ఆమె నాకు తరచు గుర్తు చేస్తూ ఉంటుంది.**

పెళ్లికి వెళ్లడానికి సిద్ధమవుతుంటే, నాకు వెళ్ళాలనుకోవడం లేదని చెప్పాను. దానికి ఆమె కారణం అడిగారు. నేను ఆ మహాత్ముడికి సేవ చేస్తున్న విషయం ఆమెకు వివరించాను.

సహజంగానే, ఆమె, నేను తన చెల్లెలి వివాహానికి హాజరు కావడం లేదని ఎంతో నిరాశ చెందారు. అయితే ఆమె నా నిర్ణయాన్ని గౌరవించారు. కానీ, నీ ఇష్టం వచ్చినట్టే చేయి అని అన్నారు. అయితే నేను ఒంటరిగా ఇంట్లో ఎలా సర్దుకు రాగలనో అని ఆలోచించి, నేను ఆకలితో ఉండకూడదని, కొన్ని రోజులకు సరిపడే ఆహారం, టిఫిన్లు తయారు చేసిపెట్టి వెళ్లింది.

నేను ఇంటి నుంచి వచ్చేయాలని నిర్ణయించుకున్నప్పుడు, అమ్మ నేను ఈ విషయం అమ్మకు చెప్పడానికంటే ముందే పసిగట్టింది. నేను బయటకు వెళ్లి ప్రపంచాన్ని అర్థం చేసుకోవాలని తరచూ అమ్మా నాన్నలతో అంటూ ఉండేవాడిని. స్వామి వివేకానంద గురించి వారికి చెబుతుండేవాడిని. రామకృష్ణ మిషన్ చూడాలనుకుంటున్నానని చెప్పేవాడిని. ఇలా చాలా రోజులు సాగింది.

చివరికి, నేను ఇంటి నుంచి వచ్చేయాలని నిర్ణయించుకుని అమ్మ దీవెనలు కోరాను. నాన్న చాలా బాధపడ్డారు. ఆయనకు కోపం వచ్చింది. నీ ఇష్టం వచ్చినట్టు చెయ్ అన్నారు. అయితే వారి ఆశీస్సులు లేకుండా ఇల్లు వదిలివెళ్లనని చెప్పాను. ఎలాగోలా అమ్మ నా కోరికను మన్నించి, నన్ను ఆశీర్వదించింది. "నీ మనసు చెప్పినట్టు చెయ్" అని చెప్పింది. నాన్నను బుజ్జగించడానికి, నా జాతకాన్ని జ్యోతిష్కుడికి చూపించమని చెప్పింది. జ్యోతిష్యం తెలిసిన మా బంధువు ఒకరికి నాన్న, నా జాతకం చూపించారు. ఆయన, "అతని మార్గం వేరు. భగవంతుడు ఆయన కోసం ఎంపిక చేసిన మార్గంలోనే పయనిస్తాడు" అని చెప్పాడు.

ఆ తర్వాత కొద్ది గంటలకు నేను ఇల్లు వదిలాను. అప్పటికి నాన్న, నా నిర్ణయాన్ని జీర్ణించుకున్నారు. వారు తన ఆశీస్సులు అందజేశారు. నేను ఇంటి నుంచి వచ్చే ముందు అమ్మ నాకు నూతన ప్రారంభానికి గుర్తుగా పెరుగు, బెల్లం తినిపించింది. ఇకముందు నా జీవితం పూర్తి భిన్నంగా ఉండబోతుందని ఆమెకు

**సాధువులను కలిసినప్పుడు ఆమె తన కోసం ఏమీ అడగదు.. తన పిల్లలని ఆశీర్వదించాలని మాత్రమే అడుగుతుంది. "నా బిడ్డలని దీవించండి. అప్పుడే వారు ఇతరుల ఆనందం కోసం పాటు పడతారు. దుఃఖ సమయంలో సానుభూతి ప్రదర్శిస్తారు. వారిలో భక్తి (భగవంతుని పట్ల ఆరాధనా భావం), సేవాభావం (తోటి వారికి సాయం చేయడం) ఉండేలా చూడండి" అని మాత్రమే ఆమె వేడుకుంటుంది.**

తెలుసు. తల్లులు భావోద్వేగాలను నియంత్రించడంలో చాలా నేర్పరులు కావచ్చుకానీ, తన బిడ్డ ఇంటి నుంచి వెళ్లేప్పుడు ఎంతో బాధపడతారు.. అమ్మ కళ్లల్లో నీళ్లుతిరిగాయి, కానీ అందులో నా భవిష్యత్తుకు అపారమైన ఆశీర్వచనాలు ఉన్నాయి.

నేను ఇల్లు వదలి వచ్చిన తర్వాత, ఆమె ఆశీస్సులే నాకు ఎల్లవేళలా గుర్తుకు వచ్చేవి. నేను ఎక్కడ ఉన్నా, ఎలా ఉన్నా అవే నాకు జ్ఞాపకం. అమ్మ ఎప్పుడూ నాతో గుజరాతీలో మాట్లాడేది. గుజరాతీలో చిన్నవాళ్లను, సమవయస్కులను 'నువ్వు' అనడానికి 'తు' అని అంటారు. మనకంటే పెద్దవారిని, సీనియర్లను 'మీరు' అనాలంటే, 'తమే' అంటాం. నా చిన్నప్పుడు అమ్మ ఎప్పుడూ 'తు' అనే వాడేది. నేను ఇల్లువదిలి వినూత్న పథం ఎంచుకున్న తర్వాత ఆమె తు అని సంబోధించడం మానేసింది. అప్పటి నుంచి ఆమె, నన్ను ఎప్పుడూ తమే లేదా ఆప్ అనే అనేవారు.

పేదల అభ్యున్నతిపై దృష్టిపెట్టాలన్న బలమైన సంకల్పానికి అమ్మ ఎప్పుడూ ప్రేరణనిస్తూ ఉంటుంది. నాకు బాగా గుర్తు, నేను గుజరాత్ ముఖ్యమంత్రి అయ్యేందుకు నిర్ణయం జరిగినపుడు, నేను రాష్ట్రంలో లేను. నేను అక్కడ దిగగానే నేను నేరుగా అమ్మదగ్గరకు వెళ్లాను. ఆమె ఎంతో ఉత్సాహంతో, నేను తిరిగి వాళ్లతో కలిసి ఉండబోతున్నానా అని అడిగింది. కానీ అందుకు నా సమాధానం ఏమిటో ఆమెకు తెలుసు. అప్పుడు ఆమె, ప్రభుత్వంలో మీ పని ఏమిటో నాకు తెలియదు. కానీ ఎప్పుడు లంచం తీసుకోకు అని చెప్పారు.

నేను ఢిల్లీకి వచ్చిన తర్వాత ఆమెను కలుసుకునే సందర్భాలు అంతకు ముందుతో పోలిస్తే తగ్గాయి. కొన్నిసార్లు నేను గాంధీనగర్ వెళ్లినపుడు, కొద్దిసేపు అమ్మను కలిసి వచ్చేవాడిని. ఇంతకు ముందు లాగా అమ్మను తరచూ కలవడానికి వీలుపడడం లేదు. అయితే ఇందుకు అమ్మ ఏమీ అనుకోలేదు. ఆమె ప్రేమ, అనురాగం అలాగే ఉన్నాయి. ఆమె దీవెనలూ అలాగే ఉన్నాయి. అమ్మ అప్పుడప్పుడూ అడుగుతుంటుంది, "ఢిల్లీలో సంతోషంగా ఉన్నావా? నీకు ఇష్టమేనా?" అని.

తన గురించి ఆందోళన చెందవద్దని, బాధ్యతల నుంచి దృష్టి మరల్చవద్దని ఆమె నాకు చెబుతుంటారు. నేను ఫోన్లో అమ్మతో మాట్లాడినప్పుడల్లా, ఆమె ఒకటే చెబుతుంటారు, " తప్పు ఏదీ చేయకు. ఎవరికీ చెడు చేయకు, పేదలకోసం పనిచేయి" అని చెబుతూ ఉంటారు.

నా తల్లిదండ్రుల జీవితం గురించి ఒకసారి వెనక్కు తిరిగి చూసినపుడు, వారి నిజాయితీ, ఆత్మగౌరవమే వారి గొప్ప ఆస్తి. పేదరికంలో ఉన్నప్పటికీ, దానితో ముడిపడిన సవాళ్లు ఎన్ని ఉన్నప్పటికీ, మా అమ్మ నాన్న ఏనాడూ నిజాయితీగా వెళ్లే మార్గాన్ని వీడలేదు. లేదా తమ ఆత్మగౌరవాన్ని పణంగా పెట్టలేదు. ఎలాంటి సవాలునైనా అధిగమించడానికి వారి మంత్రం ఒక్కటే, కష్టించి పని చేయడం, నిరంతర శ్రమ!

మా నాన్న గారు తన జీవితంలో ఏనాడూ ఎవరికీ భారం కాలేదు. అమ్మ కూడా అలాగే ఉండడానికి ప్రయత్నిస్తుంది. వీలైనంత వరకు ఆమె తన పనులు తానే చేసుకుంటుంది.

ఇప్పటికీ, ఎవరైనా అమ్మను కలిసినపుడు, ఆమె ఎప్పుడూ ఒకమాట అంటుంటుంది "ఇతరుల చేత సేవ చేయించుకోవడం నాకు ఇష్టం లేదు. నా అవయవాలన్నీ పనిచేస్తున్నప్పుడే పోవాలని ఉంది" అని.

అమ్మ జీవిత కథలో, భారతదేశ మాతృశక్తి చేయూత, తపస్సు, త్యాగాన్ని నేను చూస్తున్నాను. అమ్మను, ఆమె వంటి కోట్లాది మంది మహిళలను చూసినప్పుడల్లా, భారతీయ మహిళలు సాధించలేనిది ఏదీ లేదని నేను కనుగొన్నాను.

ప్రతి లేమి కథను మించినది, తల్లి గురించిన అద్భుతమైన కథ,

తల్లి బలమైన సంకల్పం, ప్రతి పోరాటం కంటే ఎంతో ఉన్నతమైనది.

అమ్మా, మీకు పుట్టిన రోజు శుభాకాంక్షలు.

పుట్టిన రోజుకు సంబంధించి శత వసంతాల సంవత్సరాన్ని ప్రారంభిస్తున్నందుకు శుభాకాంక్షలు.

ఇప్పటివరకు మీ జీవితం గురించి బహిరంగంగా, ఇంత సుదీర్ఘంగా రాసే సాహసం ఎప్పుడూ చేయలేదు.


మీరు ఆరోగ్యంగా, ఆనందంగా ఉండాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నాను. మా అందరికీ మీ ఆశీస్సులు ఉండాలి.

మీ పాదాలకు నమస్కరిస్తూ..... ■



**PMO India** @PMOIndia ·
दुनिया में हमारे IT professionals की स्किल और इनोवेशन को लेकर Trust नई ऊंचाई पर है।

यही Trust, यही Reputation, इस दशक में भारत के Biotech sector, भारत के bio प्रोफेशनल्स के लिए होते हम देख रहे हैं: PM @narendramodi



**Rajnath Singh** @rajnathsingh ·
The 'Agnipath' scheme approved by the CCS chaired by Prime Minister Shri @narendramodi is a truly transformative reform which will enhance the combat potential of the Armed Forces, with younger profile and technologically adept soldiers. #BharatKeAgniveer



**Amit Shah** @AmitShah ·
आज भी 70% भारत गांवों में बसता है, सुविधाओं के अभाव के कारण यह देश के विकास में अपना योगदान देने से वंचित रह जाता है।

अगर इसी 70% टैलेंट को हमने देश के अर्थतंत्र को गति देने के काम से जोड़ दिया तो $5 ट्रिलियन की अर्थव्यवस्था का मोदी जी का सपना 5 सालों में पूरा होते हुए देखेंगे।



**Nitin Gadkari** @nitin_gadkari ·
The Union Cabinet chaired by Prime Minister Shri @narendramodi Ji has approved the development of the first phase of the new Greenfield Airport at Dholera, Gujarat at an estimated cost of ₹1305 crore. Plan for the year 2025-26 for operation of this airport has been created.



**Piyush Goyal** @PiyushGoyal
India stands with its fishermen!

At the WTO MC12, urged that the outcomes of the fisheries subsidies negotiations provide level-playing field, equity and thrust to the artisanal and small-scale fishers, who are the backbone of global fisheries.




**Dharmendra Pradhan** @dpr...
PM @narendramodi ji's government has taken numerous steps to harness the Yuva Shakti.

NEP 2020, @AIMtoInnovate, #StartUpIndia & other path-breaking initiatives are helping the youth realise their potential. We have resolved to empower 100% youth. #8SaalYuvaShaktiKeNaam

# Development and heritage must go ahead together: PM

Sarang Dastane & Bhavika Jain | TNN



Prime Minister Narendra Modi visits the Jagatguru Shrisant Tukaram Maharaj temple at Dehu in Pune on Tuesday

**Pune/Mumbai:** Prime Minister Narendra Modi on Tuesday said that it was the responsibility of everyone to keep India's ancient identity and traditions alive as it will help strengthen national unity.

"When modern technology and infrastructure are becoming synonymous with a country's development, we are making sure that both development and heritage move forward together," he said while inaugurating the renovated shila (rock) temple at the Sant Tukaram Maharaj Mandir in Dehu, around 40km from Pune, on Tuesday.

Deputy chief minister Ajit Pawar, leader of opposition Devendra Fadnavis and state BJP unit chief Chandrakant Patil were present for the event which was attended by a large number of warkaris (devotees) and the temple trustees. Modi said that saints have always come ahead to guide society.

**PM security tells Aaditya to not travel in CM car:** PM Modi's security on Tuesday asked Maharashtra minister Aaditya Thackeray, who was travelling with chief minister Uddhav Thackeray, to get into another car, saying his name was mentioned against the other vehicle on their list.

"The CM was visibly upset and told them he is a cabinet minister too," said a source. He was then allowed to travel in the CM's car. Uddhav and Aaditya welcomed Modi at INS Shikra after which they were to travel as part of Modi's convoy to the Raj Bhavan. TNN

# 10 lakh persons to get govt. jobs in 18 months, announces Modi

Recruitment likely to focus on vacancies in Railways, armed forces and GST dept.

SPECIAL CORRESPONDENT
NEW DELHI

**Empty posts** | As of March 2020, 8.8 lakh jobs were vacant in the Union government. In 2019, the number of vacant posts was around 9.2 lakh (23% of the sanctioned posts) and in 2018 there were 6.8 lakh such vacancies (17% of sanctioned posts).
A look at the group-wise share of vacant posts to the total posts across Union Ministries and departments.

| Group | No. of staff in service (IN LAKH) | No. of vacant posts (IN LAKH) | Vacancy as a share of sanctioned posts |
|---|---|---|---|
| A | 1.14 | 0.21 | 15.5% |
| B (G) | 0.80 | 0.17 | 16.4% |
| B (NG) | 1.79 | 0.81 | 31% |
| C | 28.12 | 7.67 | 21.4% |
| Total | 31.91 | 8.86 | 21.7% |



■ Unemployment has emerged as one of the major challenges before the Union government due to two years of the pandemic and its economic consequences.

Union government employees coming out of North Block after their day's work, in New Delhi.

Prime Minister Narendra Modi on Tuesday announced that his government would be recruiting 10 lakh personnel within the next 18 months, "in a mission mode", a major drive after recruitment to government jobs was derailed following the COVID-19 pandemic.

In a tweet from his official handle @PMOIndia, early on Tuesday morning, Mr. Modi said: "PM @narendramodi reviewed the status of Human Resources in all departments and ministries and instructed that recruitment of 10 lakh people be done by the government in mission mode in the next 1.5 years."

The announcement came on a day when Defence Minister Rajnath Singh and the three Service Chiefs announced the 'Agnipath' scheme of recruiting youth between the ages of 17.5 and 21 for a four-year stint in the armed forces with a provision of voluntary retention after this period, based on merit.

Unemployment has emerged as one of the major challenges before the Modi government after two years of the pandemic and its attendant economic woes.

An additional problem with regard to recruitment to government jobs has been the frequent leak of examination papers both for departments such as the Railways and for teacher recruitment as well. During the recently concluded Uttar Pradesh election in fact, police lathi-charged protesting students in Prayagraj and in Patna, Bihar, who had been preparing to appear for Railway Recruitment Board exams but were told that because the question paper leaked, the exam had to be cancelled.

While not sharing figures of which department would be recruiting how many, a senior government official shared that much of the recruitment would be in the Railways, armed forces ('Agnipath' and regular recruitment which had been frozen through the pandemic), the Central Paramilitary Forces, Goods and Services Tax (GST) departments, including customs and excise and administrative staff for government-owned banks and insurance companies.

"The recruitment for GST departments, which are revenue generating departments is important, and for posts which were earlier known as State tax inspectors, recruitment will cover customs and excise as GST pertains to them too. In government-owned insurance firms, while field staff have been recruited regularly, administrative recruitment hasn't taken place in any significant way for the last 15 years," the official said.

It is hoped that the setting of a deadline will help recruitments happen fast.

UNEMPLOYMENT DECREASED: LABOUR SURVEY ▶ PAGE 11

# Have held open talks on difficult social topics: PM

EXPRESS NEWS SERVICE
MUMBAI, PUNE, JUNE 14



Prime Minister Narendra Modi at Jagatguru Shrisant Tukaram Maharaj temple in Pune on Tuesday. Rajesh Stephen

AMID GROWING unrest across the country, Prime Minister Narendra Modi on Tuesday said that while open and healthy discussions on most difficult social topics has been a practice in India, it needs to be strengthened.

Speaking at the Dwishatabdi Mahotsav (200th anniversary) of Mumbai Samachar, a Gujarati daily, at Bandra-Kurla Complex in Mumbai, the PM, while lauding the role played by the media during the Covid-19 pandemic, said that while the media has the right to criticise and point out shortcomings of the government, it has an equal responsibility to report positive news.

"For thousands of years, we have conducted healthy debate, healthy criticism and right reasoning as a part of the social system. We have open and healthy discussions on very difficult social topics. This has been the practice in India, which we have to strengthen. This country is a country of rich tradition that is carried forward through the medium of debates and discussions," he added.

On a day-long trip to Maharashtra, the PM also inaugurated the Jal Bhushan Building and Gallery of Revolutionaries at Raj Bhavan in Mumbai.

Maintaining that indifference is shown towards the unsung heroes of the country, he added that this has continued for a very long time. He recited how freedom fighter Shyamji Krishna Varma's ashes had to wait for a long time to reach India, till he brought them back.

The function was attended by Governor Bhagat Singh Koshyari and Chief Minister Uddhav Thackeray among others.

Amid ongoing bitter relation between the Shiv Sena and the BJP in Maharashtra, this is the first time in over four months with Modi. The CM had skipped some of the PM's previous visits to the city and the state.

Addressing the inauguration function, the PM said that Maharashtra has inspired the country in many fields and there is a very rich legacy of social reformers from Sant Tukaram Maharaj to Babasaheb Ambedkar.

The PM recalled the contribution of Lokmanya Bal Gangadhar Tilak, the Chapekar brothers, Vasudev Balwant Phadke and madam Bhikaji Cama. "The role of Veer Savarkar in India's freedom movement was immense. One must go to Andaman and Nicobar Islands to see the struggle and atrocities inflicted in prison. Students should be taken to such places to draw inspiration from our freedom fighters," the PM said.

Earlier in the day, at the inaugurating the shila (rock) temple at the existing Sant Tukaram Maharaj Temple at Dehu near Pune, the PM said that "wari" — the annual pilgrimage undertaken by 'warkaris' or devotees — has inspired the country's forward march. He said his government was ensuring that India's "vikas" (development) and "virasat" (heritage) move

# PM: Media's role is to bring to the fore govt, society's shortcomings

HT Correspondent
letters@hindustantimes.com



Narendra Modi SATISH BATE/HT

**MUMBAI:** The role of media is to bring to fore shortcomings in society and government and also highlight positive news, Prime Minister Narendra Modi said on Tuesday and praised the efforts of journalists during the Covid-19 pandemic.

"The positive contribution of India's media helped the country a lot in dealing with the biggest crisis in 100 years," Modi said at an event to commemorate 200 years of Mumbai Samachar, a Gujarati daily published from Maharashtra's capital city.

... media in the country's independence, Modi said conducting healthy discussions is part of Indian tradition.

"The role of media is to educate people. If there are some shortcomings in society and government, then the role of media ...

PM said. "As much as the media has the right to criticise, it has the same responsibility to bring positive news to the fore."

Maharashtra chief minister Uddhav Thackeray was also present during the bicentennial anniversary of the Gujarati daily. While Modi called Mumbai and Maharashtra "maternal home" of Gujarati language, Thackeray hoped that "ties between Gujarati and Marathis continue to grow stronger in future as well." "Both Gujarati and Marathi have mixed in Maharashtra like sugar in milk. I hope that ties between Gujarati and Marathi continue to grow stronger in future as ...

# PM lauds unsung heroes of Freedom Struggle

He opens commemorative gallery

# 'Govt schemes benefit all without discrimination'



ఆర్ఎన్ఐ దరఖాస్తు నంబర్ :
DELTEL/2020/78829
జులై 1-15, 2022

న్యూ ఇండియా
సమాచార్
పక్షపత్రిక

RNI Registered No DELTEL/2020/78829, Delhi Postal License No DL(S)-1/3546/2020-22, WPP NO U (S)-94/2020-22, posting at BPC, Meghdoot Bhawan, New Delhi -110001 on 26-30 advance Fortnightly (Publishing Date June 17, 2022, Pages -60)



# శ్రీ జగన్నాథ్ రథ యాత్ర

(2022 జులై 1 నుంచి 9 వరకు)

హిందూ మతంలో జగన్నాథ్ రథ యాత్రకు అపారమైన, పవిత్రమైన ప్రాముఖ్యత ఉంది. ప్రతి సంవత్సరం ఒరిస్సాలోని పూరిలో ఈ యాత్ర నిర్వహిస్తారు. హిందూ క్యాలెండర్ ప్రకారం ప్రతి సంవత్సరం పూరీ యాత్ర ఆషాఢమాసం శుక్ల పక్షం రెండవ రోజున నిర్వహిస్తారు (ఈ ఏడాది అది జూలై 1న వచ్చింది) ఈ యాత్రలో జగన్నాథుడు, అతని సోదరుడు బలరాముడు, సోదరి సుభద్రల విగ్రహాలను వేర్వేరు రథాలపై నగర పర్యటనకు తీసుకెళ్తారు. ఈ జగన్నాథపురి రథయాత్ర జగన్నాథపురితోపాటు గుజరాత్, అస్సాం, జమ్ము, ఢిల్లీ, ఆంధ్ర ప్రదేశ్, అమృత్ సర్, భోపాల్, బెనారస్, లక్నోతోపాటు బాంగ్లాదేశ్, శాన్‌ఫ్రాన్సికో, లండన్ లో కూడా జరుగుతుంది.

''జగన్నాథ్ రథ యాత్ర శుభ సందర్భంగా మీ అందరికీ నా హృదయ పూర్వక శుభాకాంక్షలు. ఈ ప్రయాణం భక్తితో నిండి, దేశ ప్రజలకు భక్తి సంతోషాలను, శ్రేయస్సును, అదృష్టాన్ని, ఆరోగ్యాన్ని కలుగజేయాలని కోరుకుంటున్నాను. జై జగన్నాథ్!''

- నరేంద్ర మోదీ, ప్రధాన మంత్రి

**Editor**
**Jaideep Bhatnagar**, Principal Director General, Press Information Bureau, New Delhi

**Published & Printed by:**
**Satyendra Prakash**, Principal Director General, on behalf of **Central Bureau Of Communication**

**Published from:**
**Room No–278, Central Bureau Of Communication, 2nd Floor, Soochna Bhawan, New Delhi -110003**

**Printed at Address:**
**Infinity Advertising Services Pvt.Ltd. FBD-one Corporate Park, 10th Floor, New Delhi- Faridabad Border, NH-1, Faridabad- 121003 (Haryana)**

Telugu Vol. 3 Issue0 1